ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 191, పేజీలు : 10+4 వెల : 6.50

**50 లక్షల కొవిషీల్డ్ డోస్‌లు పంపండి: మంత్రి హరీష్** 5లో

**మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణ**

## పంద్రాగస్టు రోజున 3 కొత్త వైద్యపథకాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశ స్వాతంత్ర్యదినోత్సవం రోజు ఈనెల 15వ తేదీ మూడు ఆరోగ్యపథకాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం ఆమలులో ఉన్న పిఎం జన్‌ఆరోగ్యయోజన, ఆయుష్మాన్‌భారత్ డిజిటల్‌మిషన్, పిఎం ఆయుష్మాన్‌భారత్ హెల్త్ ఇన్‌ఫ్రా మిషన్‌ను ఒకేపథకం కిం దకేంద్ర సర్కారు అమలుచేయనున్నది. పిఎం సమగ్ర స్వస్థ్య యోజన పేరుతో తీసుకురానున్నట్లు అదికార వర్గాల సమాచారం. అందరికీ నాణ్యమైరన వైద్యసేవలను అందుబాటుధరలకు అందించడం ఈపథకం లక్ష్యమని తెలుస్తోంది. ప్రధానమంత్రి ప్రకటన తర్వాతేఈ పథకం గురించి సమగ్ర వివరాలు తెలిసే అవకాశం ఉంటుంది. హీల్‌బై ఇండియా పేరుతో మరోపథకం కూడా ప్రధాని ప్రకటించ నున్నారు. ఈపథకం కింద మన దేశవైద్యులను ఏటా కొంతమందిని విదేశాలకు పంపించి ≫2



## సొంతకారులేని ప్రధాని!

### ఉన్న స్థలాన్ని సైతం విరాళంగా ఇచ్చేసిన మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తనకు సొంతంగా కేవలం 2.23 కోట్ల విలువైన ఆస్తులు మాత్రమే ఉన్నాయని, ఎక్కువగా బ్యాంకు డిపాజిట్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించారు. ఎలాంటి స్థిరాస్థులు తనకు లేవని, తనకుగాను గాంధీనగర్‌లో ఉన్న స్థలాన్ని కూడా విరాళం ఇచ్చినట్లు ఆయన తన అఫిడవిట్‌లో వెల్లడించారు. అలాగే బాండ్లు, షేర్లు, మూచువల్‌ఫండ్స్‌ల్లో ఎలాంటి పెట్టుబడులు లేవు. సొంత వాహనం కూడా లేదు, కేవలం నాలుగు బంగారు ఉంగరాలు రూ.1.73 లక్షల విలువైనవి మాత్రమే ఉన్నట్లు తెలిపారు. మార్చి 31వ తేదీనాటికి తనవద్ద ఉన్న సొంత స్థిరచరాస్తుల వివరాలను వెల్లడించారు. చరాస్తులు 26.13 లక్షలరూపాయలుగా ఉన్నట్లు గత ఏడాది ప్రకటించారు. 2021 మార్చి 31వ తేదీనాటికి తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని 1.1 కోట్ల విలువైనవి కూడా లేవని ప్రకటించారు. ఈ ఏడాది మార్చి 31వ తేదీనాటికి 2,23,82,504 రూపాయల ఆస్తులున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేసింది. ముగ్గురితో కలిసి సంయుక్తంగా ఉన్న నివాస స్థలాన్ని 2002 అక్టోబరులో కొనుగోలుచేసామని, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ఈ స్థలం కొనుగోలుచేసినట్లు వివరించారు. సర్వేనెంబరు 401/ఎలో మరో ముగ్గురితో కలిసి సంయుక్తంగా కొనుగోలుచేసామని, నలుగురికి 25శాతం చొప్పున స్థలం లభించిందని ఆ మొత్తం స్థలం విరాళంగా ఇచ్చేసినట్లు తెలిపారు. మార్చి ≫2

### బిజెపితో విడాకులు.. ఆర్జేడీతో ఏడడుగులు

## నితీష్ కొత్త రాజకీయం



**రాజీనామా.. సిఎంగా నేడు మళ్లీ ప్రమాణం!**

### డిప్యూటీసిఎంగా తేజస్వియాదవ్

**పాట్నా,ఆగస్టు 9:** బిజెపితో తెగతెంపులుచేసుకున్న బీహార్ సిఎం నితీష్‌కుమార్ రాజీనామా సమర్పించిన తర్వాత కొత్తకూటమితో చేతులుకలిపి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేయనున్నారు. వరుసగా ఎనిమిదోసారి ఆయన బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపడుతున్నారు. మహాఘటబంధన్ ఆవిర్భవించింది. ఆర్జెడి అధినేత తేజస్వియాదవ్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో ఆయన ఇక నిరాఘాటంగా బీహార్‌ముఖ్యమంత్రిగాకొనసాగేందుకు పథకరచనచేస్తున్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు బీహార్‌ముఖ్యమంత్రిగా నితీష్‌కుమార్‌ప్రమాణస్వీకారంచేయనున్నారు. డిప్యూటి సిఎంగా తేజస్వి యాదవ్ ప్రమాణంచేసేందుకు కూడా కసరత్తులు జరుగుతున్నాయి. బీహార్‌కొత్తప్రభుత్వ ఏర్పాటుకు మహాఘటనబంధన్ ఏడుపార్టీలతో కలిసి పనిచేస్తోందని నితీష్ కుమార్ చెప్పారు. రెండుపర్యాయాలు మంగళవారం గవర్నర్ ఫఘుచౌహాన్‌ను కలిసిన నితీష్ మొదటిసారి రాజీనామా అందచేయగా రెండోసారి జెడియు, ఆర్‌జెడి నేతలతోకలిసి వెళ్లి తమకు 164 మంది సభ్యులమద్దతుందని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలనికోరడంతో గవర్నర్‌కూడా పరిశీలనచేసేందుకు నిర్ణయించారు. ఈలోపు మహాకూటమి అసెంబ్లీపక్షనేతగా నితీష్‌కుమార్ ఎన్నిక కావడంతో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆయన ప్రమాణస్వీకారంచేయాలనినిర్ణయించారు. గడచిన ఆరేళ్లలో రెండోసారి బిజెపితో వేరపడినట్లు ఆయన చెప్పారు. నితీష్‌కుమార్ జెడియు ఎమ్మెల్యేలతోసమావేశం నిర్వహించినట్లుగానే ఆర్జెడి అదినేత తేజస్వి యాదవ్ తన పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. వారంతా కూడా నితీష్‌కు మద్దతివ్వాలనే నిర్ణయించారు. తేజస్వి డిప్యూటి సిఎంగా నితీష్‌తో కలిసి ప్రమాణంచేస్తారని పార్టీనేతలు తెలిపారు. 2015వరకూ నితీష్‌కుమార్ బిజెపిభాగస్వామిగా ప్రభుత్వంలో నడిచారు. ఆ తర్వాత కేంద్ర ఎన్నికలకు సంబంధించి బిజెపిలో నరేంద్రమోడీ ప్రధాని అభ్యర్థిగా ప్రచారానికి ఎంపిక కావడంతో ఆయనఎన్‌డిఎకు గుడ్‌బై చెప్పారు. తర్వాత ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీతోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. 2017లో నితీష్‌కుమార్ ఈమూడు పార్టీల కూటమి నుంచి బైటికి వచ్చారు. తేజస్వియాదవ్‌మంత్రిగా అవినీతికిపాల్పడ్డా రని, అందువల్లనే అవినీతిని సహించక తాను కూటమినుంచి బైటకు వచ్చినట్లు చెప్పారు.బిజెపితో మళ్లీ జతకట్టి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. ఆ తర్వాత 2020లో జరిగిన ఎన్నికల్లో అందరికంటే తక్కువ స్థానాలు ≫2

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో

## తెలంగాణ ముందంజ



**మీసేవ, పోర్టల్, వ్యాపార నిర్వహణలో అత్యుత్తమ విధానాలు అమలు**

**25న డి డీజేటెక్ కాన్‌క్లేవ్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి పురస్కారం అందజేత**

**మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ప్రయత్నాలకు ఈ పురస్కారం: మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** సరళతర వ్యాపార నిర్వహణ (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు అత్యుత్తమంగా ఉన్నాయని ప్రఖ్యాత బిజినెస్ మ్యాగజైన్ ఎకనామిక్ టైమ్స్ కొనియాడింది. ఈనెల 25న ఢిల్లీలో నిర్వహించే ది డిజె టెక్ కాన్లకేవ్ 2022లోలో తెలంగాణ ప్రభుత్వానికి ఈ పురస్కారాన్ని(అవార్డ్) అందజేయనుంది. 75 ఏళ్ల స్వతంత్ర్య భారత దేశం డిజిటల్ రంగంలో సాధిస్తున్న విజయాలను పురస్కరించుకుని సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఉన్న రాష్ట్రాలతో ఢిల్లీలో డిజిటెక్ కాన్‌క్లేవ్ 2022ను ఎకనామిక్ టైమ్స్ నిర్వహిస్తోంది. నీతి అయోగ్, కేంద్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖతో పాటు ఇజ్రాయెల్,స్వీడన్ రాయబార కార్యాలయాలు సంయుక్తంగా ఈ కాన్‌క్లేవ్‌కు సహకారం అందిస్తున్నాయి. డిజిటల్ రంగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్న రాష్ట్రాలను గుర్తించేందుకు ఈ కాన్‌క్లేవ్‌కు నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా డెలాయిట్ టచ్ తోమట్సు ఇండియా సహకారాన్ని తీసుకున్నట్లు ఎకనామిక్ టైమ్స్ తెలిపింది. కేంద్ర ప్రభుత్వ శాఖలు విడుదల చేసే నివేదికలతో పాటు క్షేత్ర స్థాయిలో విస్తృతమైన పరిశోధన, అధ్యయనం చేసిన తరువాతనే తాము తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేశామంది. సరళతర వ్యాపార నిర్వహణ,ఆ రంగంలో సంసక్కరణల కోసం అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికతో పాటు' మీ సేవ' పోర్టల్‌తో ప్రజలకు మెరుగైన డిజిటల్ సేవలను అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని సత్కరించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు రాసిన లేఖలో ఏకనామిక్ టైమ్స్ ఎడిటర్ టీ.రాధాకృష్ణ చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఎకనామిక్ టైమ్స్ ప్రకటించిన పురస్కారం నిదర్శనమని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఈజ్ ఆఫ్ డూయింగ్ ర్యాంకులలో కూడా తెలంగాణ రాష్ట్రం ఎల్లప్పుడూ అగ్రస్థానంలోనే ఉందన్న సంగతిని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలు,పనులపై విస్తృతమైన పరిశోధనలు చేసిన ఎకనామిక్ టైమ్స్ పత్రికకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలోని అదివాసీల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో నిర్మించిన కుమ్రం భీం ఆదివాసీ భవన్‌ను ≫2

## 75 మంది ఖైదీలకు క్షమాభిక్ష!

### ఆజాదీకా అమృత్‌మహోత్సవ్ సందర్భంగా సర్కార్ వరం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఆజాదీకా అమృతోత్సవ్ (స్వతంత్ర భారత వజ్రోత్సవాలు) సందర్భంగా 75 మంది ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించాలని సర్కారు నిర్ణయించడంతో జీవిత ఖైదు శిక్ష పడిన వారిలో పదేళ్ల అంతకు ఎక్కువ కాలం శిక్ష అనుభవించి, సత్ప్రవర్తన కలిగిన వారి జాబితాను తయారీపై జైళ్ల శాఖ అధికారులు కసరత్తులు చేయసాగారు. గతంలో మహాత్మ గాంధీ జయంత్రి సందర్భంగా, స్వాతంత్ర దినోత్సవం రోజున జీవిత ఖైదీలలో కొందరికి క్షమాభిక్ష ఇవ్వడం తెలిసిందే. అయితే అప్పట్లో క్షమాభిక్షకు కొన్ని నిబంధనలు రూపొందించడంతో పెద్ద ఎత్తున ఖైదీలు విడుదలైన ఉదంతాలున్నాయి. ఇలా విడుదలైన వారిలో రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా వుండడం దుమారం రేపింది. అయితే ఈసారి కేవలం 75 మందికి మాత్రమే క్షమాభిక్ష ఇవ్వనున్నట్లు సర్కారు చెప్పడంతో వీరి జాబితాను రూపొందించడ ం జైళ్ల శాఖ అధికారులకు కొంత కష్టంగా మారిందని చెప్పాలి. ఈ నేపథ్యంలో జీవిత ఖైదీలకు సర్కారు ప్రసాదించే క్షమాభిక్ష, తదనంతర పరిణామాల గురించి ఓసారి పరిశీలిస్తే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయి. జైళ్లలో చాలా కాలంగా మగ్గుతున్న వారికి క్షమాభిక్ష ప్రసాదించాలని ఖైదీల కుటుంబీకుల తరపున వామపక్ష పార్టీలు తరచూ ప్రభుత్వాలతో పోరాడడం తెలిసిందే. ముఖ్యంగా ఈ విషయంలో ≫2



## హాస్టళ్లకు చెదలు!

### విద్యార్థులపై ఎలుకల దాడి

### బిక్కుబిక్కుమంటూ కాలక్షేపం

### అధ్వాన్నంగా సౌకర్యాలు

### నాసిరకం భోజనమే దిక్కు


**హైదరాబాద్, అగస్టు 9, ప్రభాతవార్త:** అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తెలంగాణలో సంక్షేమ విద్యాలయాల హాస్టళ్లకు చెదలు పడుతున్నాయి. సంక్షేమ హాస్టళ్లను పట్టించుకునేవారు లేకపోవడంతో వాటి పనితీరు అధ్వాన్నంగా తయారయ్యాయి. పలు హాస్టళ్లలో తరచూ విద్యార్ధులు ఎలుకలు, పురుగులు, కీటకాల బారిన పడుతున్నారు. మరోపక్క కనీస సౌకర్యాలు లేక సమస్యలకు నిలయంగా మారుతున్నాయి. సూర్యాపేట్ జిల్లా సింగిరెడ్డిపాలెం గురుకుల హాస్టల్‌లో రెండు రోజుల క్రితం ఎలుకలు 10 మంది విద్యార్థులను కొరకడంతో వారు గాయపడ్డారు. బిసి సంక్షేమ శాఖ బాలికల గురుకుల హాస్టల్‌లో విద్యార్థినులు నిద్రిస్తుండగా ఎలుకలు కొరగడంతో వారిలో కొంత మందికి అరికాళ్లలో చర్మం ఊడిపోయింది. ఎలుకల వల్ల నిత్యం తాము ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలుకల సంచారంతో తాము రాత్రి సమయంలో నిద్ర కూడా పోవడం లేదని చెబుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని పలువురు వాపోయారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గిరిజన సంక్షేమ గురుకుల హాస్టల్‌లో ఆదివారం రాత్రి ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. నిద్రిస్తున్న 7 గురు విద్యార్థులపై ఎలుకలు దాడి చేశాయి. మరోపక్క నాసిరకం ఆహారంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిఘా లేకపోవడంతో హాస్టళ్లలో నాణ్యమైన భోజనం గాడి తప్పింది. పలు హాస్టళ్లలో సన్న రకం పేరుతో నాసిరకం బియ్యంతో భోజనం పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం సన్న రకం బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొందరు అధికారులు చేతివాటంతో రైస్ మిల్లుల నుండి తక్కువ నాణ్యత ఉన్న బియ్యాన్ని సేకరించి వాటిని విద్యార్థులకు పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం కరువైంది. వారానికి ఆరు సార్లు విద్యార్థులకు గుడ్లు పెట్టాల్సి ఉండగా, మొక్కుబడిగా మూడు లేక నాలుగు సార్లు మాత్రమే పెడుతున్నట్లు పలువురు విద్యార్థులు చెబుతున్నారు. నెలకు రెండు సార్లు పెట్టాల్సిన మటన్‌కు బదులు నాలుగు సార్లు చికెన్ పెడుతున్నారు. ఇడ్లీ, పూరీ, బొండా వంటి అల్పాహారం పెట్టాల్సి ఉండగా, కిచిడీ, సాంబారుతో విద్యార్థుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నీళ్ల చారు, నాసిరకం కూరలతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్లు ముఖ్యంగా బాలికల వసతి గృహాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. చెదలు పటిన తలుపులు, కిటికీలు, డోర్లు లేని బాత్రూంలతో విద్యార్థినులు బిక్కు బిక్కు మంటూ కాలక్షేపం చేస్తున్నారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని పలు హాస్టళ్లకు ప్రభుత్వం ≫2



## రేపు కేబినెట్ సమావేశం

### అదనపు వనరుల సమీకరణ, అసెంబ్లీ భేటీ, మునుగోడుపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 9:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారు అయింది. ఈనెల 11న (ఉదయం) రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కానుంది. సిఎం కెసిఆర్ అధ్యక్షతన ప్రగతి భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. రాష్ట్రానికి ఆదనపు ఆర్థిక వనరులు, ఇతర అంశాలపై మంత్రివర్గ చర్చ జరపనుంది. ఎఫ్ఆర్‌బిఎంకి లోబడి రాష్ట్ర ప్రభుత్వం బాండ్ల జారీ ద్వారా తీసుకునే రుణాల్లో కేంద్రం కోత విధించింది. రూ.53వేల కోట్లలో కేంద్రం రూ.15వేల కోట్లు కోత విధించినట్లు ఇటీవల సిఎం కెసిఆర్ తెలిపారు. దీంతో పాటు ప్రాజెక్టులు సహా ఇతరాల కోసం వివిధ కార్పొరేషన్ల ద్వారా తీసుకునే అప్పులునిలిచిపోయాయి.దీంతో ప్రత్యామ్నాయంగా అదనపు వనరుల సమీకరణపై కేబినెట్‌లో చర్చిస్తారు. ఆర్థిక మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం... ఇందుకు సంబంధించి కసరత్తు చేసింది. నిరుపయోగంగా ఉన్న భూములు,రాజీవ్ స్వగృహ ప్లాట్ల విక్రయం,పన్నేతర ఆదాయం పెంచుకోవడం వంటి వాటిని ప్రభుత్వం ఇప్పటికే చేపట్టింది. వాటితో పాటు సంబంధిత అంశాలపై మంత్రివర్గంలో చర్చించి కొన్నినిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కొత్త పెన్షన్లు, ≫2



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.04 కోట్లు

మరణాలు-64.42 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 12,751

మరణాలు - 42

**రాష్ట్రంలో కొత్తగా 494 కేసులు**

మృతులు జీరో

2లో

**ఉత్తర తెలంగాణకు మళ్లీ భారీ వర్ష సూచన** 7లో

## ఉప్పొంగిన గోదావరి


### 43 అడుగులకు చేరిన నీటి మట్టం

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**భద్రాచలం, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు గోదావరి నది ఎగువభాగంలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో భద్రాచలం వద్ద మంగళవారం రాత్రి 8 గంటలకు 45.2 అడుగులకు గోదావరి ప్రవాహం చేరుకుంది. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేస్తూ గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, మేడిగడ్డ, లక్ష్మీబ్యారేజ్ నుండి భారీ స్థాయిలో వరద నీరు వస్తుందని దీని వలన బుధవారం ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి చివరి ప్రమాద హెచ్చరిక (53 అడుగులు) దాటి ప్రవహించనుందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి పరివాహక ప్రాంతాలలో ఉన్న ప్రజలను, పశువులను ఎగువ ప్రాంతాలకు తరలించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. హైద్రాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించిన వాతావరణ వివరాలు ప్రకారం నేడు, రేపు భారీ ≫2



భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి ప్రవాహం


ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంగా మంగళవారం వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి మూడు వర్ణాల విద్యుత్ కాంతులలో వెలిగిపోతున్న దృశ్యం

# హాస్టళ్లకు చెదలు!

≫ సన్న రకం బియ్యం సరఫరా చేస్తోంది. అయితే నాణ్యమైన బియ్యానికి బదులు నాసిరకం ఆహారం పెడుతుండడంతో అన్నం తినలేని దుస్థితి ఏర్పడింది. అలాగే పలు హాస్టళ్లలో అన్నం వండిన తర్వాత అది ముద్దలాగ మారిపోతోంది. చల్లారిన తరువాత అన్నం సాగుతోందని అంటున్నారు. అన్నం తిన్న తర్వాత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. కాగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని పలు హాస్టళ్లల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. బొద్దింకలు, నల్లులు, ఈగలు, దోమలతో అధ్వాన్నంగా ఉన్నట్లు పలువురు చెబుతున్నారు. పలు హాస్టళ్లలో విద్యార్థులు తాగేందుకు కనీసం మంచినీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది.

టాయిలెట్లు, మరుగుదొడ్లు, మంచినీరు తదితర సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. హాస్టళ్లను మరమ్మతు చేయించాల్సిన అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం చూపడంతో కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మహబూబాబాద్ జిల్లాలోని పలు హాస్టళ్లలో తాగు నీటి సౌకర్యం లేకపోగా, కొన్ని చోట్ల ఆహారం నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

మేడ్చల్, మంచిర్యాల జిల్లాలోని కొన్ని హాస్టళ్లలో భోజనం బాగా ఉండడం లేదని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధంగా రాష్ట్రంలోని పలు గిరిజన, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో విద్యార్థులు బిక్కుబిక్కు కాలం గడుపుతున్నరని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారీగా తగ్గిన కరోనాకేసులు

## గత 24 గంటల్లో 12,751మందికి వైరస్ 42 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** భారత్‌లోకరోనా కేసులు గణనీయంగా తగ్గాయి. గడచిన ఐదురోజులుగా 20వేలకు చేరువగా ఉన్న కేసులు ఒక్కసారిగా 12,751కి తగ్గాయి. గడచిన 24 గంటల్లో భారీగా కేసులు తగ్గి 42 మంది మాత్రమే మరణించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. అలాగే క్రియాశీలకేసులు కూడా స్వల్పంగా తగ్గాయి. ఇపుడు దేశం మొత్తం క్రియాశీలకేసులు 1,31,807మాత్రమే ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువగా ఉన్నాయి. ఒక్కరోజులోనే 16,412 మంది కోలుకున్నట్లు తెలుస్తోంది. ఇక మహారాష్ట్రలో 1005 మందికి సోకి నలుగురుచనిపోయారు. కేరళలో 907మందికిసోకి పది మంది చనిపోయారు. కర్ణాటకలో 1019 మందికిసోకి ముగ్గురుచనిపోగా తమిళనాడులో 972,ఉత్తరప్రదేశ్‌లో 732, పశ్చిమబెంగాల్‌లో 377, న్యూఢిల్లీలో 1372మందికిసోకి ఆరుగురుచనిపోయినట్లు తేలింది. ఒడిశాలో 652, రాజస్థాన్లఓ 552, గుజరాత్‌లో 661,ఛత్తీస్‌ఘర్‌లో 389, మధ్యప్రదేశ్‌లో 169, హర్యానాలో 821, బీహార్‌లో 139, తెలంగాణలో 528, పంజాబ్‌లో 276 మందికి కొత్తగ ఆకరోనాసోకినట్లు రాష్ట్రాల వైద్య శాఖలు ప్రకటించాయి. జమ్ముకాశ్మీర్‌లోకూడా 452కి కేసులు నమోదయ్యాయి. ఉత్తరాఖండ్‌లో 143, హిమాచల్‌ప్రదేశ్‌లో 754,గోవాలో 120, మిజోరమ్‌లో 243 కేసులు నమోదయినట్లు కేంద్రం బులిటెన్ వెలువరించింది. క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.39శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 95.51శాతంగా ఉంటే మరణాలరేటు 1.19శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 3.50శాతం కాగా వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.69శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 206.88 కోట్ల టీకాడోసులు వేసినట్లు ప్రకటించిన కేంద్రం దేశ వ్యాప్తంగా 87 కోట్లకుపైగా కరోనాపరీక్షలునిర్వహించినట్లు వెల్లడించింది.

# ఖేలో ఇండియా స్కీం అమల్లో తెలంగాణకు అన్యాయం: కెటిఆర్ రీట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** సోషల్ మీడియాలో చురుకుగా ఉంటే టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి కేంద్రంపై మండిపడ్డారు. సందర్భాన్ని బట్టి కేంద్రంపై విమర్శలు,వ్యంగ్రాస్త్రాలు కెటిఆర్ సంధిస్తుంటారు. అయితే ఈసారి మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ చేసిన ట్వీట్‌ను కెటిఆర్ రిట్వీట్ చేశారు. ఖేల్ ఇండియా స్కీమ్ అమలు కోసం కేంద్రం చేసిన కేటాయింపులపై మాజీ ఎమెల్సీ నాగేశ్వర్ ట్వీట్ చేశారు. బిజెపియేతర రాష్ట్రాల పట్ల తీవ్ర అన్యాయం చూపిందన్నారు. తెలంగాణకు రూ.24.11 కోట్లు, ఏపీకి రూ.33.80 కోట్లు విడుదల చేయగా, గుజరాత్‌కు రూ. 608.37 కోట్లు,ఉత్తరప్రదేశ్‌కు రూ.503.02 కోట్లు,కర్ణాటకకు రూ.128.52 కోట్లు విడుదల చేసినట్లు నాగేశ్వర్ పేర్కొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 648389
2nd Prize Rs.7000/- 75440
3rd Prize Rs.3500/-
25815 39706 43384 59364 69249
75581 76083 90316 97246 99292
4th Prize Rs.200/-
0179 0373 0634 1003 1487 2213 5072
8095 8503 9463
5th Prize Rs.100/-
0183 1239 2813 5507 5590 6544 6630
7657 8399 9466
6th Prize Rs.50/-
0036 1130 2668 4028 5425 7563 9168
0070 1167 2683 4106 5672 7888 9172
0111 1300 2690 4158 6084 7973 9190
0218 1362 2705 4241 6185 8120 9252
0263 1485 2743 4695 6348 8475 9360
0388 1579 2814 4725 6681 8525 9407
0420 1747 3115 4830 6737 8631 9577
0516 1865 3205 4903 6743 8670 9578
0637 1888 3371 4909 6750 8766 9703
0756 1889 3421 4942 6757 8815 9842
0782 2142 3801 4983 6759 8864
0821 2314 3815 5001 6990 8971
0830 2471 3827 5096 7024 9080
0941 2594 3879 5266 7100 9097
1014 2656 4013 5420 7167 9129

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 251123
2nd Prize Rs.7000/- 33745
3rd Prize Rs.3500/-
09911 42420 45359 55382 57118
75488 75581 77663 78977 82261
4th Prize Rs.200/-
0915 2001 2550 2594 2810 2932 3816
4136 4560 7815
5th Prize Rs.100/-
1464 1691 1934 2995 4005 5525 6706
7668 8781 9155
6th Prize Rs.50/-
0047 1664 3403 4589 7012 8170 9381
0122 1803 3572 4965 7037 8204 9415
0131 1900 3576 5102 7114 8247 9540
0207 1918 3622 5205 7235 8329 9573
0549 1968 3666 5446 7423 8431 9672
0598 2239 3682 5508 7541 8623 9688
0817 2429 3717 5540 7620 8670 9850
0819 2648 3848 5586 7629 8674 9899
0861 2705 4058 5720 7630 8917 9921
0875 2739 4060 5727 7647 8932 9950
1049 2813 4064 5997 7653 8955
1167 2909 4316 6133 7696 9054
1242 2925 4351 6208 7830 9159
1280 3042 4493 6693 7898 9248
1356 3349 4568 6697 7914 9355

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:09/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 568648
2nd Prize Rs.7000/- 00777
3rd Prize Rs.3500/-
04307 17486 29577 34750 37414
57045 69182 70701 92846 95911
4th Prize Rs.200/-
1138 2412 3143 4592 5130 6141 6871
8290 8338 9452
5th Prize Rs.100/-
0390 1695 1845 2379 2708 4480 4549
7274 7465 7837
6th Prize Rs.50/-
0135 1857 3605 5475 6347 7805 9357
0138 1871 3772 5497 6439 7873 9410
0200 2012 4013 5508 6548 8111 9546
0571 2495 4102 5527 6634 8267 9547
0668 2508 4113 5548 6838 8279 9653
0818 2517 4162 5648 6848 8286 9700
0865 2568 4210 5661 6861 8620 9778
0867 2625 4615 5788 6928 8779 9781
0934 2668 4692 5803 6935 8809 9863
1099 2777 4915 5917 7128 8880 9929
1380 2820 5271 5982 7444 8885
1526 3100 5278 6006 7539 9038
1578 3403 5305 6069 7595 9162
1628 3406 5392 6210 7644 9251
1708 3578 5407 6235 7680 9263

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 849736
2nd Prize Rs.7000/- 92633
3rd Prize Rs.3500/-
09935 12576 31206 33770 59852
87158 87852 88622 95584 98224
4th Prize Rs.200/-
0167 1181 1200 2271 3639 4174 5138
5301 6886 9116
5th Prize Rs.100/-
0675 1893 3225 3550 4030 4212 4229
4604 7035 8580
6th Prize Rs.50/-
0003 1391 2802 4334 5345 7026 8908
0081 1510 3189 4371 5435 7056 9034
0214 1597 3229 4391 5574 7190 9061
0446 1781 3288 4428 5604 7193 9092
0463 1800 3421 4459 5867 7211 9093
0563 1949 3765 4473 5878 7340 9150
0724 1978 3795 4673 5922 7348 9438
0882 2103 3796 4723 6149 7392 9537
1012 2170 3844 4812 6359 7396 9790
1094 2246 3877 4844 6406 7820 9870
1125 2370 3996 4848 6443 7863
1145 2486 4053 4963 6556 7980
1183 2590 4178 5043 6735 8232
1196 2715 4198 5099 6944 8388
1313 2757 4258 5135 6989 8846

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 727241
2nd Prize Rs.7000/- 97016
3rd Prize Rs.3500/-
18562 28120 39915 65001 78896
84480 87074 88384 88699 95349
4th Prize Rs.200/-
1305 1819 2672 3885 4791 7309 7958
8362 8374 8913
5th Prize Rs.100/-
0363 0847 2025 2365 4311 5431 5875
8660 9162 9434
6th Prize Rs.50/-
0032 1419 2848 4696 5955 7173 8593
0183 1420 2898 4771 6231 7236 8931
0404 1425 3191 4774 6292 7302 8960
0450 1456 3288 4789 6329 7313 9225
0573 1547 3332 5390 6352 7381 9240
0662 1570 3615 5455 6465 7460 9313
0676 1727 3805 5545 6485 7496 9422
0744 1976 3826 5557 6498 7728 9553
0808 2219 3981 5566 6645 7838 9573
0825 2371 4106 5584 6864 7910 9605
1117 2443 4331 5793 6970 7984
1164 2454 4368 5845 7014 8008
1178 2455 4418 5870 7019 8380
1181 2666 4481 5886 7065 8416
1212 2668 4591 5939 7164 8428

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 178947
2nd Prize Rs.7000/- 04948
3rd Prize Rs.3500/-
01464 25493 33533 48125 57669
71395 73877 87599 90966 99074
4th Prize Rs.200/-
0310 1217 1429 2717 5013 6353 6608
7778 8973 9538
5th Prize Rs.100/-
0166 0622 0732 0816 3287 4673 4680
6573 8784 9256
6th Prize Rs.50/-
0200 1793 3214 4173 5992 8315 9366
0519 1964 3374 4228 6274 8334 9495
0628 2010 3482 4257 6509 8385 9576
0713 2046 3561 4300 6596 8393 9584
0769 2067 3606 4371 6598 8475 9664
0780 2357 3652 4566 6669 8672 9723
0875 2400 3715 4613 6899 8724 9868
0884 2546 3862 4769 7088 8918 9870
1069 2552 3935 5119 7243 8998 9882
1097 2612 3938 5177 7368 9038 9974
1247 2805 3997 5206 7579 9146
1312 2832 4014 5251 7665 9157
1497 2965 4091 5458 7679 9209
1547 3026 4129 5536 8057 9222
1703 3092 4165 5582 8272 9344

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 913256
2nd Prize Rs.7000/- 45786
3rd Prize Rs.3500/-
10684 14025 18656 22814 50498
57532 67254 68220 91551 95428
4th Prize Rs.200/-
0211 0910 1567 2687 2972 4492 5671
7362 8211 8340
5th Prize Rs.100/-
1066 1955 2954 3709 4471 4541 4605
6335 7383 9481
6th Prize Rs.50/-
0220 2103 3985 5357 6530 7758 9523
0268 2142 4168 5430 6714 7774 9579
0658 2240 4254 5537 6943 7936 9609
0986 2309 4394 5542 7054 8049 9723
1047 2534 4406 5631 7174 8155 9732
1113 2670 4543 5711 7232 8237 9762
1217 2765 4725 5733 7250 8261 9787
1254 2799 4727 5743 7279 8285 9816
1490 2993 4729 5758 7546 8708 9892
1565 3201 4759 5777 7611 8829 9950
1595 3317 4788 6003 7612 8988
1943 3335 4984 6105 7633 9151
1990 3425 5040 6328 7710 9347
2004 3442 5110 6353 7712 9377
2063 3915 5192 6399 7730 9508

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 725657
2nd Prize Rs.7000/- 86368
3rd Prize Rs.3500/-
05770 10757 21559 31384 36595
39645 68292 68800 74148 97487
4th Prize Rs.200/-
0611 2375 3372 4102 4259 4896 529[illegible]
6258 8366 9638
5th Prize Rs.100/-
1700 1972 2465 2573 2796 3101 473[illegible]
6674 8604 9521
6th Prize Rs.50/-
0047 1407 2792 4029 5307 6943 851[illegible]
0141 1517 3067 4099 5315 7051 8721
0182 1720 3152 4289 5504 7120 882[illegible]
0325 2101 3336 4294 5690 7194 8951
0330 2239 3571 4306 5701 7306 896[illegible]
0362 2248 3583 4441 5709 7414 930[illegible]
0363 2255 3594 4547 6076 7558 9317
0697 2267 3617 4688 6086 7675 9394
0703 2360 3654 4785 6110 7753 9761
0798 2379 3686 4801 6373 7771 988[illegible]
0917 2413 3730 4884 6489 8087
0947 2425 3737 5050 6670 8194
0968 2464 3926 5097 6715 8219
1218 2475 3929 5123 6827 8235
1314 2592 3945 5243 6839 8494

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 364547
2nd Prize Rs.7000/- 69274
3rd Prize Rs.3500/-
10929 44633 53836 54604 59079
60738 65821 68462 94369 97230
4th Prize Rs.200/-
0394 0535 3873 4234 4303 6525 7535
9275 9363 9644
5th Prize Rs.100/-
2180 2272 2368 3424 4502 5100 5366
6756 6993 9033
6th Prize Rs.50/-
0494 1818 3522 5107 6674 7517 9114
0599 1987 3617 5180 6753 7732 9208
0605 2026 3643 5371 6883 7843 9255
0687 2052 3720 5541 6919 7894 9261
0908 2127 3750 5571 6961 8011 9403
0949 2173 3772 5622 6970 8123 9466
0961 2290 3870 5661 6989 8431 9476
1141 2760 3892 5842 6991 8434 9791
1173 2764 3975 6122 7082 8485 9931
1205 2879 4038 6148 7200 8699 9949
1316 3157 4269 6177 7377 8857
1510 3207 4729 6326 7396 8898
1532 3296 4753 6404 7462 8909
1606 3357 5010 6598 7467 8953
1618 3520 5043 6647 7490 8988

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 146227
2nd Prize Rs.7000/- 42332
3rd Prize Rs.3500/-
06025 17766 21870 27619 35363
49360 60179 62908 74736 88865
4th Prize Rs.200/-
0275 3712 3764 6380 6465 7327 7472
8454 9867 9999
5th Prize Rs.100/-
0241 1187 1569 3078 4734 5583 6671
8343 8948 9910
6th Prize Rs.50/-
0166 1776 3611 5179 6279 7093 8607
0171 1777 3723 5303 6359 7097 8769
0334 1868 3737 5338 6368 7146 8915
0409 2008 3738 5433 6382 7167 8966
0462 2330 3818 5444 6452 7268 9057
0575 2388 3821 5509 6461 7312 9116
0698 2633 4389 5660 6712 7562 9180
0762 2858 4414 5702 6722 7645 9234
0879 2937 4432 5781 6781 8029 9412
0917 2944 4486 5885 6848 8035 9430
0934 3268 4499 5902 6855 8162
1030 3300 4584 5956 6901 8261
1044 3545 4728 5972 6926 8345
1271 3562 4868 5989 7031 8359
1681 3598 4966 6212 7035 8581

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 379356
2nd Prize Rs.7000/- 92608
3rd Prize Rs.3500/-
13749 24414 24713 35278 35949
46801 57306 68126 68520 81224
4th Prize Rs.200/-
1721 1891 3633 4340 6051 6531 6565
8191 8319 9487
5th Prize Rs.100/-
0506 2898 4139 4558 4756 5386 5609
6993 7453 9061
6th Prize Rs.50/-
0117 1566 3368 4667 6542 7820 9040
0289 1910 3503 4752 6700 8039 9064
0377 2138 3774 4881 6785 8109 9141
0486 2273 3790 4973 6868 8369 9174
0524 2309 3901 5321 6877 8521 9317
0572 2367 4037 5345 7052 8622 9744
0658 2372 4060 5432 7111 8741 9788
0678 2455 4251 5773 7154 8823 9798
0781 2473 4258 5834 7162 8843 9903
0930 2539 4289 5861 7307 8871 9937
1030 2742 4318 5878 7344 8886
1040 2778 4392 5966 7487 8972
1152 2818 4520 6025 7562 8979
1202 3100 4580 6252 7634 9002
1366 3191 4657 6466 7776 9008

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 256205
2nd Prize Rs.7000/- 78449
3rd Prize Rs.3500/-
12142 23266 34896 45401 56777
67526 78907 89212 91133 91658
4th Prize Rs.200/-
1312 1364 2943 5320 5383 5640 5743
6532 7906 8575
5th Prize Rs.100/-
0746 1540 1681 1821 3994 4821 6082
6329 8929 9040
6th Prize Rs.50/-
0004 1238 2850 4099 5369 6440 8473
0005 1282 2877 4128 5499 6468 8818
0190 1348 2903 4340 5554 6497 8919
0223 1355 2956 4362 5680 6593 9437
0438 1477 3195 4364 5682 6629 9500
0444 1631 3295 4367 5950 6733 9535
0495 1676 3498 4546 5992 6743 9684
0560 1689 3514 4564 5998 7102 9723
0687 1782 3528 4667 6022 7281 9872
0880 1810 3649 4678 6029 7426 9874
0944 1907 3737 4707 6031 7785
1063 2374 3812 4922 6038 7859
1088 2676 4008 5115 6086 8097
1163 2736 4021 5123 6220 8128
1166 2757 4059 5171 6382 8357

# ఖైదీలకు క్షమాభిక్ష!

≫ సిపిఐ అనేకసార్లు ప్రభుత్వాలకు లేఖలు రాయడం, వీటిపై పోరాటం చేయడంతో గతంలో పలుమార్లు జీవిత ఖైదీలకు క్షమాభిక్ష లభించింది. అ యితే జీవిత ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదని జైళ్ల శాఖ మాన్యువల్ చెబుతోంది. క్షణికావేశంలో హత్యలకు పాల్పడి శిక్ష అనుభవి స్తున్న వారి విషయంలో నిబంధనలు కొంతమేరకు అనుకూలంగా వున్నా కరుడుగట్టిన నేరగాళ్లు, కిరాతక హత్యలకు పాల్పడ్డ హంతకులు, సర్కారు ఉద్యోగులను హత్య చేసిన వారు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి పాల్పడి అడ్డువచ్చిన వారిని హత్య చేసిన వారికి క్షమాభిక్ష లభించదని అధికారులు చెబుతున్నారు. ఇక రాజకీయ హత్యలు, కుటుంబ కలహాల కారణంగా కొన్ని వర్గాల మధ్య జరిగే హత్యల పరంపరలో నిందితులుగా వున్న వారికి నిబంధనలు కఠినంగా వున్నా సర్కారు సడలింపు ఇచ్చిన ఉ దంతాలుండడం గమనార్హం. ఇదే సమయంలో క్షమాభిక్ష ద్వారా విడుదలైన ఖైదీలలో అనేక మంది తిరిగి నేరాలకు పాల్పడడం గతంలో అనేకం జరిగాయి. ఇందులో వ రుస హత్యలకు పాల్పడ్డ నేరగాళ్లు కూడా వున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి మెదక్, హైదరాబాద్, వరంగల్‌కు చెందిన కొందరు 10 నుంచి 20 వరకు హత్యలకు పా ల్పడి పోలీసులను ముప్పతిప్పలు పెట్టిన ఘటనలూ వున్నాయి. వీరంతా క్షమాభిక్ష ద్వారా విడుదలైన వారు కావడం గమనార్హం. ఇదే సమయంలో ఇంకొం దరు ఖైదీలు క్షమాభిక్ష ద్వారా బయటకు వచ్చిన సమయంలో ప్రత్యర్థుల చేతిలో హత్యలకు గురైన ఘటనలూ వున్నాయి. ఇలాంటి ఘటనలు ఆయా ప్రాంతాలలో శాం తి భద్రతల సమస్యలకు తావిచ్చాయి. దీంతో పాటు క్షమాభిక్ష ద్వారా విడుదలైన ఖైదీలలో అనేక మంది జైళ్ల శాఖ, పోలీసు శాఖ నిబంధనలను పాటించకుండా ఊరు విడిచి ఉడాయించి ఉదంతాలు వున్నాయి. ఇలా ఉడాయించిన వారు ఇతర ప్రాంతాలలో నేరాలు చేస్తూ కొంతకాలం తరువాత పట్టుబడిన సందర్భాలు అనేకం వెలుగు చూశాయి. మామూలుగా అయితే క్షమాభిక్ష ద్వారా విడుదలైన ఖైదీలు సంబంధిత పోలీసు స్టేషన్లలో తమ వివరాలు నమోదు చేసు కోవడంతో పాటు నిబంధనల మేరకు నెలకు ఒకసారి పోలీసు స్టేషన్‌కు వచ్చి సంతకాలు చేయాల్సి వుంది. ఇదే సమయంలో తాము ఏం పనులు చేస్తున్నామనే వివ రాలు చెప్పడంతో పాటు తమ కు టుంబీకులు ఏం చేస్తున్నారో...? కూడా చెప్పాల్సి వుంది. పోలీసులకు చెప్పకుండా ఎక్కడికి వెళ్లేందుకు వీల్లేదు. చెప్పకుండా వెళితే అ రెస్టు వారంట్ జారీ అయ్యే వీలు ంది. ఇదే సమయంలో ఇలా విడుదలైన ఖైదీలు తిరిగి ఏమైనా నేరాలకు పాల్పడితే వారి క్షమాభిక్ష రద్దుచేసి తిరిగి జైళ్లకు పంపుతారు. మొత్తం మీద జీవిత ఖైదీలకు క్ష మాభిక్ష ప్రసాదించడంలో ఇంత తకరారు వుండగా విడుదలైన ఖైదీలపై నిఘా వుంచడం జైళ్ల శాఖ, పోలీసు శాఖ అధికారులకు తలకు మించిన భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే జీవిత ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదిస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంటే జైళ్ల శాఖ, పోలీసు శాఖ అధికారులకు తలపోటుగా మారుతుంద నే వాదనలు వున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2016 జనవరి 26వ తేదీన ఒకసారి జీవిత ఖైదీలకు సర్కారు క్షమాభిక్షను ప్రసాదించింది. అప్పట్లో సు మారు 300 మంది వరకు జీవిత ఖైదీలు విడుదలయ్యారు. ఆ తరువాత పలుమార్లు దీని గురించి చర్చ జరిగినా చివరి నిమిషంలో ఆగిపోయింది. ఇప్పుడు ఆజాదీ కా అమృతోత్సవ్ సందర్భంగా సిఎం కెసిఆర్ కీలక 75 మంది ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించడంతో ఖైదీలకు క్షమాభిక్ష అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దీని పై జైళ్ల శాఖ అధికారులకు సిఎం కార్యాలయం నుంచి మౌఖిక ఆదేశాలు అందాయి. లిఖితపూర్వక ఆదేశాలు అందాల్సి వుంది. అయితే సిఎం కార్యాలయం నుంచి అం దిన ఆదేశాల మేరకు జైళ్ల శాఖ అధికారులు క్షమాభిక్ష కోసం అర్హులైన ఖైదీల జాబితాను రూపొందించసాగారు. రాష్ట్రంలో మొత్తం మీద అన్ని జైళ్లలో కలుపుకుని 6984 మంది ఖైదీలు వుండగా ఇందులో జీవిత ఖైదు శిక్ష పడిన వారు 2075 మంది వున్నారు. మిగతా వారు రిమాండు ఖైదీలు, ఇతర కేసుల్లో శిక్షపడ్డ ఖైదీలు వున్నారు.కాగా జీవిత ఖైదు శిక్ష పడ్డ వారిలో 422 మంది మహిళలు వున్నారు. వీరిలో సత్ప్రవర్తన కలిగిన వారు, క్షమాభిక్షకు అర్హులైన వారు 75 మందిని జైళ్ల శాఖ ఎంపిక చేయాల్సి వుంది. ఈ జాబితాను వారం రోజుల్లో జైళ్ల శాఖ తయారుచేసి సిఎం కార్యాలయానికి పంపే వీలుంది. ఆ తరువాత సిఎం కార్యాలయం ఈ జాబితాను పరిశీలించి తదుపరి ఆదేశాలు ఇచ్చిన తరువాత వీరిని విడుదల చేసే అవకాశాలున్నాయి. ఇదంతా జరిగేందుకు కనీసం రెండు వారాల వ్యవధి పట్టే అవకాశాలున్నాయి.


మొహర్రం సందర్భంగా పాతబస్తీలో మాతం నిర్వహిస్తున్న వేలాది ముస్లిం సోదరులు

# ఉప్పొంగిన గోదావరి

≫ వర్షాలు కురుస్తాయని తెలియజేయడంతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే వాతావరణ శాఖ బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత తీవ్రంగా బలపడి ఒడిస్సా, ఉత్తరాంధ్ర తీరంవైపు ఉందని, దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. అదేవిధంగా తెలంగాణలో అదిలాబాద్, కొమరంభీంఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలకు రెడ్ ఎలర్ట్ జారీ చేయగా నిజమాబాద్, రాజన్న సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, సిద్దిపేట, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, సంఘారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరంజ్ ఎలర్ట్ జారీ చేసింది. దీంతో పాటు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, హైద్రాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, నారాయణరావుపేట్ జిల్లాలకు ఎల్లో ఎలర్ట్ జారీ చేసింది. గోదావరి ఎగువ ప్రాంతాలలో రెడ్, ఆరెంజ్ ఎలర్ట్‌లు ప్రకటించడంతో భారీ వర్షాలు కురుస్తాయని, దీనితో గోదావరి మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే గత నెలలో వచ్చిన గోదావరి భారీ వరదలకు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రాణాలు దక్కించుకున్న ప్రజలు ఆ విషాదం నుండి తేరుకొనకముందే మరొక ముప్పు ముంచుకొస్తుందని తెలియడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గోదావరి ఎగువ ప్రాంతమైన కాళేశ్వరం ప్రాజెక్టు 96.60 మీటర్ల ఎత్తులో నీటి మట్టంతో ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండగా అట్టి ప్రాజెక్టు నుండి 85 గేట్లను ఎత్తి 7,30,510 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా పేరూరు వద్ద గోదావరి 14.490 మీటర్ల ఎత్తులో గోదావరి వరద ప్రవహిస్తుండడంతో అనేక గ్రామాలకు రవాణా సౌకర్యాలు తెగిపోయాయి. ముఖ్యంగా ఛత్తీస్‌ఘడ్ నుండి వాజేడు రహదారులు నీటి ప్రవాహంతో నిలిచిపోయాయి. దీనికి తోడు గోదావరి ఉపనది అయిన తాలిపేరు ప్రాజెక్టు ప్రమాద స్థాయిని మించి ప్రవహించడంతో 6 గేట్లను తెరిచి 24,809 క్యూసెక్కుల నీటిని గోదావరి నదిలోకి విడుదల చేశారు. దీంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. దీనికి తోడు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు శబరి నది ఉప్పొంగడంతో ముంపు మండలాలైన వి.ఆర్.పురం, చింతూరు మండలంలో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శబరిపోటుతో భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నెమ్మదించడంతో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని సెంట్రల్ వాటర్ కమీషన్ అధికారులు తెలియజేస్తున్నారు.

# నితీష్ కొత్త రాజకీయం

≫ వచ్చినా నితీష్‌కే బిజెపి సిఎం పదవి అప్పగించింది. ఇకఅధికార జెడియులో చీలికలు తెచ్చేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వ్యూహం నడుస్తున్నదని తెలియగానే అలర్ట్ అయిన సిఎం నితీష్ వెంటనే ఎమ్మెల్యేలతో సమావేశాలునిర్వహించి మరో కొత్తకూటమికి శ్రీకారంచుట్టారు. తమపైకి తమ పార్టీ ఎంపిగా ఉన్న ఆర్‌సిపిసింగ్‌నే వినియోగిస్తున్నట్లు తెలియగానే సింగ్ రాజ్యసభ సభ్యత్వాన్ని మళ్లీ పునరుద్ధరించలేదు. దీనితో సింగ్ రాజీనామాచేసారు. అంతేకాకుండా మంత్రిపదవికి రాజీనామాచేసారు. కారణం హోంమంత్రికి అత్యంత విదేయుడిగా ఆర్‌సిఎన్‌సింగ్‌మారిపోవడమే. ఈ వారంతంలోనే ఆర్‌సిపిసింగ్ అవినీతి అంతేలేకుండా ఉందని నితీష్‌కుమార్ వర్గీయులు విమర్శలు సంధించారు. దీనితో ఆర్‌సిపిసింగ్ జెడియుకు రాజీనామాచేసారు. మొదటిసారి తన పాతమిత్రుడు చిరాగ్‌పాశ్వాన్‌తో చేతులుకలిపి ఓట్లను చీల్చిన బిజెపి ఇపుడు ఆర్‌సిపిసింగ్‌ఖు వినియోగిస్తోందని చెప్పారు. మహారాష్ట్రమోడల్‌ను బీహార్‌లో అమలుచేసేందుకు కేంద్ర మంత్రి అమిత్‌షా పావులు కదుపుతున్నారని, మహారాష్ట్రలో ఈ చీలికలు తీసుకురావడం వల్లనే ఉద్ధవ్‌థాకరే రాజీనామాచేసారని బీహార్‌లో బిజెపికి ఆ పప్పులు ఉడకవని చెపుతూ తన వ్యూహం హటాత్తుగా మార్చివేసిన నితీష్‌కుమార్ ఐదేళ్లపాటు తనకు ఇక ఎదురేలేదనేవిధంగా కొత్తకూటమితోమళ్లీప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు.

# సొంత కారులేని ప్రధాని!

≫ నెలాఖరునాటికి ప్రధానివద్ద కేవలం 35,250 రూపాయలు నగదు మాత్రమే ఉంది. ఆయన జాతీయ పొదుపుపత్రాలు 9,05,105, బీమా పథకాలు 1,89,305 విలువైనవి మాత్రమే ఉన్నట్లు తేలింది. ప్రధానితోపాటు ఆయన కేబినెట్‌సహచరులు కూడా ఆస్తుల వివరాలు వెల్లడించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 2.54 కోట్ల విలువైన చరాస్తులు, 2.97 కోట్లవిలువైన స్థిరాస్తులు ఉన్నట్లు తెలిపారు. మొత్తం 29 మంది కేబినెట్‌మంత్రులు గత ఏడాదిలో ఆస్తుల వివరాలను వెల్లడించారు. వీరిలో ధర్మేంద్రప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, ఆర్‌కెసింగ్, హార్‌దీప్‌సింగ్‌పూరి, పర్షోత్తం రూపాలా, జి.కిషన్‌రెడ్డిలున్నారు. ముక్తార్ అబ్బాస్ నఖ్వ గత ఆర్థికసంవత్సరంలో కేబినెట్‌మంత్రిగాపనిచేసి తర్వాత మంత్రవర్గంనుంచి వైదొలిగారు. ఆయన కూడా తన స్థిరచరాస్తుల వివరాలను వెల్లడించారు.

## వారం - వర్జ్యం

**10-8-2022 బుధవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
త్రయోదశి మ.12-07; పూర్వాషాఢ ఉ.8-24
వర్జ్యం మ.3-50 ల 5-19
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్మహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించక పోవచ్చు. సంయమనం పాటించండి.

**వృషభం:** వృధా సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో ఉన్నవారికి ఖర్చులు అధికం. ఆలోచనలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సాహితీ మిత్రులను కలుస్తారు.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. గృహ ప్రాప్తి.

**కన్య:** ఆర్థికంగా బాగుంటుంది. గృహాలంకరణ వస్తువులు కొనుగోలు.

**తుల:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు సానుకూలం.

**వృశ్చికం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**ధనుస్సు:** ప్రతికూలతలు ఎదురైనా ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు.

**మకరం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**కుంభం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మీనం:** సాహితీ చర్చల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 494

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 494 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,26,778పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 31,629మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,68,43,457 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,17,560మంది కోలుకోగా (98.89శాతం) మంగళవారం 1054 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5107కు చేరింది.సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 223 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## కేబినెట్ సమావేశం

≫ దయాలసిస్ రోగులకు ఆసరా పింఛన్లు, అనాధపిల్లల సంక్షేమ కోసం చర్యలు,సత్వంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా 75 మంది ఖైదీల విడుదల సహా ఇతర అంశాలపై కేబినెట్ చర్చించనుంది.

భారత వజ్రోత్సవాల సందర్భంగా శాసనసభ ప్రత్యేక సమావేశం, స్థానిక సంస్థల సమావేశాలపై కూడా చర్చించనున్నారు. వీటితో పాటు పాలనాపరమైన అంశాలు,రాజకీయ పరిస్థితులపై కూడా చర్చించే అవకాశం ఉంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా నేపథ్యంలో మునుగోడు,ఉప ఎన్నిక,పార్టీ వ్యూహం, సంబంధిత అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది.

## తెలంగాణ ముందంజ

≫ త్వరలోనే ప్రారంభిస్తామని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. గూడెంలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్ది ఆదివాసీలను కళను సిఎం కెసిఆర్ తీర్చారని పేర్కొన్నారు. జోడేఘాట్‌లో కుమ్రంభీం మ్యూజియంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీం జిల్లా అని నామకరణం చేశామన్నారు.

## కొత్త వైద్యపథకాలు

≫ వారికి వివిధ చికిత్సలవిధానాలపై శిక్షణ ఇప్పించనున్నారు. హీల్ ఇన్ ఇండియా అన్నది మరోపథకం ఈపతకం కింద భారత్‌లో వైద్యపర్యాటకరంగాన్ని ప్రోత్సహించడం కేంద్రం ముఖ్య లక్ష్యంగా ఎంచుకుంది. ఈ మూడుపథకాలను భారతప్రధాని స్వాతంత్ర్య దినోత్సవంరోజున ప్రకటించనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

## 50 లక్షల కోవిషీల్డ్ డోస్‌లు పంపించండి

### కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయకు

### మంత్రి హరీశ్‌రావు లేఖ



**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** కరోనా నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని.. కాబట్టి రాష్ట్రానికి 50 లక్షల డోసుల కోవిషీల్డ్ వ్యాక్సిన్ సరఫరా చేయాలని కోరుతూ తెలంగాణ వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయకు మంగళవారం లేఖ రాశారు. వ్యాక్సినేషన్ విషయంలో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉందని.. ఫస్ట్ డోస్ వ్యాక్సినేషన్ విషయంలో తెలంగాణ 106 శాతం సాధించిందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో హరీష్ రావు పేర్కొన్నారు. రెండో డోస్ వ్యాక్సినేషన్‌లో 104 శాతం సాధించామని.. ఇక 18 ఏళ్ల వయస్సుపైబడిన వారికి వ్యాక్సినేషన్‌లో దేశంలోనే తెలంగాణ తొలిస్థానంలో నిలిచిందని తెలిపారు. ఇప్పుడు ప్రికాషనరీ డోస్ విషయంలో తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించిందని హరీష్ రావు కేంద్ర మంత్రికి రాసిన లేఖలో గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో డిమూండ్ మేరకు ప్రతీ రోజూ 3 లక్షల డోసులు ఇవ్వగలిగే సామర్థ్యం ఉన్నప్పటికీ వ్యాక్సిన్ కొరత మూలంగా రోజుకు కేవలం 1.50 లక్షల డోసులు మాత్రమే ఇవ్వగలుగుతున్నామని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న డిమాండ్ మేరకు వ్యాక్సిన్ సరఫరా కావడం లేదని కేంద్ర మంత్రి దృష్టికి హరీష్ రావు తీసుకెళ్లారు. రాష్ట్రంలోని డిమాండ్ మేరకు కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ సరఫరాను ఎప్పటికప్పుడు పెంచాలని కోరారు. కోవిషీల్డ్ డోసులు కేవలం 2.70 లక్షలు మాత్రమే ఉన్నాయని.. ఇవి రెండు రోజజులకు కూడా సరిపోని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కాబట్టి వెంటనే 50 లక్షల కోవిషీల్డ్ డోస్ వ్యాక్సిన్‌ను రాష్ట్రానికి పంపాలని కేంద్ర మంత్రి మాండవీయకు రాసిన లేఖలో మంత్రి హరీష్ రావు కోరారు.

## రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుపై కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తలసేమియా బాధిత బాలుడికి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు ద్వారా సేకరించిన రక్తం కారణంగానే తమ కుమారుడికి హెచ్ఐవి వైరస్ సోకిందని ఓ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లకుంట పోలీసులు రెడ్‌క్రాస్ సొసైటీపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి నల్లకుంట సిఐ రవి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కీసర మండలం పరిధిలోని ఈ బాలుడి ఏడు నెలల సమయంలో ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో నిలోఫర్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయగా అతనికి తలసేమియా ఉందని నిర్ధారించారు. దీంతో 15 రోజులకు ఒకసారి బ్లడ్ మార్పిడి చేయాలని సూచించగా వారు తమ కుమారుడిని విద్యా నగర్ లోని రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు ద్వారా రెండు సంవత్సరాల 10 నెలలుగా రక్తం మార్పిడి చేస్తున్నారు. ఆ బాలుడికి ఇటీవల చికిత్స చేయించగా హెచ్ఐవీ సోకిందని, తాము సేకరించిన రక్తం ద్వారానే బాలుడికి హెచ్ఐవి వచ్చిందని ఆరోపిస్తూ జూలై 30న రెడ్‌క్రాస్‌పై బాలుడి తండ్రి నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు వైద్యాధికారులు న్యాయమైన సలహాలు తీసుకుని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుపై కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు. తదుపరి విచారణ కొనసాగుతుందని సిఐ పేర్కొన్నారు.

# ప్రైవేటు విద్యుత్ పంపిణీలదే హవా

- ఇష్టారాజ్యంగా కరెంట్ ధరలకు అవకాశం
- కేంద్రం చేతుల్లో విద్యుత్ నియంత్రణ మండలి
- విద్యుత్ చట్ట సవరణ బిల్లు ప్రధాన అంశాలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** కేంద్రం తలపెట్టిన విద్యుత్ చట్ట సవరణ బిల్లుతో ఇక ప్రైవేటు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రధాన పాత్ర పోషించనున్నాయి. తక్కువ ధరకు, కోత లేకుండా, వోల్టేజీ హెచ్చు తగ్గుదల లేకుండా కరెంటు సరఫరా చేసే సంస్థను వినియోగదారులు ఎంచుకునే పరిస్థితి రానుంది. ఇందుకు అనుగుణంగా ఒకే ప్రాంతంలో ఒకటికి మించి విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారులకు కరెంటు సరఫరా చేసేందుకు ఈ చట్టం ద్వారా వీలు కలుగనుంది. ఒక ప్రాంతంలో విద్యుత్ సరఫరా చేసేందుకు ఎన్ని పంపిణీ సంస్థలు ముందుకు వచ్చినా రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ మండలులు వాటికి తప్పనిసరిగా లైసెన్సులు జారీ చేసేలా నిబంధనలు అమలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండళ్లలో సభ్యుల నియామకం ఇక నుండి కేంద్ర విద్యుత్ నియంత్రణా మండలి చేతుల్లోకి వెళ్లనుంది. కొత్తగా వచ్చే ప్రైవేటు విద్యుత్ పంపిణీ సంస్థలకు లైసెన్సులు జారీలో రాష్ట్రాల విద్యుత్ నియంత్రణా మండలి విఫలమైనా, దరఖాస్తును తిరస్కరించినా ఆయా సందర్భాల్లో కొత్త వాటికి లైసెన్స్ జారీ చేసినట్లే పరిగణించాల్సి ఉంటుంది. ప్రైవేటు సంస్థలకు లైసెన్సు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం లేకున్నా విధిగా దాన్ని మంజూరు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. అలాగే ఇప్పటి వరకూ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు వంటి సొంత సరఫరా వ్యవస్థను కలిగి ఉన్నాయి. ఈ చట్ట సవరణ ద్వారా ఇకపై అటువంటి సొంత వ్యవస్థ ఉండాలనే నిబంధనను తొలగించనుంది.


ఒకే ప్రాంతంలో విద్యుత్ సరఫరా కోసం ఎక్కువ సంఖ్యలో పంపిణీ సంస్థలకు తప్పనిసరిగా ఓపెన్ యాక్సెస్ సదుపాయం కల్పించే దిశగా కొత్తగా నిబంధన వస్తోంది. ఇందుకు కొత్తగా వచ్చే ప్రైవేటు పంపిణీ సంస్థలఉ తమ కరెంట్ సరఫరా వ్యవస్థనఉ వాడుకునేలా ప్రభుత్వ డిస్కంలు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. దీని నిమిత్తం ప్రవేటు పంపిణీ సంస్థలు ప్రభుత్వ డిస్కంలకు వీలింగ్ చార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత డిస్కంలకు ఉన్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల విషయానికి వస్తే వీటి ద్వారా వచ్చే విద్యుత్‌ను, అందుకు అయ్యే వ్యయాన్ని రాష్ట్రాల విద్యుత్ నియంత్రణా మండళ్లు అన్ని పంపిణీ సంస్థలకు పంచాల్సి ఉంటుంది. ప్రైవేటు డిస్కంలకు అదనపు విద్యుత్ అవసరమైన పక్షంలో ఇతర సంస్థలతో సంబంధం లేకుండా కొత్తగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను కుదుర్చుకునే వెసులుబాటు కలుగుతుంది. అలాగే పరిశ్రమలు, వాణిజ్యం వంటి కేటగిరీల వినియోగదారుల నుండి అధికంగా వసూలు చేసిన టారిఫ్‌ను గృహ, వ్యవసాయ తదితర వినియోగదారులకు ఇచ్చే క్రాస్ సబ్సిడీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలు క్రాస్ సబ్సిడీ బ్యాలెన్సింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలి. లోటు క్రాస్ సబ్సిడీ ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలకు ఈ నిధిని పంచుతారు. ఇక సరఫరా చేసిన విద్యుత్‌కు సరిపడా బిల్లులు వినియోగదారుల నుండి వసూలు అయ్యేలా విద్యుత్ నియంత్రణా మండళ్లు చార్జీలను నిర్ణయించాల్సి ఉంటుంది. డిస్కంలు టారిఫ్ ప్రతిపాదనలు గడువు లోగా సమర్పించక పోతే విద్యుత్ నియంత్రణా మండలి మధ్యంతర టారిఫ్‌ను జారీ చేసే అవకాశం కలుగుతుంది. మరోపక్క డిస్కంలు విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఒప్పందం ప్రకారం చెల్లింపులు చేయక విఫలమైన పరిస్థితుల్లో ఆయా డిస్కంలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసే అధికారం ప్రాంతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్లకు ఈ చట్టం ద్వారా కలుగనుంది.

### దేశాన్ని అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్తున్న

## ఘనత ప్రధాని నరేంద్రమోడీదే

### విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 9, ప్రభాతవార్త:** భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్లుతున్న ఘనత ప్రధాని నరేంద్రమోదిదే అని




మాట్లాడుతున్న విదేశాంగ శాఖ మంత్రి డా. ఎస్.జైశంకర్, చిత్రంలో ఇఫ్లూ విసి ఇ.సురేష్‌కుమార్ తదితరులు

కేంద్ర మంత్రి డా. ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. మోడీ ఎట్‌దీ రేట్ ఆఫ్ 20 డ్రీమ్స్ మీట్ రియాలిటీ అనే పుస్తకంపై చర్చా కార్యక్రమాన్ని ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూని వర్సిటీ(ఇఫ్లూ) లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఇఫ్లూ వైస్ చాన్స లర్, యూజీసీ సభ్యులు ప్రొ. ఇ.సురేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దిన ఘనగ ప్రధాని మోడీకే దక్కిందన్నారు. జాతి ప్రయోజనాలే ప్రధానంగా విశ్వాసానికి మంచి చేయాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారని చెప్పారు. భారత కీర్తి పతాకను విశ్వవ్యాప్తం చేస్తున్న మోదిని ఆయన కొనియాడారు. దేశంలో తొలిసారిగా స్వతంత్ర భారతావనిలో పుట్టిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్ సారథ్యంలో ముందుకు సాగుతోందన్నారు. మన దేశ ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారికి తెలుసునన్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ చాన్సలర్ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారిని ప్రధాని నేతృత్వంలో కేంద్రం సమర్థవంతంగా ఎదుర్కొన్నదని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

### ఒయులో జరిగిన అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 9, ప్రభాతవార్త:** గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఎంతో గొప్పవని వారిని స్మరించుకోవలసిన భాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. మంగళవారం ఓ.యూ ఠాగూర్ ఆడిటోరియంలో ఓ.యూ విద్యార్థులు, రీసర్చ్ స్కాలర్స్, ఉపాధ్యాయులతో వనవాసి కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో ఆజాదీగా అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ మాట్లాడుతూ గిరిజన త్యాగాల ఫలాలను మనం అనుభవిస్తున్నామని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా కోసం ప్రధాని పిలుపు నిచ్చారని అందుకే మనం ఎంతో గర్వంగా జెండాను ఆవిష్కరించాలని ఆమె కోరారు. అనంతరం ఆమె కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. సామాజిక సమరసత మంచ్ కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ అమెరికాలో. ఆస్ట్రేలియాల్లో ఎంతో మంది ఆదివాసీలు హతమయ్యాయరి ఐరోపా అక్రమణదారుల వల్లే ఇలా జరిగిందన్నారు. మహాభారత కాలం నుంచి మన దేశంలో గిరిజనులు గిరిజపనేరులతో సామరస్యంగా జీవిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ వీసీప్రొ. లక్ష్మీకాంత్ రాథోడ్, ఓ.యూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, మనవడు కల్యాణ్ ఉపాధ్యక్షుడు కె. వెంకటయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎంతోమంది మహనీయుల, త్యాగధనుల పోరాటఫలం స్వతంత్ర భారతదేశం

- సాంస్కృతిక, పర్యాటక, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- వైభవోపేతంగా ప్రారంభమైన భారత స్వతంత్ర వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 9, ప్రభాతవార్త :** ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బానిస సంకెళ్లను త్రెంచి, అమరులై భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, వారి పోరాట ఫలమే నేటి స్వతంత్ర భారతదేశమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం 75 వసంతాలుగా ఆ మహనీయులు ఏ ఆశయాల కోసం తమ ప్రాణాలను త్యాగంచేశారో వాటిని సఫలీకృతం చేయాలన్న లక్ష్యంతో దేశం ముందుకుపోతోందని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశయ లక్ష్యసాధనలో మకుటాయమానంగా నిలుస్తూ దేశంలోనే నంబరు ఒన్‌గా, యావత్ దేశం గరి ంచే విధంగా విద్య, ఉద్యోగ, నీరు, నిధులు, విద్యుత్ తదితర అన్నిరంగాల్లో ముందంజలో నడుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం, అత్యంత అద్భుతంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు జాతీయ కళావేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం రాత్రి వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అయాచితం శ్రీధర్ తదితర అతిథులు జ్యోతిప్రకాసనం చేసి వజ్రోత్సవ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత రాష్ట్ర కళలను ప్రపంచవ్యాప్తం చేయడానికి విశేషకృషి చేస్తున్నామని, అందులో భాగంగా కాకతీయుల కాలంనాటి పేరిణి నృత్యాన్ని కూడా విశ్వవ్యాప్తం చేస్తున్నామని, వజ్రోత్సవ వేడుకల్లో మొట్టమొదటగా ఈ పేరిణి నృత్యం ప్రదర్శనతో ప్రారంభించడం జరిగిందని, కళాకారులను అభినందించారు. వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కె.కేశవరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య 75ఏళ్ల ప్రగతిని, దేశభక్తి, సర్వతోముఖాభివృద్ధి, దేశ, స్వాతంత్రోద్యమ చరిత్ర, సమరయోధుల చరిత్ర సాహసాలను 15రోజులపాటు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా తెలియజేసే ప్రక్రియల్లో భాగంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా కార్యక్రమాల్లో సమపాలుపంచుకొంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందులో సాంస్కృతిక, సాహిత్య, సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా కళాకారులు, సాహితీమూర్తులు, సామాజికవేత్తలు తమ ప్రదర్శనల ద్వారా సవివరంగా తెలియజెప్పాలన్నారు. మన ఆశయాలు, లక్ష్యాలు, కన్నకలలు సాకారం చేసుకోవడం, స్వాతంత్ర్య సాధన, స్వాతంత్ర్యానంతర విభాగాలుగా ముందుకెళుతున్న తీరును సమీక్షించుకొని సరైనమార్గంలో వెళ్లడమే ధ్యేయంగా ఈ ద్విసప్తాహ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మొదటిరోజు వేడుకల్లో భాగంగా ఈరోజు గురు కళాకృష్ణ బృందం 75మంది కళాకారులచే జాతీయోద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే 'వందేమాతరం' పేరిణి నాట్యప్రదర్శన ప్రేక్షకులను గగుర్గొల్పి మంత్రముగ్ధులను చేసింది.



ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కె.కె., గౌరీశంకర్, ఎం.హరికృష్ణ, శ్రీధర్ తదితరులు



## అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ!

### వృద్ధులు, దివ్యాంగులు తిరుమల యాత్ర వాయిదా వేసుకోండి

**తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై మళ్ళీ సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. అనూహ్యారీతిలో వేసవిసెలవుల రద్దీ అనంతరం ఇప్పుడు భక్తుల సంఖ్య రెట్టింపవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అప్రమత్తమైంది. తాజాగా గత వారంరోజులుగా తిరుమలలో మోస్తరుగా వున్న భక్తుల రద్దీ మంగళ వారం ఉదయానికి ఊహించనరీతిలో చేరింది. ఉదయం 7గంటల సమయానికి వైకుంఠం-2లో 32కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తుల లైన్లు రెండుకిలోమీటర్లు టిబిసి వరకు చేరాయి. సాధారణ సర్వదర్శనానికి 14గంటలు సమయం కేటాయించారు. ఈ రద్దీ మరింతగా పెరగడంతో సాయంత్రానికి భక్తుల లైన్లు లేపాక్షి వర కు చేరింది. దీంతో పెరిగిన భక్తుల రద్దీతో సర్వదర్శనానికి సుమారుగా 15గంటలు పడుతోంది. అనూహ్యంగా వేసవిసెలవులను తలపించేలా రద్దీ పెరగడంతో టిటిడి అధికారులు సామాన్యభక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, దివ్యాం గులు, పలు రకాలుగా వ్యాధిగ్రస్తులు ఏడుకొండల వెంకన్న దర్శనానికి రద్దీ సమ యంలో తిరుమలకు రావద్దని, వారివారి యాత్ర తేదీలను మార్చుకోవాలని విజ్ఞప్తి చేసింది. అంతేగాక ఇప్పుడు పెరిగిన సామాన్యభక్తుల సంఖ్యతో ఈ ప్రత్యేక దర్శనాల భక్తులు వచ్చి గంటలుగంటలు తరబడి క్యూలైన్లలో వేచిఉండలేక, సకాలంలో దర్శనం చేసుకోలేక అవస్థలు పడవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 11వతేదీ నుంచి 15వతేదీ వరకు ఈ రద్దీ మరింతపెరిగే అవకాశం వుందని, దీంతో ఆగస్టు 19వరకు వృద్ధులు, దివ్యాంగులు భక్తులు తిరుమలయాత్ర వాయిదా వేసుకో వాలని సూచించింది. అలాగే రానున్న సెప్టెంబర్ 17వతేదీ నుంచి అక్టోబర్ 17వతేదీ వరకు తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం, తిరుమలశనివారాలు ,సాలకట్ల బ్రహ్మోత్సవాలు కారణంగా భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే సూచనలు ఉన్నాయి. ఈ కారణంగా తిరుమలకు ఆయా రోజుల్లో వృద్ధులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులు వచ్చి ఇబ్బంది పడకుండా తిరుమలయాత్ర వాయిదా వేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## గోవిందునికి పవిత్రాలు సమర్పణ

### అనుబంధ ఆలయాలకు పవిత్రమాలలు

**తిరుమల,ఆగస్టు 9ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవమ్‌గా ఆవిర్భవించిన తిరుమలకొండపై వైఖానస ఆగమ ఆలయంలో పవిత్రోత్సవాల్లో రెండవరోజు మంగళవారం పవిత్రమాలల సమర్పణ జరిగింది. అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో భక్తులచేతగానీ, ఉద్యోగులచేత తెలిసీతెలియక జరిగిన దోషాల నివృత్తికి చేపట్టే పవిత్రోత్సవాల్లో పవిత్రాల సమర్పణ అత్యంత భక్తితో చేపట్టారు. చారిత్రక ఆధారాల ప్రకారం ఉత్సవమూర్తులకు కావలసిన పవిత్రాలు తయారుచేయడానికి శ్రేష్టమైన జాతిపత్తి మొక్కలను తులసిమొక్కలు పెంచే పెరటిభూమిలో ఈ మొక్కలను పెంచుతారు. ఏడాదికోసారి పవిత్రాలను తయారుచేయడానికి 20 మూరల పట్టు దారం, 200మూరల నూలుదారంగానీ ఉపయోగిస్తారు. ఈ దారాలకు తెలుపుతో బాటు నలుపు, ఎరుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ రంగులు అద్దకం చేశారు. మంగళ వారం ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టి, 9ఉదయం 9గంటల నుంచి 11వరకు సంపంగిప్రాకారంలో వేడుకగా స్నపనతిరు మంజనం నిర్వహించారు. అనంతరం వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవేంకటేశ్వరస్వామి మూలవర్లకు, ఉత్సవమూర్తులకు, ఆలయంలోని ఇతర పరివార దేవతలకు, ధ్వజస్తంభానికి, శ్రీభూవరాహస్వామివారికి, బేడి ఆంజనేయస్వామికి పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం 6గంటల నుంచి 7వరకు పవిత్రమాలలు ధరించిన ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీ మణి స్వర్ణలతరెడి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, గృహ స్థభక్తులు పాలొన్నారు.

## సినిమా టిక్కెట్ల రేట్ల పెంపు ప్లాప్

- చుక్కలు చూపుతున్న ధరలు
- పెద్ద సినిమాలకు లాభాలు
- చిన్న సినిమాలకు శరాఘాతం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సినిమా టికెట్ల పెంపు వ్యవహారం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు గుదిబండగా తయారైంది. నిర్మాణ వ్యయం భారీగా పెరిగినా అందుకు అనుగుణంగా థియేటర్ల ద్వారా వచ్చే ఆదాయం పెద్ద ఎత్తున పడిపోవడంతో నిర్మాతలకు శరాఘాతమయ్యాయి. ఇప్పుడు టికెట్ ధరలను తగ్గించేందుకు జరుగుతున్న ప్రయత్నా ల్లో భాగంగానే నిర్మాతల గిల్డ్ షూటింగ్ బంద్‌ను చేపట్టడం విశేషం. భారీగా పెంచిన టికెట్ ధరల ద్వారా అభిమానుల నుండి భారీగా దోపిడీ చేద్దామనుకున్న నిర్మాత, కథానాయకులకు ఇప్పుడు చుక్కలు కనపడుతున్నాయి. మొదటి రోజు, మొదటి ఆటకే ప్లాప్ అనే టాక్ వచ్చిందంటే చాలు ఎంత అగ్ర కథానాయకుడి సినిమా అయినా సరే థియోటర్లకు వెళ్లడం మానేశారు. టికెట్ ధరల పెంపు పెద్ద సినిమాలకు లాభాలపై లాభాలు తెచ్చిపెడుతుండగా, చిన్న, మధ్య తరగతి సినిమాలకు మాత్రం శరాఘాతంగా పరిణమించింది.

నిర్మాతల కోరిక మీదట తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు రెండు ప్రభుత్వాలు అనుమతులు మంజూరు చేశాయి. అయితే ఇప్పుడు మాత్రం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన మెజార్టీ నిర్మాతలు అంత టికెట్ ధరలు వద్దు, సాధారణ ధరలు ఉంటే చాలని అంటున్నారు. సినిమా టికెట్ ధరలు పెంచడం వల్ల భారీ విజయాలను నమోదు చేసుకున్న ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ వంటి సినిమాలు కలెక్షన్లను కొల్లగొట్టాయి. ఆ తర్వాత వచ్చిన సినిమాలు కూడా అదే స్థాయిలో టికెట్ ధరలకు విడుదల చేసుకున్నాయి. అయితే సినిమా ప్లాప్ అవడంతో ఆ సినిమాల వైపు తొంగి చూసే నాధుడు కూడా లేకుండా పోయాడు. మల్టీప్లెక్స్‌లో 395 రూపాయల వరకూ టికెట్ ధర ఉంటే సింగిల్ థియోటర్లలో 195 రూపాయల వరకూ ఉంటోంది. దీనికి తోడు థియోటర్లలో స్నాక్స్, బిస్కెట్స్, కూల్‌డ్రింక్స్ తదితర వాటి ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ఇంత ధర పెట్టి కుటుంబ సమేతంగా సినిమా చూడాలంటే ఒక్కో కుటుంబానికి దాదాపు 2,500 రూపాయల నుండి 3 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని కన్నా ఓటీటీలో చూసుకోవచ్చులే అనే భావనతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గించేసినట్లు సినిమా పరిశ్రమ గుర్తించింది. సినిమా పర్వాలేదు, బాగుంది అనే టాక్ వచ్చినా ఎవరూ రావడం లేదు. ఇక విడుదలైన తొలి రోజు ప్లాప్ అని పేరు వస్తే చాలు పెద్ద పెద్ద హీరోలు నటించిన సినిమా అయినా భారీగా సొమ్ము ఖర్చు చేసి టికెట్ తీసుకునే థియోటర్లకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో నిర్మాతలకు కలెక్షన్లు తగ్గిపోయాయి.

గతంలో సినిమా ప్లాప్ అయినా తక్కువగా ఉంటే టికెట్ ధరల వల్ల ప్రేక్షకులు కుటుంబ సమేతంగా వచ్చి సినిమా చూసేందుకు ఆసక్తి చూపించేవారు. ఎంతో కొంత నష్టం పూడిపోయేది. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. సినిమా ప్లాప్ అంటే చాలు ఓటీటీలో చూద్దాంలే అని ప్రేక్షకులు నిర్ణయించేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో టికెట్ ధరల పెంపు వద్దని, ఏ సినిమాకైనా థియేటర్లలో, మల్టీప్లెక్స్‌ల్లో సాధారణ ధరలనే కొనసాగించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిత్ర పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

వార్త


సాధించాలి అనుకున్న విషయం పట్ల నిర్లక్ష్యమే అతి పెద్ద నేరం.

-పాల్

# మళ్లీ కలిసిన పాతమిత్రులు!

బీహార్ సంకీర్ణ రాజకీయాలు ఆకస్మిక మలుపులు తిరుగుతున్నాయి. వ్యూహాలు ప్రతివ్యూహాలతో బీహార్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీహార్ ముఖ్యమంత్రి బిజెపికి షాక్ ఇచ్చారు. గడచిన కొన్నాళ్లుగా బిజెపితో అంటకాగిన సిఎం నితీష్‌కుమార్ ఇపుడు మళ్లీ తన భవిష్యత్తు కార్యా చరణను పటిష్టం చేసుకుంటున్నారు. బీహార్‌లో ఇప్పటి వరకూ సీట్ల శాతం తగ్గినప్పటికీ బిజెపి మద్దతుతోనే నితీష్‌కుమార్ ప్రభుత్వం ఏర్పాటు చేసారు. సంకీర్ణ ధర్మాన్ని పాటించామని చెపుతున్న బిజెపి తమను అన్ని రకాలుగా అవమానిస్తోందని, జెడియులో చీలికలకు ఇటీవలి కాలంలోనే ఎమ్మెల్యేలతో బిజెపి హైకమాండ్ సంప్రదింపులు చేస్తోందన్న సమాచారంతో బిజెపితో తెగతెంపులు చేసుకోవాలనే నిర్ణయించారు. ఇందుకోసమే ఆయన హటాత్తుగా మంగళవారం బిజెపి శాసనసభా పక్షం సమా వేశాన్ని నిర్వహించి తన తదుపరి నిర్ణయంపై అందరి నుంచి అభిప్రాయ సేకరణ చేసారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఎన్నికలకు వెళితే ఎన్నికైన సభ్యులు ఎన్నికల వ్యయం భరించలేరని, మరో కూటమి ఏర్పాటుతోనే ప్రభుత్వానికి వెళ్లాలన్న సూచనలు అందడంతో నితీష్ కుమార్ బిజెపితో తెగతెంపులు చేసుకున్నారు. గడచిన రెండునెలలనుంచి ప్రధాని మోడీని కూడా కలవలేదు. అలాగే అత్యంత కీలకమైన నీతిఆయోగ్ సమావేశానికి కూడా డుమ్మాకొట్టారు. బిజెపితో అగాథం పెరగడానికి కారణం తన పార్టీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునేందుకు బిజెపి హైకమాండ్ పావులు కదుపుతుం దనే సమాచా రమేనని తెలుస్తోంది. అంతేకాకుండా మహారాష్ట్రలో శివసేనలో చీలిక తెచ్చినట్లుగా బీహార్ జెడియులో కూడా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చీలికలకు ఆర్‌సిపిసింగ్‌ను పావుగా వాడుకుంటున్నట్లు సమాచారం అందడంతో సింగ్‌కు రాజ్యసభ సభ్యత్వాన్ని పొడిగించకుండా కట్టడిచేసి బిజెపిని కంట కనిపెడుతూ వచ్చారు. మహారాష్ట్ర పరిణామాలతో ఎప్పటికైనా తమ పార్టీకి కూడా బిజెపి నుంచే ముప్పు తప్ప దని భావించిన అధికార జెడియు అధినేత పటిష్టమైన వ్యూహంతోనే ప్లేటు ఫిరాయించారు. తన వ్యూహాలకు పదునుపెట్టి అప్పటికప్పుడు గవర్నర్‌ను కలిసి రాజీనామా చేసారు. వెనువెంటనే అత్యధిక స్థానాలు గెలిచిన బీహార్‌లోని లల్లూ ప్రసాద్‌యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్, లలూ సతీమణి రబ్రీదేవిలను కలిసి చర్చలు జరిపారు. వెనువెంటనే ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్‌తో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని లేఖలను అందచేయడం క్షణాల్లో జరిగిపోయాయి. అంతేకాకుండా ఈ కొత్తకూటమిలోనికి కాంగ్రెస్ ఇతర పార్టీలు కూడా వచ్చే అవకాశం ఉంది. బిజెపికి నమ్మకం ద్రోహం చేసారని, నితీష్‌కుమార్ బీహార్ ప్రజలనుసైతం మోసం చేస్తున్నారన్న బిజెపి విమర్శలను పక్కన పెట్టిన నితీష్ కుమార్ ఎట్టకేలకు మళ్లీ తానే ముఖ్యమంత్రిగా కొనసాగే విధంగా తన ఒప్పందాలతో సర్దుబాట్లు చేసుకున్నారు. కేంద్ర కేబినెట్‌లో తమకు ఒకే ఒక్క మంత్రి పదవి ఇవ్వడం ఇచ్చిన నేతను కూడా అమిత్‌షా తనవైపునకు తిప్పుకుని తన విధేయునిగా మార్చుకుని మహారాష్ట్ర తరహాలో జెడియు ఎమ్మెల్యేల్లో చీలిక తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నట్లు ముందస్తుగానే నితీష్ పసిగట్టారు. అమిత్‌షా తమ పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఎంతమాత్రం సహించని నితీష్‌కుమార్ చివరకు బిజెపి తోనే తెగతెంపులు చేసుకున్నారు. ఆర్‌జెడి, వామపక్షాలతో కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వెనువెంటనే నితీష్ కుమార్ మహాఘటబంధన్ నేతగా ఎన్నికయ్యారు. తమకు 160 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని ప్రభు త్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్ పఘు చౌహాన్‌ను కలిసి లేఖలు అందచేసారు. 2017లో ఏం జరిగిందనేది మరిచి పోదామని, కలిసి పనిచేద్దామని తేజస్వి యాదవ్‌తో కరచాలనం చేయడం వెనువెంటనే మద్దతు కూడగట్టి గవర్నర్‌ను కలవడం చకచకా జరిగిపోయాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి 125 స్థానాలు దక్కించుకోగా బిజెపికి 74, జెడియుకి కేవలం 43 స్థానాలు మాత్రమే వచ్చాయి. వికాస్‌షీల్ ఇన్‌సాన్ పార్టీ నాలుగు, హిందూస్థాన్ ఆవామ్ పార్టీ సెక్యూరల్ నాలుగుస్థానాలు గెలిచాయి. సభలో ఆర్జేడికి 79 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. మొత్తం శాసనసభ లో 242 స్థానాలకుగాను ఇపుడు బిజెపికి 43మంది ఎమ్మెల్యేల తోపాటు మరో స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్ సింగ్ మద్దతు కూడా ఉంది. మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝి హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నలుగురు ఎమ్మె ల్యేల మద్దతున్నది. ఆర్‌జెడికి చెందిన 79 మంది ఎమ్మె ల్యేలతో కలుపుకుంటే సులువుగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల మన్న నిర్ణయానికి వచ్చారు. దీనికితోడు శాసనసభా పక్ష సమావేశంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు మొత్తం నితీష్ కుమార్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మద్దతివ్వడం తో బీహార్‌లో మరో కొత్తకూటమి ఏర్పాటు ద్వారా మళ్లీ ముఖ్యమంత్రిగానే కొనసాగేవిధంగా నితీష్ తన రాజకీయ వ్యూహాలను అమలు చేసారని స్పష్టం అవుతోంది. వాస్తవానికి ఒకప్పుడు చెలిమిచేసిన ఆర్జేడితో తెగతెంపులు చేసుకున్న బీహార్ సిఎం తదనంతరం బిజెపితో చేతులు కలిపారు. అంతకుముందు 2017లో తేజస్వియాదవ్ కూడా తన సోదరునితోకలిసి నితీష్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసారు. లాలూ తన యులిద్దరూ అవినీతిపరులని ఆర్జేడితో తెగతెంపులు చేసు కుని మళ్లీ బిజెపి చెంతకు చేరి ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగిన సంగతి తెలిసిందే. అయితే మళ్లీ తేజస్వి డిప్యూటీ సిఎంగా వచ్చేందుకువీలుగానే మహాఘటబంధన్ ఆవిర్భవించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే మహారాష్ట్ర పరిణామాలు బీహార్‌లో చోటుచేసుకోకుండా ఉండేందుకే సిఎం నితీష్ కుమార్ ముందస్తు వ్యూహంతోనే బిజెపితో తెగతెంపులు చేసుకుని పాత మిత్రునితో మళ్లీ భుజం కలిపినట్లు తాజా రాజకీయపరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. పూర్తికాలంపాటు ప్రభుత్వం కొనసాగించేందుకువీలుగా పథకరచన చేయడంలో దిట్ట అయిన నితీష్ ఇపుడు కాంగ్రెస్ పార్టీతోనూ చేతులుకలిపే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. మొత్తంగాచూస్తే బిజెపి చీలిక వ్యూహాలు బీహార్‌లో బెడిసి కొట్టాయని చెప్పకతప్పదు.

గతాన్ని గుర్తుపెట్టుకోనివారు, తిరిగి గతాన్ని అనుభవించవలసి వస్తుంది.



గౌతమబుద్ధ

అణుకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### మైనింగ్ మాఫియాకి అడ్డుకట్టవేయాలి

ములుగు జిల్లాలో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు నిర్విరామంగా జరుగుతూ ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో ఇటీవల ప్రముఖ న్యాయవాది మూలగుండ్ల మల్లారెడ్డిని ప్రత్యర్థులు దారికాచి అత్యంత పాషవికంగా హతమార్చిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యంగా ములుగు జిల్లాలోని మల్లంపల్లి ప్రాంతంలో ఉన్నటువంటి ఎర్రమట్టి క్వారీలలో మైనింగ్ మాఫియా నిరంతరాయంగా తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. మైనింగ్ రెవెన్యూశాఖ అనుమతి పొందిన కంపెనీలు సుమారు 60వరకు అధికారికంగా ఉన్నట్లు అదేవిధంగా 450 ఎకరాల్లో మైనింగ్ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇదేకాకుండా అనధికారికంగా వెయ్యికిపైగా ఎకరాల్లో అక్రమంగా మైనింగ్ వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### క్రీడానెట్‌లను ప్రోత్సహించాలి

మన ప్రభుత్వాలు అభివృద్ధిపేరుతో ప్రైవేట్ టెలికాం సంస్థలకు పలు రాయితీలివ్వడంతోపాటు ఆ సంస్థలమధ్య పెరిగిన ధరల పోటీతో సెల్‌ఫోన్, ఇంటర్నెట్ ఛార్జీలు విపరీతంగా తగ్గతూ చివరకు నెలకు కేవలం రూ. 150లతో రోజులో ఎంత సేపు అయినా మాట్లాడుకునే ప్లాన్లుకూడా వచ్చాయి. ఈ అపరిమితం కాల్స్ పథకాల ప్రలోభంతో ఎందరో అనవసర విషయాలపై సైతం గంటలకొద్దీ మాట్లాడుతున్నారు. ఇక యువత తీరికవేళల్లో క్రీడామైదానాలు, క్రీడాసౌకర్యాలు లేక మత్తు మందు వలె స్మార్ట్‌ఫోన్లకు బానిసలైపోతున్నారు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాభివృద్ధిపై దృష్టిసారించి ఖాళీగా నున్న, కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వస్థలాలను గుర్తించి వాటిని క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్ది క్రీడాసౌకర్యాలు కల్పిస్తే మనదేశంకూడా క్రీడారంగంలోఅగ్రరాజ్యాల సరసన అనతికాలంలో చేరుతుంది.

-టి.సి.సాంబశివరావు, గుంటూరుజిల్లా

### జనావాసాల్లోకి వన్యప్రాణులు

రాష్ట్రంలో జనావాసాల్లోకి వన్యప్రాణుల సంచారం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. గ్రామాల్లో చిరుత పులులు, ఏనుగులు, ఎలుగుబంట్ల సంచారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర అటవీ శాఖలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో వాటిని అదుపు చేయడం పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం తగినంత మంది సిబ్బందిని వెంటనే నియమించి వన్యప్రాణులను జనావాసాల్లోకి రాకుండా చూడాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెరుగుతున్న అవినీతి

బెంగాల్‌లో బయటపడిన స్కూల్ సర్వీస్ కమిషన్ కుంభకోణం మమత సర్కారు ప్రతిష్టను దారుణంగా దిగజార్చింది. నిన్నటి వరకు జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారం చేసుకుంటున్న మమతా బెనర్జీ తన ప్రభుత్వం ప్రతిష్టను కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు రాజకీయాలలో అవినీతి ఎంతగా పేరుకు పోయిందో ఇట్టే అర్థమవుతోంది. 2013లో టెట్ ఫలితాలలో కేవలం 1.07 శాతం అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించినట్టు ప్రకటించారు. 55 లక్షల మంది అభ్యర్థులు రాసినట్టు మొదట వివరాలురాగా తర్వాత హఠాత్తుగా 45లక్షల మంది మాత్రమే రాసినట్టు ప్రకటించారు. తర్వాత 17లక్షల 72వేలకు కుదించారు. 18,792 మంది అర్హత సాధించారని వెల్లడించారు. ఇదంతా పెద్ద బూటకమని, పరీక్షా ఫలితాలను దిద్దడంలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని విపక్షాల విజ్ఞప్తులను మమత ప్రభుత్వం పక్కన పెట్టేసింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సర్దుబాటు ఛార్జీల భారం

ఎపిలో విద్యుత్ వినియోగదారులపై సర్దుబాటుఛార్జీల బాదుడు మొదలైంది. ఈఆగస్టు నుంచి మూడేళ్లపాటు వినియోగదారులు ఈ సర్దుబాటు ఛార్జీలను మోయనున్నారు. 2014-19 మధ్య కాలంలో వినియోగించిన ప్రతియూనిట్‌కు 23 పైసల వంతున సర్దుబాటు ఛార్జీలు వసూలుచేస్తున్నారు. అద్దెగృహాల్లో ఉంటున్నవారు తమకు సంబంధంలేకపోయినా ఇప్పుడు ఈ భారం మోయాల్సి రావడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై గృహ యజమానులతో ఎదురు మాట్లాడలేక సర్దుకుపోతున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు, కూరగాయలు గ్యాస్ ధరలు పెరిగి సతమతమవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు ఈ సర్దుబాటు ఛార్జీలు మోయాల్సి రావడం తలకు మించిన భారంగా భావిస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### చరవాణి దూరం చేయాలి!

అత్యధిక నేరాలకు చరవాణిలే కారణమని ఓ అధ్యయనంలో తేలింది. నేరాల సంఖ్య గణనీయంగా పెరగడానికి, ప్రపంచం ఇంత దారుణంగా తయారవ్వటానికి చరవాణులే కారణమవుతున్నాయి. సమాజంలో రుగ్మతలు పారదోలే ఏకైక సాధనం పుస్తకం. చరవాణులను దూరం చేసి, పుస్తకాలకే పిల్లల్ని చేరువ చేయాలి. పుస్తకాలు మాత్రమే మనిషికి జ్ఞానాన్ని ఇస్తాయి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జీవ ఇంధనాల వాడుకతోనే జీవులకు మనుగడ!

*మనదేశంలో, రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర రూ.120 దాటి వాహనదారులకు పగలే చుక్కలు కనపడుతూ, జేబుకు చిల్లుపడి, కళ్లబైర్లు కమ్ముతున్నమాట యధా ర్థం. ఈ కరోనానేపథ్యంలో ఉపాధి, ఆదాయం లేక తల్లడిల్లు తున్న ఈతరుణంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి తొట్రిల్లు తున్న మనం అందరం జీవ ఇంధనాలు వాడకంవైపు పరుగులు తీస్తూ, ఆదాయాన్ని ఆదా చేసుకుంటూ, ఆరోగ్యం కాపాడు కుంటూ, భూతాపం నివారణకు, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం సమకూర్చే దిశగా ఈ ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకొనుట ఎంతైనా అవశ్యం.*

**ఐ.ప్రసాదరావు**

ఖనిజేతర ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించడం, జీవ ఇంధనాలపై ప్రజలకు అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 10వ తేదీన ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకుంటారు. అంతేకాకుండా 1893లో ఇదే రోజు డీసెల్ ఇంజెన్ సృష్టికర్త 'సర్ రూడాల్ఫ్' జర్మనీలోని 'ఆగ్స్ బర్గ్'లో వేరుశనగ నూనె ఇంధనంగా ఉపయోగించి 10 అడుగులు (3.05 మీటర్లు) ఐరెన్ సిలెండర్ పనిచేయించి శిలాజేతర ఇంధన వాడకానికి శ్రీకారం చుట్టిన రోజుగా పరిగణిస్తూ, ఆయన స్మృతితో ఈ రోజు జరుపుకుంటారు. మానవుడు అనాదిగా తన ఆహారం, రవాణా, ఉత్పత్తి కోసం అడవుల నుంచి ఆకులు, కర్రలు వాడుతూ వాటి నుంచి వచ్చే శక్తిద్వారా తన అవసరాలు తీర్చుకుంటూ మనుగడ సాగించాడు. అయితే 19 శతాబ్దం నుండి పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, జనాభా పెరుగుదల, అవసరాలు పెరిగి రవాణా సౌకర్యాలు ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రకృతి వనరులైన అడవులు, కొండలు, శిలాజ ఇంధనాలు (పెట్రోల్, డీజిల్, బొగ్గు, గ్యాస్ వంటివి) తరిగిపోతూ ఉండుట అదే సమయంలో కర్బన్‌ఉద్గారాలు పెరిగి తరచూ ప్రకృతి ప్రకోపిస్తూ (ప్రస్తుతం గ్రీస్, టర్కీ అడవుల్లో కారుచిచ్చు, ఇటీవల చైనాలో వర్షాలు వరదలు, కెనడా అమెరికా దేశాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి) ఈ భూగోళం మీద మానవులతో పాటు సకల జీవుల మనుగడ ప్రమాదం అంచున నిలబడి, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. పెద్దపెద్ద హిమానీనదాలు, మంచు పర్వతాలు కరిగిపోతూ ప్రతీ సంవత్సరం సముద్ర నీటి మట్టాలు పెరుగుతూ, అనేక భూభాగాలు మునుగుతూ (మనదేశంలో లక్షదీవులు)మనుగడ పెను సవాలుగా మారుతుంది. ఈ దుష్పరిణామాలు అన్నింటికీ కారణం శిలాజ ఇంధనాలు, థర్మల్ విద్యుత్‌తో పనిచేసే పరిశ్రమలు, మోటార్ వాహనాలు, రవాణా సౌకర్యాలు, రైళ్లు, బస్సులు, ఓడలు, విమానాలు, మినీ యుద్ధాలుగా (ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఆందోళన కలిగిస్తున్న చైనా-తైవాన్ పరిస్థితి, ఇజ్రాయెల్ గాజాపై దాడులు) ప్రపంచవ్యాప్తంగా రోజూ సాగుతున్న హింసాత్మక ఘటనల వల్ల వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తూ సకల జీవుల మనుగడకు ఆరోగ్యానికి విపత్తు కలుగుతుంది. పారిస్ ఒప్పందాన్ని, ఇటీవల గ్లాస్గోలో జరిగిన కాప్ 26వ సమావేశం తీర్మానం గౌరవిస్తూ మనదేశం జీవ, ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో 2015 నుంచి కేంద్ర పెట్రోలియం, సహజ వనరులు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జీవన ఇంధనాల దినోత్సవం జరుపుతూ కొన్ని లక్ష్యాలు నిర్దేశించుకుని, ఆ లక్ష్యం సాధనకు ముందుకు సాగుతోంది. వీటిలో ముఖ్యంగా 2022 నాటికి పెట్రోల్‌లో 10శాతం ఇథనాల్ వాడాలని, 2030 నాటికి 20 శాతంవాడాలని నిర్ధారించారు. అంతేకాకుండా జీవ ఇంధనాలు- ఇథనాల్, బయోడీజిల్, బయోగ్యాస్ ఉత్పత్తి పెంచి, గ్రామస్థాయినుంచి వినియోగం పెంచాలి అని తెలిపారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు అనేక లక్షల విదేశీ మారక ద్రవ్యం కలిసివస్తుంది. దీనికి అనుగుణంగా 10వేల కోట్లతో 12 నూతన ఆధునిక రిఫైనరీలు ఏర్పాటు చేసి, సుమారు 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ప్రణాళికలు సిద్ధంచేశారు. అయితే కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈలోగా ప్రైవేట్‌రంగంలో నుమాలీ గఢ్ రిఫైనరీ వెదురు వ్యర్థాలతో ఇంధన తయారీకి 950 కోట్ల పెట్టుబడులతో, ప్రజ్ ఇండస్ట్రీస్ మూడువేల కోట్లతో జీవ ఇంధన ప్రాజెక్టు, ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ఐదువేల కోట్ల పెట్టుబడితో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసి, జీవ ఇంధనాల ఉత్పత్తికి సమయాత్తం అవుతున్నారు. ఈలోగా వాడేసిన వంటనూనెలు, జంతుకొవ్వులు, వంటకు పనికిరాని నూనెలు0.001శాతం పాళ్లలో డీజిల్‌లో కలుపుతున్నారు. ప్రభుత్వాలు ఒకవైపు ఇథనాల్ అభివృద్ధికి పాటుపడుతూ మరోపక్క గృహ అవసరాలకు మిథనాల్‌పై దృష్టి సారించింది. మనదేశంలో 2015-16లో 1.1 కోట్ల లీటర్ల బయోడీసిల్ సముపార్జన చేయగా, 2019-20 నాటికి 10.56 పెరుగ్గుల




గమనార్హం. భారత్‌లో 'ఇయామి ఆగ్రోటెక్ లిమిటెడ్' అతిపెద్ద బయోడీసిల్ ఉత్పత్తి చేసే సంస్థ. 2021 డిసెంబర్ నాటికి 25 వేల కోట్ల బయోడీసిల్ ఉత్పత్తి చేసింది. మనదేశంలో ఆరు రకాల వృక్షాలు ప్రతీ సంవత్సరం 650 మిలియన్ల లీటర్ల బయోడీసిల్ ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్నా, కేవలం నేడు 280 మిలియన్ల బయోడీసిల్ ఉత్పత్తి చేయగలుగుతున్నాం. కనీసం 2030 నాటికి 8.60 శాతం వాహనాలు బయోడీసిల్‌తో నడిచేవిధంగా పథకాలు రచిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో 0.7శాతం మాత్రమే అన్ని దేశాల్లో బయోడీసిల్ వాడుతూ ఉండగా, మన దేశంలో కేవలం 0.2శాతం మాత్రమే వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా బయోడీసిల్ వాడకంలో టాప్‌ఫైవ్ దేశాలు ఇండోనేషియా, అమెరికా, బ్రెజిల్, జర్మనీ, అర్జెంటీనా, ఇండోనేషియా 137.86 వేల బ్యారెల్ వాడకంతో ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉంది. పర్యావరణం కాపాడటానికి భూతాపం తగ్గించడానికి, శిలాజఇంధనాలు వాడకం తగ్గించడానికి ఈ బయోడీసిల్ వాడకం పెరగడమేప్రత్యామ్నాయం. ముఖ్యంగా మనదేశం చమురు, వంటగ్యాస్‌లను సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, అబుదాబీ నుండి దిగుమతి చేసుకుంటూ యేటా ఆరులక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఈ సొమ్మును మనం ఆదా చేసుకోవాలి అంటే ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వాడకం అనగా జీవ ఇంధనాల వాడుకతోనే సాధ్యం. 2015 ఆగస్టులో ఒడిశాలోని 'తాల్చేర్'లో మొదటి జీవడీసిల్ పైలట్ పథకం అమలుచేస్తూ, ప్రస్తుతం ఆరు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. చెరకు, మొక్కజొన్న చొప్ప తదితరాల సెల్యు లోజ్‌తో తయారయ్యే ఆల్కహాల్‌ను 'ఇథనాల్' అంటారు. దీనిని పెట్రోల్ డీజిల్‌లో కలుపుటద్వారా చమురు దిగుమతి తగ్గించవచ్చు. ఇప్పటి వరకూ మొక్కజొన్నతో తయారైన 80శాతం ఇథనాల్‌ను మనం అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. మనదేశంలో ఇథనాల్ తయారీకి 'జట్రోఫా' మొక్కలు, సుబాయిల్ వంటివి పెంచి, 2022 నాటికి 50వేల కోట్లు, 2040 నాటికి 1.25 లక్షల కోట్ల రూపాయలు మిగిలే దిశగా ప్రయాణంచేయాలి. ఒక్క 2018లోనే 60 కోట్ల లీటర్ల ఇథనాల్ దిగుమతి చేసుకుని, అనేక కోట్ల రూపాయలు విదేశీయులపరం చేస్తున్నాం. జీవ ఇంధనాలు నాలుగు తరగతులుగా చెప్పవచ్చు. మొదటి తరగతి మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, సోయాగింజలు, పామాయిల్ వంటి ఆహార ధాన్యాల నుండి తయారు చేసే ఇంధనమే బయోడీజిల్, ఇథనాల్. దీనివల్ల భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడుతుంది. రెండవ తరగతి, వ్యవసాయ వ్యర్థాలు, కొయ్యముక్కలు నుంచి తయారు చేసే ఇంధనం బయోమాస్. మూడవ తరగతి రావి, జొన్న, ఆల్గే ద్వారా జీవ ఇంధనాలు. నాలుగో తరగతి అధికశక్తి ఇచ్చే ప్రత్యేక మొక్కలు. బూడిద ఎక్కువగా ఉండే బొగ్గు, మున్సిపల్ చెత్త నుండి మిథనాల్ గ్యాస్‌ను, వంటగ్యాస్‌గా మార్చుకోవచ్చు. పశ్చిమ బెంగాల్‌లో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. బొగ్గు, బయోమాస్ ద్వారా మిథనాల్ ఉత్పత్తితోపాటు డైమిథైల్ ఈథర్ (డి.యమ్.ఇ) ఇదికూడా ఒక రకమైన ఇంధనం ఉత్పత్తి చేయవచ్చు. అభివృద్ధి చెందుతున్న మనదేశానికి ఇబ్బడిముబ్బడిగా ఇంధనాల అవసరం చాలా అవసరం. కాబట్టి స్వయంసమృద్ధికి బయో ఇంధనాలే శరణ్యం. సాంప్రదాయకంగా ప్రస్తుతం వాడుతున్న శిలాజ ఇంధనాల వాడకం తగ్గించాలి. కాలుష్యనియంత్రణకు కట్టుబడాలి. ఘన, ద్రవ, వాయు జీవ ఇంధనాలు ఉత్పత్తి వాడకం పెద్దఎత్తున ఇకనుండైనా అమలు చేయాలి. పొడిచెత్త, తడి చెత్త ద్వారా, వ్యవసాయ వ్యర్థాలు, అవశేషాలు, జంతుకొవ్వులు, మొక్కల ద్వారా భారీఎత్తున జీవ ఇంధనాలు ఉత్పత్తి చేయాలి. ఆ విధంగా రైతులు, ప్రజలు అందరూ సహకరించాలి. అదే సమయంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి అని గ్రహించాలి. ఎలక్ట్రికల్ వాహనాలు, సైకిళ్ల వాడకం పెంచాలి. ఎకో ఫ్రెండ్లీ వస్తువుల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. ముఖ్యంగా ఇటీవల కాలంలో మనదేశంలో, రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర రూ.120 దాటి వాహనదారులకు పగలే చుక్కలు కనపడుతూ, జేబుకు చిల్లుపడి, కళ్లబైర్లు కమ్ముతున్నమాట యధార్థం. ఈ కరోనానేపథ్యంలో ఉపాధి, ఆదాయం లేక తల్లడిల్లుతున్న ఈతరుణంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి తొట్రిల్లుతున్న మనం అందరం జీవ ఇంధనాలు వాడకంవైపు పరుగులు తీస్తూ, ఆదాయాన్ని ఆదా చేసుకుంటూ, ఆరోగ్యం కాపాడుకుంటూ, భూతాపం నివారణకు, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం సమకూర్చే దిశగా ఈ ప్రపంచ జీవ ఇంధనాల దినోత్సవం జరుపుకొనుట ఎంతైనా అవశ్యం. ●

# విద్యార్థినేత నుండి ఉపరాష్ట్రపతి వరకు..

**యాడవరం చంద్రకాంత్ గౌడ్**

అసలు సిసలైన ఆంధ్రుల వేషధారణతో, తెల్లటి పంచెకట్టుతో, చూస్తేనే తెలుగు తేజముట్టి పడుతుంది. మోముపై చెరగని చిరునవ్వు, అన్ని భాషలతో పరిచయం ఉన్న మేధావి, ఆయన ప్రసంగం, ఆద్యంతం అంత్య ప్రాసలతో, పండిత పామర జనరంజకం. భారతీయ జనతా పార్టీకి పట్టుగొమ్మ. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా, విశేష అనుభవం. ఉపరాష్ట్రపతిగా ఆ పదవికే వన్నె తెచ్చిన జన హృదయనేత. పరాయిభాష కంటే మాతృభాష బాగా గౌరవించే మనిషి. మాతృభాష కళ్లు వంటివి, పరాయి భాష కళ్లద్దాలు అని చెబుతుంటారు. కళ్లు ఉంటేనే కళ్లద్దాలు. అలాగే మాతృభాష వస్తేనే వేరే భాషలు నేర్చుకోవాలంటాడు వెంకయ్యనాయుడు. దేశ ప్రథమ పౌరుడి పదవి తర్వాత రెండవ అతిపెద్ద పదవి అయిన ఉపరాష్ట్రపతి పదవికి వెంకయ్యనాయుడు ఎన్నుకోబడినారు. ముప్పవరపు వెంకయ్యనాయుడు ఈ పేరు తెలియని వ్యక్తులు ఉండరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరుజిల్లాలో సాధారణ మధ్యతరగతి కుటుంబంలో 01జులై1949లో రంగయ్య నాయుడు, రమణమ్మ దంపతులకు జన్మించాడు. నెల్లూరులో డిగ్రీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాపొందాడు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండే వెంకయ్య నాయుడు ప్రజాసంక్షేమానికి పాటుపడ్డారు. 1973-74లో ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడే అతనిలో రాజకీయ లక్షణాలు కనిపించాయి. మూడు సంవత్సరాలు జనతాపార్టీ యువ విభాగానికి అధ్యక్షుడిగా పనిచేశారు. 1978లో తొలిసారి ఉదయగిరి శాసనసభ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980లో బిజెపి శాసనసభ పక్షనేతగా వ్యవహరించాడు. 1985లో బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడి, 1988లో రాష్ట్రఅధ్యక్షుడుగా నియమించబడ్డారు. మొదటిసారిగా 1998లో రాజ్యసభకు ఎన్నుకోబడ్డారు. దాదాపు 60సంవత్సరాల రాజకీయజీవితంలో రెండు మార్లు శాసనసభ్యుడి గా, జాతీయ రాజకీయాల్లో చేరినతర్వాత సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాడు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో తన వాక్ చాతుర్యంతో దేశ వ్యాప్తంగా విశేష ప్రజాభిమానాన్ని కూడ గట్టుకున్న రాజకీయ విజ్ఞుడు వెంకయ్య. నునుగు మీసాల వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో చేరి క్రమశిక్షణకు మారుపేరుగా ఎదిగాడు. ఆనాటి జనసంఘ్ నాయకుడైన అటల్‌బిహారీ వాజ్‌పేయ్ ఉపన్యాసానికి ఆకర్షితుడై అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకుడిగా, ప్రజాసేవకై రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, విలక్షణమైన నాయకుడిగా అచిరకాలంలోనే ఎదిగారు. జెపిగా పేరుగాంచిన, జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో, విద్యార్థి నాయకుడిగా వెంకయ్యది ముఖ్యభూమిక. జనసంఘ్ నుండి భారతీయ జనతాపార్టీ ఆవిర్భవించిన తర్వాత పార్టీలో చేరి విశేష సేవలు అందించారు. దక్షిణాదిరాష్ట్రాలలో ఆనాటి అగ్రనేతలైన వాజ్‌పేయ్ అద్వానీల ప్రసంగాలను తెలుగులోకి అను వదించారు. బిజెపికి రథయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా వైభవం తీసుకొచ్చిన లాల్‌కిషన్ అద్వానీకి అత్యంత సన్నిహితుడు. అగ్రనేతల అభిమానాన్ని



వెంకయ్యనాయుడు గారు

**నేడు పదవీ విరమణ చేస్తున్న వెంకయ్యనాయుడు**

చూరగొన్న తెలుగుబిడ్డ. 2014సార్వత్రిక ఎన్నికలముందు నరేంద్ర మోడీని బిజెపి ప్రధానమంత్రి అభ్యర్థిగా గట్టిగా సమర్థించారు. కేంద్ర పట్టణాభివృద్ధి, గ్రామీణశాఖ అభివృద్ధి మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నెతెచ్చాడు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా 2002 నుండి 2004వరకు పనిచేశారు. అదేసంవత్సరం లోక్‌సభ ఎన్నికల్లోపార్టీ పరాజయానికి నైతిక బాధ్యతవహించి అధ్యక్ష పదవికి రాజీనామాచేశారు. పార్టీలో ఎక్కడ అంతర్గత సంక్షోభం సంభవించినా పార్టీ దూతగా వెళ్లి సమస్య సమసిపోయేలా చేసేవారు. జాతీయ నేతలతో ఆప్యాయంగా 'వెంకయ్య జీ' అని పిలిపించుకున్న నాయకుడు. వెంకయ్యగారి సేవలుదేశానికి అవసరం ఉందని, ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం, బిజెపి పార్టీలో తనకున్న ప్రత్యేకతను చాటిచెపుతుంది. రాజ్యసభ ఛైర్మన్‌గా సభను నడిపించడంలోఅతనికి అతడేసాటి. కీలక బిల్లులైన 370 ఆర్టికల్ రద్దు, జమ్ముకాశ్మీర్ విభజన లాంటిబిల్లుల విషయంలో, రాజ్యసభలో గట్టెక్కించి ప్రభుత్వానికి ఉపశమనం కలిగించారు. తన నేర్పుతో, ఓపికతో ఎలాంటి సమస్యనైనా వేగంగా పరిష్కరించడంలో ఆయన దిట్ట. పెద్దరికంతో హుందాగా వ్యవహరిస్తూ, కఠిన చర్యలకుకూడా వెనుకాడని నాయకుడు వెంకయ్యనాయుడు. ●

# చైనా-తైవాన్ మధ్య యుద్ధమేఘాలు!

**ఇస్కా రాజేష్‌బాబు**

అమెరికా సెనేట్ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన పెద్ద ప్రకంపనమే సృష్టించింది. ఎట్టకేలకు ఆమె తైవాన్‌లో అడుగుపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న చైనా కస్సుమంటూ జరగబోయే ఏ పరిణామానికైనా అమెరికానే కారణమంటూ తన అక్కసును వెళ్లగక్కింది. ఈ నేపథ్యంలోనే తైవాన్‌పై చైనా కక్షసాధింపు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తైవాన్ దిగుమతులపై నిషేధం విధించింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తైవాన్ సహజ సిద్ధ ఇసుకను నిషేధిస్తూ కారణాలను వెల్లడించకుండానే నోటీసులు జారీ చేసింది. ఇలా తైవాన్ ఎగుమతులను చైనా నిషేధించడం తొలిసారికాదు. ఇలా మార్చి 2021లో తైవాన్ ఎగుమతి చేసే పైనాపిల్‌లో అధిక రసాయనాల అవశేషాలు ఉన్నాయంటూ నిషేధించింది. అదీగాక 2016 నుంచి తైవాన్ అధ్యక్షురాలిగా సాయ్ ఇంగ్‌వెన్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి తైవాన్‌పై ఒత్తిడి పెంచింది చైనా. ఆమె తనదేశాన్ని సార్వభౌమ దేశంగానూ, వన్‌చైనాలో భాగంగా కాదు అన్నట్లుగా భావించడంతోనే చైనా ఈ సాధింపు చర్యలకు పాల్పడుతోంది. అయినా దాదాపు 23 మిలియన్ల జనాభా ఉన్న తైవాన్ ప్రజలు ఎప్పటికైనా చైనా దండయాత్ర చేస్తుందన్న దీర్ఘకాలిక భయాలతోనే జీవిస్తున్నారు. ప్రస్తుత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హయంలో ఆ ముప్పు మరింత తీవ్రతరమైంది. దక్షిణ చైనా సముద్రంలో నాలుగు రోజులపాటు లైవ్ ఫైర్ డ్రిల్స్ పేరిట డ్రాగన్ చేసిన హడావుడి బెడిసికొట్టే ప్రమాదం ఉంది. ఇప్పటికే తైవాన్ ఆర్థిక వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేసేలా యుద్ధ విన్యాసాలను చేసినట్లు డ్రాగన్ సంబరపడుతోంది. భవిష్యత్తులో తరచూ నిర్వహిస్తామని కూడా చెబుతోంది. ఇప్పటికే చైనా ఆర్థిక వ్యవస్థ రియల్ ఎస్టేట్ సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తాజాగా తైవాన్ జలసంధి సంక్షోభం కూడా తోడైతే అది చైనా ఆర్థిక వ్యవస్థపై భస్మాసుర హస్తం వలే పరిణమించే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. తైవాన్ వద్ద డ్రాగన్ లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. అంటే యుద్ధంలో వాడే నిజమైన ఆయుధాలతో యుద్ధ విన్యాసాలు చేయడమన్నమాట. అంటే ఆ మార్గంలో ప్రయాణించడం నౌకలకు మృత్యువుతో సమానం. ఈ క్రమంలో ఉత్తర ఆసియా నుంచి వచ్చే డజన్లకొద్దీ నౌకలు గత కొన్నిరోజులుగా మార్గం



మార్చుకోవడం గానీ, ప్రయాణాన్ని ఆలస్యం చేయడం కానీ చేస్తున్నాయి. తైవాన్, ఆ ద్వీపం తూర్పు మార్గంలో సాధారణంగా నిత్యం 240 నౌకలు వెళతాయి. ఈ క్రమంలో అవి మార్గం ముందు ప్రమాదం లేదని నిర్ధారించుకొన్న తర్వాతే కదలాల్సిన పరిస్థితి. చైనా శక్తి ప్రదర్శన నిర్వహించి తైవాన్ వాయు, సముద్ర మార్గాలను ఎంత తేలిగ్గా చుట్టుముట్టగలదో ప్రపంచానికి చూపించింది. కానీ, అదే సమయంలో ఆ చర్యలు చైనా ఆర్థిక వ్యవస్థపై అంతే పెనుభారంగా మారతాయనే విషయాన్ని మర్చిపోయింది. వాస్తవానికి చైనా బ్లాకేడ్‌ను తైవాన్ జలసంధిలో అమెరికా నౌకలు సవాలు చేస్తే ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంటుంది. ఆ మార్గంలో వ్యాపారాలు నిర్వహించే సంస్థలు, కంపెనీలకు ఫైనాన్స్ లభించడం నిలిచిపోతుంది. షిప్పింగ్‌కు అవసరమైన బీమా ధరలు పెరగడం కానీ, అసలు లభించకపోవడం కానీ చోటు చేసుకొంటుంది. తైవాన్ తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో నెలకొనే ఉద్రిక్తతలు చైనా ఆర్థిక వ్యవస్థపై దారుణమైన ప్రభావం చూపిస్తాయి. చైనా ప్రధాన నౌకాశ్రయాలైన షాంఘై, డాలియన్, తియాన్‌జిన్‌లు ప్రధానంగా తైవాన్ సమీప జలాల్లో నుంచి జరిగే వ్యాపారంపై ఆధారపడ్డాయి. దక్షిణకొరియా, జపాన్, చైనాలు, తైవాన్ జలసంధిపై ఆధారపడ్డాయి. దక్షిణ చైనా సముద్రం నుంచి అమెరికాకు వెళ్లడానికి ఇది ప్రధాన మార్గం ఉంది. ఆస్ట్రేలియా నుంచి ఉత్తర చైనాలోని ప్రధాన రేవులకు వెళ్లే ముడి ఇనుము తైవాన్ జలాలను దాటాల్సిందే. ఉక్రెయిన్లో యుద్ధం కొనసాగుతున్న సమయంలోనే అమెరికా కాంగ్రెస్ దిగువసభ స్పీకర్ నాన్సీ పెలోసీ తైవాన్ను సందర్శించడం సంచలనం సృష్టిస్తోంది. పెలోసీ యాత్రపై చైనా మండిపడటంతో మరోకొత్త యుద్ధం మొదలవుతుందా అనే ఆందోళన వ్యక్తమవుతోంది. తైవాన్లో ఒక ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి అధికారికంగా పర్యటించడం 25ఏళ్ల తరువాత ఇదే తొలిసారి. పెలోసీ తైవాన్కు వస్తున్నారని తెలిసినప్పటి నుంచే ఈ ప్రయత్నం మానుకోవాలని చైనా డిమాండ్ చేసింది. తీరా ఆమె రానేవచ్చారు. తైవాన్ తీరం చుట్టూ డ్రాగన్ సేనలు భారీ స్థాయిలో యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టాయి. నిజానికి తైవాన్ చైనాలో అంతర్భాగమని మొదట అమెరికాయే ప్రకటించింది. దాన్నే 'ఒకే చైనా' విధానమంటారు. సోవియట్ యూనియన్కు పోటీగా బీజింగ్ను దగ్గర చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు రిచర్డ్‌నిక్సన్ 1972లో ఒకే చైనా విధానాన్ని ముందుకు తెచ్చారు. చైనాలో 1949 అంతర్యుద్ధంలో ఓడిపోయిన కొమింటాంగ్ పార్టీ సమీపంలోని ఫార్మోజా దీవికు పారిపోయి రిపబ్లిక్ ఆఫ్ చైనా పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ●

# అసోం రైఫిల్స్ శిబిరాలపై మిలిటెంట్ల దాడి

**డిస్పూర్, ఆగస్టు 9:** ఈశాన్య భారత్‌లోని ఇండో-మయన్మార్ సరిహద్దుల్లోని పలు చోట్ల భద్రతా దళాలపై దాడులు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని అస్సోం రైఫిల్స్ శిబిరాలపై ఉల్ఫా-ఐ, ఎన్ఎస్‌సిఎన్ మిలిటెంట్లు మంగళవారం తెల్లవారు జామున దాడులు చేశారు. ఆ రాష్ట్రంలోని చంగ్‌లాంగ్ జిల్లాలోని పంచుంగుపాస్ వద్ద అస్సోం రైఫిల్స్ సరికొత్తగా ఏర్పాటు చేసిన క్యాంప్‌పై, అదే రాష్ట్రంలో నకనో అనే ప్రాంతంలో ఈ దాడులు చోటు చేసుకొన్నట్లు సమాచారం. వెంటనే స్పందించిన భద్రతా దళాలు ఎదురుదాడి చేపట్టాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు ఒక జవాను మరణించినట్లు వార్తలొస్తున్నాయి. అధికారికంగా దీనిని ధ్రువీకరించలేదు. మంగళవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్లు ప్రారంభమయ్యాయి. మరోవైపు నాగాలాండ్ చెరమోతలోని ఆర్మీక్యాంపుపై మరో మిలిటెంట్ బృందం దాడి చేసింది. మీరు మోర్టార్లను ఉపయోగించి దాడి చేసినట్లు తెలిపింది. ఈ దాడిలో ఇప్పటి వరకు ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం రాలేదు. ఈశాన్య భారత్‌లోని పలు రాష్ట్రాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బహిష్కరించాలని ఉల్ఫా-ఐ పిలుపునిచ్చింది. ఇప్పటికే ఈ సంస్థ చీఫ్ పరేష్ బారువా దీనిపై ఓ ప్రకటన విడుదల చేశాడు. ఈ ఘటనపై ఉత్తర అస్సోంలోని తేజ్‌పూర్‌లో ఉన్న రక్షణ శాఖ ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ ఎఎస్ వాలియా స్పందించారు. మయన్మార్ సరిహద్దుల వెంట అస్సోం రైఫిల్స్ జవాన్లు గస్తీ నిర్వహిస్తుండగా, మిలిటెంట్లు కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. చంగ్ లాంగ్‌లో జరిగిన కాల్పుల్లో ఒక జూనియర్ కమిషన్డ్ అధికారి గాయపడినట్లు పేర్కొన్నారు.



# మహారాష్ట్రలో కేబినెట్ విస్తరణ

- షిండే వర్గానికి తొమ్మిది
- ఫడ్నవిస్ బిజెపికి తొమ్మిది
- 18 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారే!



**ముంబయి, ఆగస్టు 8:** మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే, దేవేంద్రఫడ్నవిస్‌లు ప్రమాణస్వీకారంచేసిన 40 రోజులకు కేబినెట్‌ను విస్తరించారు. బిజెపి శివసేన రెబెల్ వర్గం ప్రభుత్వంలో ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగాను, దేవేంద్ర ఫడ్నవిస్ డిప్యూటీ ముఖ్యమంత్రిగాను ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. బిజెపి, శివసేనలనుంచి తొమ్మిది మంది చొప్పున మంత్రివర్గంలోకి తీసుకోవడంతోపాటు వారందరిచేత ప్రమాణస్వీకారంచేయించారు. గవర్నర్‌భగత్‌సింగ్ కోష్యారి వీరందరిచేత ప్రమాణంచేయించారు. వీరికి మంత్రివర్గశాఖలు మాత్రం తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. కొత్తకేబినెట్ వాస్తవానికి 40 రోజుల తర్వాత ఏర్పాటయింది. బిజెపినుంచి రాధాకృష్ణ విఖేపాటిల్, చంద్రకాంత్‌పాటిల్, సుధీర్ ముంగంటివార్, గిరిష్ మహాజన్, విజయ్‌కుమార్ గావిట్, మంగళ్‌ప్రభాత్ లోధ్, అతుల్ సావే, రవీంద్రచవాన్, సురేష్ ఖాదేలు మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. శివసేన షిండే వర్గంనుంచి దీపక్ కేసార్కర్, గులాబ్‌రావుపాటిల్, దాదాభూసే, తనాజి సావంత్, ఉదయ్‌సామంత్, అబ్దుల్ సత్తార్, శంభురాజ్‌దేశాయి, సంజయ్‌రాథోడ్, సందీపన్ భుమ్రేలను కేబినెట్‌లోకి తీసుకున్నారు. రాష్ట్రపాలనా యంత్రంగం సోమవారం ముందురోజే నోటీసులు జారీచేసింది. సుదీర్ఘకాలం జాప్యం జరిగిన వర్షాకాల సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం అయి ఆగస్టు 18వ తేదీవరకూ జరుగుతాయనివెల్లడించారు. కేబినెట్ విస్తరణలో నిరసనలు కూడా వ్యక్తం అయ్యాయి. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిత్రావాగ్ సేన నేత సంజయ్‌రాథోడ్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం పట్ల తీవ్ర నిరసన ప్రకటించారు. పూజాచవాన్ మరణానికి కారకుడయిన మాజీ మంత్రి సంజయ్‌రాథోడ్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు.

రాథోడ్‌కు వ్యతిరేకంగా తన పోరాటం జరుగుతుందని, ఆయన మంత్రిగా వచ్చినా తన పోరాటం ఆగదని వాఘ్ తెలిపారు. ఉద్ధవ్‌థాకరే ఆధ్వర్యంలోని మహాకూటమి ప్రభుత్వంలో రాథోడ్‌ను రాష్ట్ర అటవీశాఖ మంత్రిగ ఆరాజీనామాచేయాలని ఆదేశాలు అందడంతో ఆయన రాజీనామా చేయకతప్పలేదు. అప్పటి విపక్షంలో ఉన్న బిజెపి ఒత్తిడితో రాజీనామాకు ఆదేశాలు అందాయి. సంచారజాతులకు చెందిన బంజారా మహిళ 23 ఏళ్ల పూజాచవాన్ మరణానికి రాథోడ్ కారణమని అప్పట్లో తీవ్రనిరసన వ్యక్తం అయింది. విమర్శలపై ముఖ్యమంత్రి షిండే స్పందిస్తూ రాథోడ్‌కు గత ప్రభుత్వంలోనే పోలీసులు క్లీన్‌చిట్ ఇచ్చారని తెలిపారు. ప్రమాణంచేసిన 18 మంది మంత్రుల్లో 17 మంది కొత్తముఖాలేనని తేలింది. ప్రస్తుత జాబితాలో మహిళలకు ఒక్కమంత్రిపదవిని కూడా కేటాయించలేదు.

కొత్తమంత్రులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రకాంత్‌పాటిల్ రెండుపర్యాయాలు ఎమ్మెల్సీగాను, మొదటిసారి పశ్చిమహారాష్ట్రనుంచి ఎమ్మెల్యేగాను ఎన్నికయ్యారు. ఉత్తర మహారాష్ట్రకు చెందిన గిరీస్‌మహాజన్‌కూడా కేబినెట్‌కు కొత్తవారే. ఆయన డిప్యూటీసిఎంకు అత్యంత విధేయునిగా కొనసాగారు. ఆరుసార్లు బిజెపి ఎమ్మెల్యే అయిన విదర్భ ఎమ్మెల్యే సుధీర్ ముంగంటివార్‌కు మొదటిసారి పదవి లభించింది. ఇ రాధాకృష్ణ విఖేపాటిల్ కూడా ఏడుపర్యాయాలు అహ్మద్‌నగర్ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన థాణెజిలాన లెమ్మెల్యే రవీంద్రచవాన్, ఐదుసార్లు ఎమ్మెల్యే అయిన విజయ్‌కుమార్ గావిట్, రెండోసారి గెలిచిన బిజెపిని ఎమ్మెల్యే అతుల్‌సావే, ముంబయినుంచి ఐదుసార్లు గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మంగళ్‌ప్రభాత్ లోథా, సంగ్లి జిల్లా ఎమ్మెల్యే సురేష్ ఖాదేలకు మంత్రిపదవులు దక్కాయి. ఇక శివసేన షిండేవర్గంనుంచి వచ్చినవారిలో గులాబ్‌రావ్‌పాటిల్, ఉదయ్‌సామంత్, సందీపన్ భుమ్రే, దాదా భూసే, శంభురాజ్‌దేశాయి, సంజయ్‌రాథోడ్, తనాజి సావంత్, అబ్దుల్‌సత్తార్, దీపక్ కేసార్కర్‌లకు మంత్రిపదవులు మొదటిసారి లభించాయనే చెప్పాలి.

## లోవాలోని గూగుల్ డేటా సెంటర్‌లో అగ్నిప్రమాదం

### ప్రపంచవ్యాప్తంగా కొన్ని నిమిషాలు నిలిచిన సేవలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** గూగుల్‌కు చెందిన అమెరికాలోని ఓ డేటా కేంద్రంలో అగ్నిప్రమాదం కారణంగా సెర్చింజన్ సేవలకు కొంత సమయం పాటు మంగళవారం ఉదయం అవాంతరం ఏర్పడింది. ఈ విషయాన్ని గూగుల్ అధికార ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. లోవాలోని కౌన్సిల్ బ్లఫ్‌లో ఉన్న గూగుల్ డేటా సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరిగినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో ముగ్గురు ఉద్యోగులకు గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం తమకు ప్రథమ ప్రాధాన్యమని గూగుల్ ప్రతినిధి తెలిపారు. వారికి కావాల్సిన సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదం కారణంగా మంగళవారం ఉదయం యూజర్లకు సెర్చింజర్‌లో సమస్యలు ఎదురయ్యాయి. సెర్చింజన్ పనిచేయడం లేదంటూ సుమారు 40 వేల మందికిపైగా ఫిర్యాదులు చేశారు. ఃచ502 ఎర్రర్' కనిపిస్తూ, 30 సెకన్ల తర్వాత ప్రయత్నించండంటూ వారికి సందేశం కనిపించింది. సర్వర్‌లో ఏర్పడిన ఈ సమస్యను గూగుల్ ఇంజినీర్లు పరిష్కరించారు.



## 8వ వేతన సంఘం ప్రతిపాదనేదీ లేదు

### కరవు భత్యం చెల్లిస్తున్నాం: స్పష్టం చేసిన ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకొచ్చే అవకాశాలున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేసింది. 8వ వేతన కమిషన్‌ను తీసుకురావాలన్న ప్రతిపాదననేదీ లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లోక్‌సభకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేతన కమిషన్‌ను సకాలంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందా, ఒకవేళ అలా అయితే 2026 జనవరి 1 నుంచి కొత్త కమిషన్‌ను అమలు చేసే అవకాశాలున్నాయా? అని విపక్షాలు అడిగిన ప్రశ్నకు పంకజ్ చౌధరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ప్రస్తుతానికి 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనేదీ కేంద్రం వద్ద పరిశీలనలో లేదు అని ఆయన స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల వాస్తవ విలువ తగ్గితే దానికి పరిహారంగా కరవు భత్యం (డిఎ) చెల్లిస్తున్నామని చౌధరి ఈ సందర్భంగా తెలిపారు. అంతేగాక ద్రవ్యోల్బణ రేటు ఆధారంగా ప్రతి ఆరు నెలలకోసారి డిఎ రేటును సవరిస్తున్నట్లు తెలిపారు. 2014లో కేంద్ర ప్రభుత్వం 7వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసింది. 2016 జనవరి 1 నుంచి ఈ కమిషన్ ప్రతిపాదనలు అమల్లోకి వస్తాయి.

## చైనాలో మరో వైరస్ కలకలం

**చైనా, ఆగస్టు 9:** చైనాలో పుట్టిన కరోనా వైరస్ ఇప్పటికే ప్రపంచ దేశాలను అతలాకుతలం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో చైనాలో మరో వైరస్ కలకలం సృష్టిస్తుంది. 'లాంగ్యా హెనిపా' అనే వైరస్ ఇప్పుడు చైనా ప్రజలను కలవరపరుస్తోంది. ఇది వేగంగా వ్యాప్తి చెందుతూ ఇప్పటికే 35 మందికి సోకినట్లు సమాచారం. ఈ క్రమంలో ఓ వ్యక్తి అధికంగా ఫీవర్ ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోగా, అతనికి వైరస్ నిర్ధారణ అయింది. అయితే ఈ వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు తీవ్ర జ్వరం, ఒళ్లునొప్పులు, దగ్గు, ఆకలి లేకపోవడం, వికారంగా ఉండడం వంటి లక్షణాలు ఈ వ్యాధిలో ఉంటాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 12,751, మృతులు 42

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,74,650

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12,751 కేసులు నమోదయ్యాయి. 42 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,74,650కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,16,071మంది కోలుకోగా 1,31,807మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.51 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,60,737కి చేరగా, 79,00,626మంది వరకు కోలుకున్నారు. 1,48,143మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,30,762కి చేరింది. అందులో 66,50,001మంది కోలుకున్నారు. 70,582మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,21,106కి చేరింది. అందులో 39,69,691మంది కోలుకున్నారు. 40,163మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,53,670కి చేరింది. అందులో 35,06,229మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

## మహిళను దుర్భాషలాడి పరారీలో బిజెపి నేత

# అరెస్టు చేసిన పోలీసులు

**లక్నో, ఆగస్టు 9:** మహిళపై దాడి, వేధింపుల కేసులో బిజెపి కిసాన్ మోర్చాకు చెందిన నేతగా చెప్పుకుంటోన్న శ్రీకాంత్ త్యాగిని యుపి పోలీసులు సినీ ఫక్కీలో అరెస్టు చేశారు. నాలుగు రోజులుగా తప్పించుకుని తిరుగుతున్న అతడిని మీరట్‌లో అదుపులోకి తీసుకున్నారు. అతడి గురించి సమాచారం అందించిన వ్యక్తికి ముందుగా ప్రకటించిన రూ.25 వేల రివార్డును అందచేస్తామని పోలీసులు తెలిపారు. నోయిడాలోని గ్రాండ్ ఒమాక్సే సొసైటీలో నివాసముండే శ్రీకాంత్ త్యాగి అదే సొసైటీలో ఉండే ఓ మహిళతో గొడవపడ్డాడు. కొన్ని మొక్కలు నాటేందుకు త్యాగి ప్రయత్నించగా, అది నిబంధనలకు విరుద్ధమని ఆ మహిళ వాదించగా కోపోద్రిక్తుడైన అతడు దుర్భాషలాడుతూ, దాడికి పాల్పడ్డాడు. ఆపై త్యాగి మద్దతుదారులు ఆ నివాస ప్రాంగణంలోకి వచ్చి మహిళకు వ్యతిరేకంగా నినాదాలు చేయడమే కాకుండా ఆమె చిరునామా గురించి ఆరా తీశారు. దాడితోపాటు మద్దతుదారులకు సంబంధించిన పలు దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఈ గొడవ వైరల్‌గా మారిన నేపథ్యంలో శ్రీకాంత్ తాను బిజెపి కిసాన్ మోర్చా సభ్యుడినని చెప్పుకోవడంతో పాటు బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో సహా సీనియర్ నేతలతో ఉన్న ఫొటోలను పోస్టు చేశారు. కానీ పార్టీ మాత్రం ఆయన ప్రకటనలను తోసిపుచ్చింది. ఈ వివాదాన్ని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. పోలీసులు, అధికారులు సోమవారం త్యాగి ఇంటికి చెందిన అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టారు. ఆయన మద్దతుదారులను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో త్యాగి పరారీలో ఉండగా ఆయన ఆచూకీ తెలిపిన వారికి యుపి పోలీసులు రూ.25 వేలు రివార్డును ప్రకటించారు. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా త్యాగి మీరట్‌లో బంధువుల ఇంట్లో తలదాచుకున్నట్లు పోలీసులకు తెలిసింది. అక్కడి నుండి కూడా పరారయ్యేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో అతడిని అరెస్టు చేశారు. త్యాగిపై ఇప్పటికే హత్యాయత్నం , దోపిడి లాంటి 9 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడికి పలు వాహనాలు ఉన్నాయని, అందులో ఓ కారుకు ఎమ్మెల్యేలకు సంబంధించిన అసెంబ్లీ పాస్ కూడా ఉన్నట్లు తేలింది. త్యాగి కుటుంబానికి నొయిడాలో దాదాపు 50 దుకాణాలు ఉన్నాయని, వాటి ద్వారా నెలకు రూ.లక్షల్లో అద్దె వస్తున్నట్లు గుర్తించారు. అయితే వీటిల్లో ఏమైనా అక్రమాలు జరుగుతున్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# ట్రంప్ ఇంట్లో ఎఫ్‌బిఐ తనిఖీలు

**ఫ్లోరిడా, ఆగస్టు 9:** ఫ్లోరిడాలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు చెందిర మార్-ఎలాగో ఎస్టేట్‌లో ఎఫ్‌బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశ రహస్య పత్రాలను ఇక్కడికి తరలించారేమో అనే అనుమానంతో సోదాలు చేశారు. అయితే వీటిని అధికారులు ధ్రువీకరించలేదు కానీ, ట్రంప్ ఆయన కుటుంబసభ్యులు అంగీకరించారు. అమెరికా మాజీ అధ్యక్షుడి ఇల్లు సీక్రెట్ సర్వీస్ సిబ్బంది రక్షణలో ఉంటుంది. తనిఖీలకు కొద్దిసేపటి ముందు ఎఫ్‌బిఐ సిబ్బంది, సీక్రెట్ సర్వీస్ అధికారులకు వారెంట్ విషయం వెల్లడించారు. దీంతో వారు వారెంట్లను పరిశీలించి అనుమతించారు. దీనిపై ట్రంప్ కుమారుడు ఎరిక్ మాట్లాడుతూ ఒక్కసారిగా 30 మంది సిబ్బంది మార్-లాగోకు వచ్చారు. వీరు స్థానిక ఎఫ్‌బిఐ ఆఫీస్ నుంచి రాలేదు. వీరు శ్వేత సౌధం నుంచి వచ్చారు. బైడెన్‌కు ముప్పుగా భావిస్తున్న ట్రంప్‌పై దాడికి వచ్చారు' అని అన్నారు. చాలా రోజుల నుంచి ట్రంప్ ఈ దర్యాప్తునకు సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ఇంటి నుంచి 15 బాక్సుల్లో పత్రాలు దొరికినట్లు వచ్చిన వార్తపై ఎరిక్ స్పందిస్తూ, శ్వేత సౌధం ఖాళీ చేసేందుకు కేవలం ఆరు గంటల సమయం మాత్రమే ఉంటుందన్నారు. ఆ సమయంలో ట్రంప్ వద్ద ఉన్న క్లిప్పింగ్‌లను భద్రపర్చారని, అవే ఆ పెట్టెలని పేర్కొన్నారు. మార్-ఎ-లాగో తనిఖీలపై మాజీ అధ్యక్షుడు ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. మార్-ఎ-లాగో ఎస్టేట్‌ను ఎఫ్‌బిఐ ఏజెంట్లు ఆక్రమించుకొన్నారని పేర్కొన్నారు. ఇది దేశానికి చీకటి సమయం అని ఆయన అభివర్ణించారు. మార్-ఎ-లాగో ఎస్టేట్‌ను ట్రంప్ 1985లో 10 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. 2018 నాటికి దీని విలువ 180 మిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. చాలా యేళ్లుగా ట్రంప్ శీతాకాలంలో ఇక్కడ గడిపేందుకు వస్తుంటారు. ఇక్కడ ఉన్న గోల్ఫ్‌క్లబ్‌లో ఎక్స్‌క్లూజివ్ సభ్యత్వం రెండు లక్షల డాలర్లు, అదే వార్షిక సభ్యత్వం 14వేల డాలర్లు. 20 ఎకరాల్లో విస్తరించిన ఈ ఎస్టేట్‌లో ట్రంప్ కుటుంబం కోసం ప్రైవేటుగా కొన్ని భవనాలను కేటాయించారు.

## నీటి లోపల మెట్రో స్టేషన్

### కోల్‌కతాలో నిర్మితమవుతున్న ప్రాజెక్టు



**కోల్‌కతా, ఆగస్టు 9:** ఒకప్పుడు విదేశాలకే పరిమితమైన ఎన్నో నిర్మాణ విశిష్టతలు మనదేశంలోనూ ఒక్కొక్కటిగా సాకారమవుతున్నాయి. నీటి లోపల మెట్రో స్టేషన్ చూడాలంటే, విదేశాలకు వెళితే తప్ప దేశవాసులకు సాధ్యమయ్యేది కాదు. కానీ, త్వరలో మన దేశంలోనూ ఇలాంటి అండర్ వాటర్ మెట్రో సర్వీసు కోల్‌కతాలో అందుబాటులోకి రాబోతోంది.

హుగ్లీ నది లోపల నిర్మిసుతన్న ఈస్ట్-వెస్ట్ కారిడార్ ప్రాజెక్టు 2023 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుందని కోల్‌కతా మెట్రో రైలు కార్పొరేషన్ చెబుతోంది. కోల్‌కతా మీదుగా సాల్ట్ లేక్, హౌరా మధ్య ఈ ప్రాజెక్టు నిర్మితం అవుతోంది. మొత్తం 16.55 కిలోమీటర్ల పొడవునా ఉండే ఈ మార్గంలో 9.30 కిలోమీటర్ల మేర నిర్మాణం పూర్తిచేసుకుంది. మిగిలిన 7.25 కిలోమీటర్ల రైలు మార్గ నిర్మాణ పనులు యేడాదిలోపు పూర్తి కానున్నాయి. దీంతో ప్రయాణ సమయం చాలా వరకు తగ్గనుంది. ఇక నీటిలోపల రైలులో ప్రయాణిస్తూ చూసే అందాలు అద్భుతంగా ఉండనున్నాయి. హుగ్లీనది లోపల 500 మీటర్ల పాటు మెట్రో లైన్ ఉంటుంది.

## ఉచితాలపై సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీ పిటిషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు పూర్తవుతున్న వేళ సంక్షేమ పథకాల్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి, వాటి పట్ల వ్యతిరేక వాతావరణాన్ని దేశంలో సృష్టిస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఉచితాలపై మాజీ బిజెపి నేత పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. సంక్షేమ కార్యక్రమాలను ఉచితాలుగా చూడొద్దని, సమాజంలో సమానత్వం కోసమే ఉచితాలని పేర్కొంది. ఉచిత విద్యను, కొన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వాలకు నష్టమని పేర్కొంటూ, వీటికి వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. తమకు సన్నిహితులైన కొంతమందికి మాత్రం లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇటువంటి ద్రోహులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో లబ్ధి కోసం కొన్ని పార్టీలు ప్రజలకు తాయిలాలు ప్రకటించడం దేశాభివృద్ధికి ప్రమాదకరమంటూ ప్రధాని మోడీ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. విద్యుత్ చట్టానికి కేంద్రం తలపెట్టిన సవరణలు ప్రమాదకరమైనవని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రజలకు ఇబ్బందులు, కొన్ని కంపెనీలకు లాభం చేకూర్చే ఈ సవరణలను విరమించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు 2022తో విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి ప్రజల ఇబ్బందులు తీరకపోగా, మరింత పెరుగుతాయని ట్విట్టర్‌లో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.





## సియోల్‌ను ముంచెత్తిన కుంభవృష్టి

### 80ఏళ్లలో లేని గరిష్ట వర్షపాతం నమోదు

**సియోల్,ఆగస్టు 9:** దక్షిణకొరియా రాజధాని సియోల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. సోమవారం రాత్రి ఇక్కడ కుంభవృష్టి కురియడంతో లోతట్టుప్రాంతాలన్నీ నీటిలోమునిగిపోయాయి. ఈ వరదల్లో ఇప్పటివరకూ ఎనిమిది మంది మృతిచెందగా 14 మంది గాయపడ్డారు. ముందురోజురాత్రినుంచి నగరంలోని వివిధ ప్రాంతాల్లోట్రాఫిక్‌నిలిచిపోయింది. చాలాచోట్ల రోడ్లపై కార్లు నీటిలో మునిగిపోయాయి. కొన్నిప్రాంతాల్లో గడచిన 80 ఏళ్లలో ఎన్నడూ లేనంత వర్షపాతం నమోదయినట్లు స్థానిక వాతావరణశాఖ పేర్కొంది. మరికొన్ని రోజులపాటు వర్షపాతం కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. కొన్ని వీధుల్లో భారీగా నీరుచేరుతుండటంతో సహాయక చర్యలు కూడా చేపట్టలేనిపరిస్థితి నెలకొంది. ఒప్రాంతంలో వరదనీటిలో చిక్కుకున్న ఇంట్లో ఉన్న ముగ్గురిని రక్షించడం సిబ్బందికి సాధ్యం కాలేదు. నేటి ఉదయం ఈ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని అధ్యక్షుడు యూన్ సందర్శించారు.

## ఎన్‌డిఎతో మైత్రికి బీటలు - ఐదే ఐదు కారణాలు చెపుతున్న జెడియు

**పాట్నా, ఆగస్టు 9:** బుజ్జగింపులకోసం బిజెపి అగ్రనాయకత్వంనుంచి ఎన్నిఫోన్లుచేసిన నితీష్‌కుమార్ అసలు స్పందించలేదు. పైగా సోనియా గాంధీకి ఫోన్‌చేసి పరిస్థితులను పూసగుచ్చినట్లు వివరించారు. వెనువెంటనే బిజెపికి గుడ్‌బై చెప్పడం ప్రభుత్వం ఏర్పాటుపై ఆర్జేడీ కాంగ్రెస్‌లతో చర్చలు జరపడం చకచకా జరిగిపోయాయి. సిఎం పదవికి నితీష్‌కుమార్ రాజ్‌భవన్‌కువెళ్లి రాజీనామా చేయడం క్షణాల్లో జరిగిపోయాయి. అన్నింటికంటే ఆవెనువెంటనే మాజీ సిఎం రబ్రీదేవి నివాసానికి వెళ్లి విపక్షనేత తేజస్వియాదవ్‌ను కలిసి చర్చలుజరపడం తిరిగి 164 మంది సభ్యుల మద్దతు తమకు ఉన్నదని చెప్పి తేజస్వితో కలిసి గవర్నర్ ఫగుచౌహాన్‌ను కలిసి లేఖ ఇవ్వడం కూడా బీహార్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలనే చెప్పవచ్చు. ఇలా నితీష్‌కుమార్ తన ఏళ్లతరబడి ఉన్న ఎన్‌డిఎ మైత్రికి గుడ్‌బై చెప్పడం వెనుక పెద్దకారణాలే ఉన్నాయి. జనతాదళ్‌యునైటెడ్ మాజీ అధ్యక్షుడు కేంద్ర తాజా మాజీ మంత్రి ఆర్సీపిసింగ్ వనివారం రాత్రి పార్టీకి రాజీనామాచేయడం బిజెపి జెడియుబంధంలో బీటలకు బీజం వేసింది. ఆయనను కేంద్ర మంత్రిగా బిజెపి ఏకపక్షంగా ఎంపికచేసింది. ఆయన అమిత్‌షాకు దగ్గరవుతున్నట్లు గుర్తించిన నితీస్ ఈసారి రాజ్యసభ సభ్యత్వాన్ని పునరుద్ధరించలేదు. లోక్‌జనశక్తి మాదిరిగా ఆర్సీపిసింగ్‌ద్వారా జెడియును చీల్చేందుకు బిజెపని కుట్రపన్నుతున్నట్లు నితీష్ అనుమానించారు. జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్‌సైతం ఇదే ధృవీకరించారు. మరోసారి కేంద్రంలో చేరబోమని ప్రకటించేసారు. కేంద్ర కేబినెట్‌లో జెడియుకి సరైన స్థాయి కల్పించాలని నితీష్ ఏనాటినుంచో బిజెపిని డిమాండ్‌చేస్తూ ఇద్దరు మంత్రులను ఇవ్వాలని చెపుతున్నారు. 2019 నుంచి జెడియునుంచి ఒక్కరే కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ఇరుపార్టీలకు చెరో 16 మంది ఎంపిలున్నారు. బీహార్‌బిజెపికి ఇచ్చినట్లే తమకూ మంత్రిపదవులు ఇవ్వాలని జెడియుకోరుతూ వచ్చింది. ఈ డిమాండ్‌ను బిజెపి గుర్తించలేదు. ఉన్న 40 స్థానాల్లో బిజెపి జెడియు చెరొక 16 సీట్లు పంచుకున్నాయి. బిజెపి కోటాలో బీహార్ అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్న విజయ్‌కుమార్‌సిన్హా అంటే నితీష్‌కు నచ్చదు. సభలోపల బయటా వీరిద్దరి మధ్య విభేదాలున్నాయి. అసెంబ్లీ నిబంధనలను ప్రభుత్వ పక్షమే అతిక్రమిస్తోందని స్పీకర్ 2022 మార్చిలో తప్పు పట్టడాన్ని నితీష్ తీవ్రంగా విమర్శించారు. ఇక కొవిడ్ నిబంధనలు అతిక్రమించారని బిజెపి కార్యకర్తలను అరెస్టు చేయడంపై విజయ్‌కుమార్ ఘాటుగా స్పందించారు. నితీష్ సర్కారును బాహాటంగానే విమర్శించడం చర్చకు దారి తీసింది. ఇక కేంద్ర రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్రం ప్రతిపాదనను జెడియు ముందు నుంచి వ్యతిరేకిస్తోంది. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదని జెడియు వెల్లడించింది. ఇదొక్కటే కాకుండా



అగ్నిపథ్ స్కీంని కూడా జెడియు వ్యతిరేకించింది. ఈ పథకానికి వ్యతిరేకంగా బీహార్‌లోపెద్ద ఎత్తున ఆందోలనలు జరిగినా సిఎం నితీష్ అసలు నోరెత్తలేదు. కామన్ సివిల్‌కోడ్ విషయంలోనూ జెడియు వైఖరి బిజెపికి వ్యతిరేకంగా ఉంది. ఎమ్మడి ప్రభుత్వంలో బిజెపి కోటా మంత్రులపై నితీష్ పట్టు సాధించాలనిచూసారు.

## ప్రపంచ దేశాల్లో 59.04 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 64.39 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. గడచిన 24 గంటల్లో 4.41 లక్షలకేసులు నమోదయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,750 మందికి కరోనాసోకితే వారిలో 826 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 59.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.39 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 56.22 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.74 కోట్లకుపైగా నమోదుకాగా 18.84 లక్షలమంది చనిపోయారు. మరో 9156 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 66.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.16 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 15.09 లక్షల మరణాలు సంభవించాయి. రికవరీలు 10.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.18 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.44 కోట్లమందికికరోనాసోకి 14.52 లక్షల మంది చనిపోయారు. మరో 13,011 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.



## బిసి కులగణన చేపట్టకపోతే బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదు

### జంతర్‌మంతర్ వద్ద బిసి సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మెజారిటీ ఉన్నామో మాలెక్కలు తేల్చాలని దేశంలోని డెబ్బై కోట్ల మంది బిసిలు అడుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వ పెద్దలు మాత్రం కేంద్ర క్యాబినెట్‌లో బిసిలకు 27మందికి అవకాశం కల్పించామని లెక్కలు చెబుతున్నారని కుల గణన చేపట్టకపోతే బిజెపి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ, ఏపీ,ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన వందలాదిమంది బిసిలు "మహాధర్నా" నిర్వహించారు. ఈధర్నాకు బిసి సంక్షేమసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ యాదవ్, తెలంగాణ యువజన అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ అధ్యక్షత వహించారు. దీనికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఏపి అధ్యక్షులు కేశనశంకర్‌రావు, మాజీ ఓబిసి పార్లమెంట్ ఫోరం అధ్యక్షులు వి.హనుమంతరావు హాజరయ్యారు. ఈసందర్భంగా విహెచ్ మాట్లాడుతూ బిసి ప్రధాని నరేంద్రమోడీ బిసి డిమాండ్లు పరిష్కరించాలని ఉన్నప్పటికీ ఆర్ఎస్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిసిలు పార్టీలకు అతీతంగా ఉద్యమం ఉధృతం చేస్తేనే కేంద్రానికి సెగ తగులుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కేశన శంకర్‌రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు లక్షకోట్లు కేటాయింపు, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు సాధించే వరకు తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. మహాధర్నా అనంతరం వందలాది మంది బిసి ఉద్యమకారులు పార్లమెంట్ ముట్టడికి ర్యాలీగా బయలుదేరగా ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లపై ఎక్కి కేంద్రానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## అబయన్స్‌లో ఇంటర్ విద్య ఎడి సస్పెన్షన్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఇంటర్ విద్య కమిషనరేట్‌లో అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ)గా పనిచేస్తున్న పిఎం ప్రసన్న లతను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఇంటర్ విద్య కమిషనర్ సోమవారం జారీ చేసిన ఉత్తర్వులను నిలుపుదల చేస్తున్నట్టు విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు నిలుపుదల చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ ఉత్తర్వులను అబయన్స్‌లో పెడుతున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నిర్లక్ష్యంలో కూరగాయల సాగు

### ఇతర రాష్ట్రాల మీదే ఆధారం

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కూరగాయల పెంపకం పట్ల తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోంది. రాష్ట్ర వినియోగానికి సరిపడా కూరగాయల సాగును ప్రోత్సహించాల్సిన ఉద్యాన శాఖ పట్టించుకోకపోవడంతో ఇతర రాష్ట్రాల మీదే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా అవసరాలకు గాను దాదాపు 3.10 లక్షల ఎకరాల్లో కూరగాయల సాగు చేయాల్సి ఉన్నట్లు అధికారులే అంచనా వేస్తున్నారు. తద్వారా ప్రతి ఏటా రాష్ట్ర అవసరాలకు సరిపడా 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి చేయడానికి వీలుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతి రోజూ 8 వేల టన్నుల కూరగాయాల వినియోగం జరుగుతోంది. అయితే రాష్ట్రం మొత్తం మీద 1.75 లక్షల ఎకరాల్లోనే వివిధ రకాల కూరగాయలను పండిస్తున్నారు. అంటే ఇంకా 1.35 లక్షల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించాల్సి ఉంటుంది. ప్రస్తుత వానాకాలం సీజనులో ఇప్పటి వరకూ 20,650 ఎకరాల్లో కూరగాయల పంటలు సాగయ్యాయి. అదే గత ఏడాది వానాకాలం సీజనులో 74,963 ఎకరాలు, యాసంగి సీజనులో 98,100 ఎకరాల్లో వివిధ రకాల కూరగాయల పంటలు సాగు చేశారు. ఈ నేపథ్యంలో కూరగాయల కోసం ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయి. ప్రధానంగా మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్నాటక, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి టమాట, బంగాళ దుంపలు, వంకాయ, బీన్స్, క్యాలీఫ్లవర్, దొండకాయ, ఉల్లి, పచ్చిమిర్చి, క్యాబేజీ తదితర కూరగాయలను తెప్పించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉద్యాన శాఖ అధికారులు రాష్ట్రంలో అనువైన భూములు ఉండి, అందులో మంచిగా పండే అవకాశం ఉన్న కూరగాయలను సైతం సాగు చేయించేలా ప్రోత్సహించాల్సిన ఉద్యాన శాఖ అధికారులు నిద్ర మత్తులో జోగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## స్టేట్‌హోమ్ నుండి యువతి అదృశ్యం

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), ఆగస్టు 9, ప్రభాతవార్త:** యూసుఫ్‌గూడ స్టేట్‌హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న ఒక యువతి అదృశ్యమైంది. ఎస్సార్ నగర్ పోలీసుల వివరాల ప్రకారం చిన్నతనం నుంచి ఆశ్రయం పొందుతున్న యువతి (18) ఇక్కడి కాలేజ్ ఎట్ హోమ్‌లో ఉంటోంది. ఆవరణలోని ఆలయానికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగిరాలేదు. కాలేజ్ ఎట్ హోమ్ సూపరింటెండెంట్ కరుణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తున్న యువతి అదృశ్యమైన సంఘటన ఎస్సార్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. రంగారెడ్డి జిల్లా కిషన్ నగర్‌కు చెందిన ఓ యువతి (19) అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని జోయ్ ఆసుపత్రిలో మూడు నెలలుగా పనిచేస్తుంది. ఈ నెల 1న షాపింగ్‌కు వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన మొహర్రం ఊరేగింపు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలో ప్రతియేటా జరిగే మొహర్రం ఊరేగింపు ఈ ఏడాది కూడా భారీ పోలీసు పహారా మధ్య ప్రశాంతంగా జరిగింది. షియా వర్గం ముస్లింలు త్యాగానికి, విషాదానికి చిహ్నంగా మొహర్రం నిర్వహించడం తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన ఊరేగింపు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సాఫీగా సాగింది. ముస్లింలోని షియా వర్గం వారు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ ఊరేగింపు పాతబస్తీలోని డబీర్‌పురా ప్రాంతంలో గల బీబీకా అలావా నుంచి మొదలై మీర్ ఆలం మండి, చార్మినార్ మీదుగా సాగి చివరగా చాదర్‌ఘాట్ వరకు సాగింది. తమ మతాన్ని ఆచరిస్తూ రక్తాన్ని చిందించే ఈ వర్గం ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని తమ ఒంటిపై గాయాలు చేసుకుని రక్తం చిందించారు. ఈ సందర్భంగా వారంతా చిన్నా పెద్ద తేడా లేకుండా భక్తి గీతాలు ఆలపించారు. కర్బలా మైదానంలో అలనాడు ధర్మ పరిరక్షణ కోసం తమ వర్గం వారు ప్రాణాలు అర్పించిన త్యాగ ఘటనలను స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా షియా వర్గ ముస్లింలు విషాదానికి చిహ్నంగా మొహర్రం ఊరేగింపును నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కాగా మొహర్రం ఊరేగింపు కోసం పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. చారిత్రాత్మక చార్మినార్ వద్ద పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్‌తో పాటు అదనపు పోలీసు కమిషనర్లు దేవేంద్ర సింగ్ చౌహాన్ (శాంతి భద్రతలు)తో పాటు దక్షిణ మండల డిసిపి సాయి చైతన్య సహా ఇతర అధికారులు మొహర్రం ఊరేగింపు బందోబస్తును దగ్గరుండి పర్యవేక్షించారు. అంతకు ముందు కమిషనర్ ఆనంద్ దట్టీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# కెసిఆర్ అసత్యాలను ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరు

- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- దేవరకద్ర నియోజకవర్గంలో మోటర్‌సైకిల్ ర్యాలీ

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ అబద్ధపు మాటలను ప్రస్తుతం ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. మహ బూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో మంగళవారం బిజెపి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మోటర్‌సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజా గోస- బిజెపి భరోస కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ పర్యటన జరిపారు. దేవరకద్ర మండలం గూర కొండ గ్రామం నుండి బిజెపి రాష్ట్ర నాయ కుడు డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి అధ్వర్యంలో ప్రారంభమైన ఈటల రాజేందర్ సుడిగాలి పర్యటన నాగారం, అడవి అజిలాపూర్, గద గూడెం, లక్ష్మీపల్లి, బస్వాయపల్లి, జీన్గరాల, డోకూర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈటల రాజేందర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఈటల రాజేందర్ ప్రసంగించారు. కొంతమందిపై కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే జైళ్లపాలు కూడ చేస్తున్నారన్నారు. ఇలాంటి పిచ్చి వేశాలు మానుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురుకాక తప్పదన్నారు.



మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గద్దెగూడెంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**లక్ష రూపాయల రుణమాఫీ హామీ ఏమైంది..?**

రైతులకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ ఏమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రశ్నించారు. దాదాపు మూడున్నర యేళ్లవుతున్న దానిని ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ఇచ్చిన ఏ హామిని కూడ ప్రభుత్వం నేరవేర్చడం లేదన్నారు. గతంలో వివిధ పెన్షన్లు నెలనెలకు పడేవన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. బిజేపి తెలంగాణలో పాదయాత్ర చేపట్టిన తరువాత ఇక తప్పించుకోలేమన్న, అబద్దాలతో ముందుకు వెళ్లలేమన్న భావనతో ప్రభుత్వం ఈ నెల 15లోపు దాదాపు 10లక్షల మందికి అన్నిరకాల పెన్షన్లు రాబోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి ఏవిధంగా మారిందంటే అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకించే విదంగా మారిందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. కాని వాటన్నిటిని విస్మరించారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప ఏమాత్రం చేతల ప్రభుత్వం కాదన్నారు. బిజెపితోనే దేశంలో సుస్థిరపాలన సాధ్యమవుతుందన్నారు. ప్రజలు ఆశిర్వదిస్తే వచ్చే ఎన్నికల్లో ఎగిరే జెండా తప్పకుండా బిజెపి జెండా అవుతుందన్నారు. రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వచ్చే సమయం అసన్నమైందన్నారు.

# దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీనే

### కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలిచ్చి వారి ఆకాంక్షలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీయేనని ఆ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ అన్నారు. మంగళవారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా కోఠి బస్టాండ్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్, అబుల్ కలాం ఆజాద్ వంటి ఎంతో మంది నేతలు పోరాడి బ్రిటీష్ దొరలను పారద్రోలారని చెప్పారు. ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నేటి తరం నాయకులు కృషి చేస్తేనే దేశం అభివృద్ధి చెంది ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయన్నారు.

**కాంగ్రెస్‌లో యువజన విభాగం కీలకపాత్ర : శివసేనారెడ్డి**

కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం కీలక పాత్ర పోషిస్తుందని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి అన్నారు. మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా కి బోల్ అనే కార్యక్రమం ద్వారా అధికార ప్రతినిధులుగా ఉన్న వారికి అవకాశం కల్పిస్తామన్నారు. తెలంగాణలో అత్యధికంగా అధికార ప్రతినిధులు ఉన్నారనీ, మన రాష్ట్ర ఇంచార్జిలుగా ముగ్గురు ఉన్నారని తెలిపారు.

# బోడుప్పల్‌లో ఎమ్మెల్యే స్టిక్కర్ వాడుతున్నా పట్టించుకోని అధికారులు!



బోడుప్పల్‌లో ఎమ్మెల్యే సిక్కర్ వేసిన వాహనం

**బోడుప్పల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిల కార్లకు మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన ఎమ్మెల్యే స్టిక్కర్ ఉండటంతో వివాదంగా మారిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో నేను పడేసినస్టిక్కర్ వారు వాడుకుంటే తనకు సంబంధంలేదని అన్నారు. పైవివాదం అలా ఉండగా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ 1వ డివిజన్‌కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్ వాహనానికి కూడా (టిఎస్ 08 ఎఫ్‌వి 1116) మంత్రి మల్లారెడ్డికి సంబం ధించిన స్టిక్కర్ ఉండటంస్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ స్టిక్కర్ మంత్రి మల్లారెడ్డి ఇచ్చారా లేక జిరాక్స్ కాపీ అతికించారా అనేది తేలాల్సి ఉంది. ఎమ్మెల్యే స్టిక్కర్లు వారి వాహనాలకు మాత్రమే వాడాలని కఠినమైన నిబంధనలు ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదు. కొన్ని రోజుల క్రితం నగరంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ పెట్టి తనికీలు చేసినప్పటికీ అటు ఎమ్మెల్యేలలోను, ఇటు వాటిని ఉపయోగించే వారిలోను మార్పు రాకపోవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా స్టిక్కర్లు వాడుతున్న వారిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు. గడువు ఉన్న స్టిక్కర్లను కొందరు వాడుతుండగా గడువు తీరిన స్టిక్కర్లను మరి కొందరు వాడుతున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన ఒక కార్పోరేటర్ గడువు తీరిన స్టిక్కర్‌ను వాడు తున్నారు. ఇలాంటి స్టిక్కర్లను అధికారులు ఎందుకు గుర్తించడంలేదని చర్చ జరుగుతుంది.

**సైరన్ వాహనాల సంగతేమిటి?**

బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లలో అనేక మంది తమ వాహనాలకు సైరన్ వాడుతున్నారు. పైలట్ వాహనాలకు, అంబులెన్సులకు మాత్రమే వాడవలసిన సైరన్లను ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా ఉపయోగిస్తున్నారు. సైరన్లను సంబంధిత అధికారుల సమక్షంలోనే వాడుతున్నా పట్టించుకోవడంలేదు. పలు ఫార్చునర్, ఇన్నోవా వాహనాలతోపాటు కొన్ని బ్రెజా వంటి వాహనాలవారు సైతం సైరన్లను ఉపయోగిస్తున్నారు. సైరన్ వాడటం ఫ్యాషన్‌గా మారింది.

# నేటితో ముగియనున్న టెన్త్, ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి(బుధవారం)తో ఇంటర్మీడియట్, 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియనున్నాయి. ఎస్ఎస్‌సీ పరీక్షలకు 55,662 మది దరఖాస్తు చేసుకున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ప్రకటించారు. టెన్త్ విద్యార్థుల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారంతోనే ప్రధాన పరీక్షలు ముగియగా.. గత మూడు రెండు రోజులుగా ఓఎస్ఎస్ పరీక్షలు జరుగుతున్నాయి. నేటితో పరీక్షలు ముగియనున్నాయి. వారం రోజుల్లో మూల్యాంకనం ప్రారంభం కానుంది.

**ఇంటర్ పరీక్షలు పూర్తి**

రాష్ట్రంలో మే నెలలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం ఆగస్టు 1 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా.. నేటితో ముగియనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 3.55 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 855 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేటితో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియనున్నాయి. 13 నుంచి మూల్యాంకనం ప్రారంభం కానుంది. 3 విడతల్లో మూల్యాంకనం కొనసాగనుంది.

## రూ.వెయ్యి కోట్ల అప్పు సేకరణ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో బాండ్లను వేలం వేయడం ద్వారా వెయ్యి కోట్ల రూపాయల మేర అప్పు సమకూర్చుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమక్షంలో ఈ అప్పు చేసింది. ఈ వేలం వేయడంతో ఈ అప్పు సమకూరింది. ఈ అప్పును 15 ఏళ్ల కాలానికి 7.95 శాతం వార్షిక వడ్డీతో తీసుకుంది. ఈ దీంతో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకూ తీసుకున్న అప్పు 15,500 కోట్ల రూపాయలకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 50 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## నకిలీ విత్తన కేసుల్లో 75 లైసెన్స్‌లు రద్దు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో నకిలీ, నాసి రకం విత్తనాలకు సంబంధించి 75 లైసెన్స్‌లు రద్దు చేశారు. గత ఐదేళ్లల్లో ఏడాదికి సగటున 10 వేల చొప్పున 50 వేల కేసులను నమోదు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా కలిగి ఉంది. ఇందులో భాగంగా 48 వేల కేసులు నమోదు చేశారు. వీటిలో నాణ్యత లేని విత్తనాలకు సంబంధించి 1,250 కేసులు పెట్టారు. ఈ ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన దాడుల్లో 350 కోట్ల రూపాయల విలువైన విత్తనాలను పట్టుకున్నారు. అయితే వీటిలో సీజ్ చేసిన విత్తనాల విలువ కేవలం 75 కోట్ల రూపాయలు మాత్రమే కావడం విశేషం. అలాగే వెయ్యి మందిని అరెస్ట్ చేయగా, వీరిలో 750 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.



75 కిలోమీటర్ల పాదయాత్ర ప్రారంభిస్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి

## ఆరూర్ గ్రామం నుండి 75 కిలోమీటర్ల పాదయాత్ర

### ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సదాశివపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలంలోని ఆరూర్ గ్రామం నుండి 75 కిలోమీటర్ల పాదయాత్ర ప్రారంభించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కుమార్తె జయరెడ్డి, మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను తరిమికొట్టి 75సంవత్సరాలు పూర్తయిందని, అహింస మార్గంలో మహాత్మాగాంధీ స్వాతంత్ర పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారన్నారు. స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి పిలుపు మేరకు 75మందితో 75కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ, నెహ్రు, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్, అంబెద్కర్, సర్దార్ వల్లభాయ్‌పటేల్ మరెందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితమే మనకు వచ్చిన స్వాతంత్రం అన్నారు. ముఖ్యంగా మహాత్మాగాంధీ అహింస మార్గంలో రక్తం చిందకుండా, ప్రాణాలు పోకుండా స్వాతంత్ర ఉధ్యమం చేసి బ్రిటిష్ వాళ్ళను దేశం నుండి తరిమికొట్టారు. దేశంలో ఒక స్వయం పరిపాలన సాగాలి, ఓటు హక్కు ద్వారా అది సాధ్యమని తీసుకువచ్చిన మహా వ్యక్తి గాంధీ అని కొనియాడారు. స్వాతంత్ర ఉధ్యమంలో గాంధీ, నెహ్రులు 15సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపారని, ఇందిరగాంధీ అనేక మంది మహానుభావులు సైతం అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక గాంధీ గ్రామ స్వరాజ్యం రావాలని కోరుకున్నారన్నారు. ఈ రోజు దేశంలో టెక్నాలజీ వచ్చింది అంటే అది రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ వల్లేనన్నారు. మహాత్మాగాంధీ అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఆజాదీ కా గౌరవ్ పాదయాత్రలు

### అన్ని జిల్లాల్లో పాల్గొన్న ముఖ్య నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఎఐసిసి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా ఆజాదీ కా గౌరవ్ పాదయాత్రలు ప్రారంభించారు. క్విట్ ఇండియా దినోత్సవం నుంచి స్వాతంత్ర్య దినోత్సవం వరకు కాంగ్రెస్ నేతలు ఈ పాదయాత్రలు కొనసాగించనున్నారు. ఈ పాదయాత్రలలో భాగంగా ఖమ్మం జిల్లాలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కరీంనగర్ జిల్లాలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఆలంపూర్‌లో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, గద్వాల్ జిల్లాలో మాజీ ఎంపి మల్లు రవి, నిర్మల్ జిల్లాలో ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డితో పాటు జిల్లాలలో ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిందని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్య తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ నవభారత నిర్మాణం చేసి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను జాతికి అంకితం చేస్తే ప్రస్తుత ప్రధాని మోదీ వాటిని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని దేశ ప్రజల్లో రగిలించడమే తమ ఆజాదీ కా గౌరవ్ పాదయాత్ర లక్ష్యమని పేర్కొన్నారు.



ప్రజాప్రస్థానం పాదయాత్ర కొడంగల్ సభలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

- ప్రజాసమస్యలపై పోరాడేందుకుకే పాదయాత్ర
- ప్రజాప్రస్థాన పాదయాత్రలో వైఎస్ షర్మిల

**కొడంగల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన అన్ని వర్గాలకు మోసం జరుగుతున్న దని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వైఎస్ఆర్‌టిపి అద్యక్షురాలు వైఎస్.షర్మిల అన్నారు.ప్రజాప్రస్థాన పాద యాత్రను ఆమె మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నుంచి ప్రారంభించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతు కేసీఆర్ పాలనపై విరుచుకుపడ్డారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 4లక్షల కోట్ల అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. గోల్కొండ సిపాయి గోడ కడితే కోడిగుడ్డు తగిలి గోడ కూలిందన్న చందంగా కేసీఆర్ సిపాయి మెగా కృష్ణారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు కడితే మూడేళ్ళలో మునిగి పోయిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఎన్ని బహుబలి మోటర్లు పెడితే ఏం లాభమన్నారు.కనీసం ప్రొటెక్షన్ వాల్ కూడా సరిగ్గా కట్టలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోతే కనీసం చర్యలు లేవన్నా ఆమె అన్ని ప్రాజెక్టులు మెగా కంపెనీకే ఇస్తున్నారని ఆరోపించారు.మెగా క్రిష్ణారెడ్డి కేసీఆర్ మనిషని కమీషన్‌ల కోసమే దోస్త్ మెగాకి కేసీఆర్ అన్ని ప్రాజెక్టులు ఇస్తున్నారని బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి అయ్యిందని ఎద్దేవా చేశారు. ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతుంటే ప్రతిపక్షాలు ప్రశ్నించడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి జంప్ అవుతూన్నరని, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ వ్యభిచారం చేస్తుండగా బీజేపీ ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు.విభజన హామీలు ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు.వైఎస్ఆర్ కేవలం 5 ఏళ్ళు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్నా ఏ ముఖ్యమంత్రీ చేయని అద్భుత పథకాలు అమలు చేసి చూపించారన్నారు. రుణమాఫీ అమలు,రైతుకు అండగా నిలిచారని గుర్తు చేశారు.అలాగే పేదింటి ఆడబిడ్డల ఉచిత చదవులకు ఫీజు రీయంబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అమలు చేసి చూపించారన్నారు.46లక్షల మంది పేద వాళ్ళకు పక్కా ఇళ్ళు కట్టించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు.కానీ ప్రస్తుత సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీ మోసమేనన్నారు.డబుల్‌బెడ్ రూం,రుణమాఫీ,3 ఎకరాల భూమి,పోడు పట్టాలు,ఉచిత ఎరువులు,57 ఏళ్ళకే పెన్షనులు అంటూ ప్రజలను కేసీఆర్ మోసం చేయడమే తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదన్నారు.పాలమూరు వలసల జిల్లా కావడంతో వైఎస్ ఈ జిల్లాను సస్యశ్యామలం చేయాలనుకొని జలయజ్ఞన ద్వారా నెట్టంపాడు,కల్వకుర్తి,భీమా,కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు పునాదువేసి 90 శాతం పనులు చేస్తే మిగిలిన 10 శాతం పనులు 8ఏళ్లలో సీఎం కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. కేసీఆర్‌కు పాలమూరు జిల్లాపై ప్రేమలేదని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును వైఎస్ఆర్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టని జూరాల నుంచి నీళ్లు తెచ్చి ఎత్తిపోయాలని వైఎస్ఆర్ చూశారని,అలాంటి ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో వేల కోట్ల కమీషన్‌లు దిగమింగుతూ 2 టీఎంసీలున్న ప్రాజెక్టును ఒక టీఎంసీకి తగ్గించి 35వేల కోట్ల ప్రాజెక్టు వ్యయాన్ని 55వేల కోట్లకు పెంచారని ఆరోపించారు.కమీషన్‌లు తిన్నా ప్రాజెక్టు పనులు నేటికి ఒక్క అడుతు ముందుకు పడడం లేదని లేదన్నారు.కొడంగల్ ప్రజలు చాలా తెలివైన వారని ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌ను ఓడించారని,మొహం చెల్లని మొఖాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి అధ్యక్షుడిని చేశారని ఎద్దేవా చేశారు.ఇంట గెలిచి రచ్చ గెలువాలని,కొడంగల్‌లో మొఖం చెల్లని రేవంత్‌రెడ్డి మొఖం రాష్ట్రం మొత్తం చెల్లుతుందా అని ప్రశ్నించారు.ఒక దొంగ పోయాడు అనుకుంటే..ఇంకో దొంగ చేతిలోకి వచ్చిందని,ఇప్పుడున్న కొడంగల్ దొంగ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అక్రమ సంపదన,,ల్యాండ్ సెటిల్‌మెంట్స్‌లకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకే వైఎస్ఆర్ బిడ్డగా పాదయాత్ర చేపట్టినట్లు చెప్పుకొచ్చారు.కాగా వైఎస్ షర్మిల పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మద్దతు తెలుపుతు సభలో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది.సమావేశంలో వైఎస్‌టీపీ జిల్లా అధ్యక్షులు తమ్మళి బాల్‌రాజ్‌తో పాటు ఆ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టీఎంసి) | ప్రస్తుత నిల్వ (టీఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 121.57 | 78,056 | 1,25,000 |
| నారాయణపూర్ | 37.64 | 34.82 | 1,35,000 | 1,42,648 |
| ఉజ్జయిని | 117.24 | 110.29 | 7,000 | 535 |
| జూరాల | 9.66 | 8.80 | 58,000 | 73,409 |
| తుంగభద్ర | 105.86 | 101.77 | 1,38,029 | 1,59,221 |
| శ్రీశైలం | 215.81 | 214.36 | 1,89,967 | 2,02,812 |
| నాగార్జునసాగర్ | 312.05 | 272.45 | 1,83,563 | 31,507 |
| మూసీ | 4.46 | 2.87 | 7,798 | 6,805 |
| పులిచింతల | 45.77 | 40.68 | 40,757 | 36,965 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 97.78 | 17,380 | 5,987 |
| సింగూరు | 29.91 | 28.20 | 6,301 | 3,235 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 8,800 | 8,800 |
| శ్రీరామసాగర్ | 90.31 | 77.38 | 43,150 | 30,186 |
| మధ్యమానేరు | 27.50 | 20.28 | 11,148 | 13,021 |
| దిగువ మానేరు | 24.07 | 21.15 | 21,277 | 21,277 |
| కడెం | 7.60 | 4.24 | 11,736 | 1,900 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.87 | 1,37,454 | 1,18.871 |

# ఘనంగా ఆదివాసీ దినోత్సవం



**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగానలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌తో పాటు, వివిధ జిల్లాల్లో మంగళవారం ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను పలు పార్టీల నేతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీం విగ్రహానికి పూల మాలు వేసి ఘనంగా నివాళులర్పిచారు. అనంతరం ప్రదర్శించిన గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఔహైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య భవన్‌లో ఆదివాసీ దినోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి చేస్తున్న వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా తాండూరులో పెద్ద ఎత్తున దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివాసీలు, ఆదివాసీల సాంప్రదాయ డప్పు వాయిద్యాలతో ఎంపిడిఒ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చి ఐబీ కేంద్రంలో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకొన్నారు.

అనంతరం ఆదివాసీ జజెండాను ఎగురవేశారు. ఇక్కడ జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ నేతలు పలువురు పాల్గొన్నారు. ఇదే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా ఉత్సవాలను జరిపారు. అలాగే ములుగు జిల్లా ఏటూరునాగారంలో అధికారులు, గిరిజనులు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ వద్దకు ర్యాలీ బయలుదేరి వచ్చారు. అధికారులు డప్పులు వాయించడం విశేషం. తాడ్వాయి మండలంలో ఆదివాసీ నేతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా పోరాటాలతోనే ఆదివాసీల హక్కులను సాధించుకున్నట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు తెలిపారు.

## పరస్పర దూషణలతో రెడ్ల పరువును బజారుకీడ్చవద్దు: కరుణాకర్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి ప్రజా ప్రతినిధులు పరస్పరంగా బహిరంగంగా దూషించుకుంటూ రెడ్డి సామాజిక వర్గాన్ని సమాజం అసహ్యించుకునేలా ప్రవర్తించడం తగడని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి చెప్పారు. ఇటీవల టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మునుగోడు శాసన సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి తమ రాజకీయ ప్రాభల్యం కోసం సభ్య సమాజంలో రెడ్ల పరువును బజారున పడేసే విధంగా దూషించుకోవడం తగదన్నారు. ఇతర సామాజిక వర్గాలకు అదర్శంగా నిలబడాల్సిన రెడ్డి సామాజిక వర్గం నాయకులు ప్రజలను అసహ్యించుకునేలా దూసించుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలోని 88 జనరల్ స్థానాలలో 40 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని శాసన సభ్యులుగా గెలిపించారనే విషయాన్ని రెడ్డి ప్రజా ప్రతినిదులు మరిచిపోకూడదని, ప్రజా సంక్షేమానికి రాజకీయ పోరాటం చేయాలి కాని పదవుల కోసం ప్రాకులాడుతూ వ్యక్తిగత దూషణకు దిగడం సమంజసం కాదన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో మూడో రోజుకు చేరిన మహాధర్నా

### వర్గీకరణ రాజకీయ బూటకం: చెన్నయ్య ఆరోపణ

**హైదరాబాద్ (సైఫా బాద్), ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటి చేపట్టిన మహా ధర్నా కార్యక్రమం మంగళ వారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ ధర్నాలో పార్లమెంట్ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములునాయక్ తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ 2008లో అనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఉషా మెహ్రా కమిషన్ సైతం రాష్ట్రంఓ మాదిగలు వారి జనాభాకు మించిన ప్రయోజనాలు పొందాయని, వర్గీకరణ అనేది ఓటు బ్యాంకు కుట్ర అని పేర్కొందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అంటరానితనం, ఎలాంటి వివక్షలైన ఎదుర్కొని ఇతర కులాలతో సమానంగా జీవించాలని ఆనాడు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ రిజర్వేషన్‌లు కల్పిస్తే రిజర్వేషన్‌లు ఎత్తివేయడానికి రాజకీయ పార్టీలు మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టాయని ఆయన ధ్వజమెత్తారు.రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు మాట్లాడుతూ మాల మాదిగలు కొట్టాడుకొకుండా కుర్చోని సమస్యను పరిష్కారించుకోవాలని సూచించారు.

## నాకు ఉగ్రవాదుల నుంచి ముప్పు ఉంది: రాజాసింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు 9:** బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ఉగ్రవాదుల నుంచి ముప్పు ఉందని అన్నారు. ఈ రోజు కాకపోతే రేపైనా తనను ఉగ్రవాదులు చంపుతారని చెప్పారు. ఇక,గతంలో తనకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు వచ్చినట్లుగా రాజాసింగ్ పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి విధితమే. ఇక,ఈ ఏడాది జూన్‌లో కూడా రాజాసింగ్ తనకు వచ్చిన బెదిరింపు కాల్స్‌పై మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

తెలియని ఫోన్ నెంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, ఈ విషయంపై తదుపరి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇదిలా ఉంటే, ప్రధాని నరేంద్రమోడీ హార్‌ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా గోషామహల్ నియోజకవర్గంలో 80,000 పైగా జాతీయ జెండాలను పంపిణీ చేయనున్నట్లుగా రాజాసింగ్ చెప్పారు. మేము జెండాతో ప్రతి ఇంటికి చేరుకుంటామని, అజాదికా అమృత మహోత్సవ్‌లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు వారి నివాసంలో జెండా ఎగుర వేయమని వారిని అభ్యర్థిస్తాం' అని రాజాసింగ్ ట్వీట్ చేశారు.

## బిసి గురుకుల డిగ్రీ కాలేజీల్లో ఈ యేడాది అడ్మిషన్లు జరిగేనా?

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. అందులో భాగంగా నియోజక వర్గానికి ఒక బీసీ గురుకుల స్కూల్‌ను ప్రారంభిం చారు. రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నిక కాగానే ప్రతి నియోజకవర్గానికి రెండో బీసీ గురుకుల స్కూల్‌ను మంజూరు చేశారు. ఈ ఏడాది రాష్ట్రంలో 15 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలకు అనుమతి ఇచ్చారు. ఇప్పటికే ఒక బీసీ బాలికల గురుకుల కాలేజీ ఉండటంతో కొత్తగా మంజూరు చేసిన 15తో కలిపి వాటి సంఖ్య 16కి చేరింది. అయితే కొత్తగా ఏర్పాటు చేయనున్న డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను బీసీ సంక్షేమ శాఖ గాని, బీసీ గురుకుల సొసైటీ గానీ ఇప్పటి వరకు జారీ చేయలేదు. దీంతో ఈ ఏడాది కొత్తగా ప్రారంభించనున్న 15 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు జరుగుతాయా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 ద్వారా చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి మొదటి విడత సీట్ల కేటాయింపును కూడా ఈ నెల 6న చేశారు. మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసి కాలేజీలో చేరడానికి ఈ నెల 17తో గడువు ముగియనుంది. అలాగే దోస్త్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 7 నుంచి రెండో విడతలో అవకాశం కల్పించారు. 22 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. కానీ దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలకు అనుమతి ఇవ్వలేదు.

దీంతో కొత్తగా ప్రారంభించినున్న బీసీ గురుకులాల్లో అడ్మిషన్లను ఎలా తీసుకుంటారనేది ఇప్పటి వరకు బీసీ సంక్షేమ శాఖ గానీ,

> **ఇప్పటివరకు మార్గదర్శకాలను జారీచేయని బిసి సంక్షేమ శాఖ, బిసి గురుకుల సొసైటీ**
>
> **17తో దోస్త్ మొదటి విడత సీట్ల భర్తీ పూర్తి**

బీసీ గురుకుల సొసైటీ గానీ స్పష్టం చేయలేదు. బీసీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేయబోయే డిగ్రీ కాలేజీల్లోని కోర్సులను సైతం వైవిద్యంగా తీర్చిదిద్దాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తెలంగాణ ఉన్నత విద్యా మండలి సహకారం అందించాలని సూచించారు. సాధారణంగా డిగ్రీ కాలేజీల్లో అందించే 6 కోర్సుల్లో మూడు కొత్త కోర్సులను ప్రవేశ పెట్టాలని .. ఇండిస్ట్రీ అవసరాల మేరకు వాటితో అనుసంధానం అయ్యే కోర్సులను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్, డాటాసైన్స్, క్లౌడ్ టెక్నాలజీ, సాప్, న్యూట్రిషన్ అండ్ ఫుడ్ టెక్నాలజీ, ఫ్యాషన్ టెక్నాలజీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ, బీబీఏ, బీకాం కంప్యూటర్స్, ఎంపీసీఎస్, ఎంఎస్‌సీఎస్ వంటి కోర్సులను కాలేజీల వారీగా అందజేయాలని గత జులై నెల 6న జరిగిన సమీక్ష సమూవేశంలో మంత్రి అధికారులతో జరిపిన సమీక్షలో ఆదేశించారు.

కానీ సమీక్ష జరిగి నెల దాటినప్పటికీ ఇప్పటి వరకు డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను గానీ, డిగ్రీ కాలేజీల్లో అమలు చేయాల్సిన కోర్సులపైనా గానీ ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు. కొత్త డిగ్రీ కాలేజీల్లో అమలు చేయాల్సిన కోర్సులకు సంబంధించిన వివరాలను బీసీ సంక్షేమ శాఖ నుంచి గానీ, బీసీ గురుకుల సొసైటీ నుంచి గానీ తెలంగాణ ఉన్నత విద్యా మండలికి ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిపాదనలు రాలేదని ఉన్నత విద్యా మండలి అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఏర్పాటు కానున్న 15 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపడతారా? లేకపోతే ఆయా 15 కాలేజీల్లో 3600 సీట్ల కోసం ప్రత్యేకంగా ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారా? లేకపోతే ఈ ఏడాది కొత్తగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో నేరుగా అడ్మిషన్లు తీసుకుంటారా? అనేది స్పష్టం చేయలేదు. బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రాసెస్‌పై వెంటనే స్పష్టత ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## గెస్టులెక్చరర్ల జాబితాను రెండు రోజుల్లో ప్రభుత్వానికి పంపకుంటే ఇంటర్ కమిషనరేట్ ముట్టడిస్తాం

### ● తెలంగాణ గెస్టు లెక్చరర్ల అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వజూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్టు లెక్చరర్ల వివరాలను రెండు రోజుల్లో విద్యా శాఖ కార్యదర్శికి పంపించాలని లేకపోతే ఇంటర్ కమిషనరేట్‌ను ముట్టడిస్తామని తెలంగాణ గవర్నమెంట్ జూనియర్ కాలేజెస్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్-2152 డిమాండ్ చేసింది. ఇంటర్ కమిషనరేట్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత 8 నుంచి 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల రెన్యువల్ విషయంలో శాపంగా మారుతుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్ 15 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభమై కాలేజీల్లో పనిచేస్తున్న అన్ని విభాగాల లెక్చరర్లు అధికారికంగా కొనసాగుతున్నప్పటికీ గెస్ట్ లెక్చరర్ల విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీసుకోలేదన్నారు. ఈ విద్యా సంవత్సరంలో గెస్ట్ లెక్చరర్లను తీసుకునే విషయంలో అనుమతి కోరుతూ మే 30, 2022న ఇంటర్ కమిషనర్ విద్యా శాఖ కార్యదర్శికి పంపగా.. వారు ఆమోదించి ఫైనాన్స్ శాఖకు వారు కూడా అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు వివరాలను ప్రభుత్వానికి పంపలేదని అన్నారు.

గత ఏడాది గెస్ట్ లెక్చరర్లను యధావిధిగా కొనసాగించిన ప్రకారమే ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, ఉన్నతాధికారులు సానుకూలంగా ఉండగా.. కేవలం గెస్ట్ లెక్చరర్ల వివరాలను పంపకుండా దాదాపు 2000 మంది గెస్ట్ లెక్చరర్లను 2 నెలలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. జూన్ 15 నఉంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జూనియర్ కాలేజీలకు గెస్ట్ లెక్చరర్లు వెళుతూ అడ్మిషన్ల నమోదు చేయడమే కాకుండా, సెకండియర్ విద్యార్థులకు తరగతులను సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. వెంటనే 2 రోజుల్లో గెస్ట్ లెక్చరర్ల వివరాలను ప్రభుత్వానికి పంపించాలని లేకపోతే ఇంటర్ కమిషనరేట్ ముట్టడి చేపడతామని వారు స్పష్టం చేశారు.

## ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఆదివాసీల సంక్షేమానికి ఒరగబెట్టిందేమీ లేదు

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ ఎనిమిదేళ్ల పాలనలో ఆదివాసీ, గిరిజనుల సంక్షేమానికి ఒరగబెట్టింది ఏమీ లేదని టీ పీసీసీ చీఫ్ ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివాసీలను, గిరిజనులకు ఉద్ధరిస్తామంటూ ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ చేసిన వాగ్దానాలను నిస్సిగ్గుగా తుంగలో తొక్కారని పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆదివాసీలు, గిరిజనులు అడవి ఒడిలో విచ్చుకున్న గడ్డిపూల వంటి వారీన, చుట్టు, పుట్టల్లో తిరుగుతూ కొండ గుండెల్లో పెరిగే వీరికి జీవనాధారం అడవులే అని చెప్పారు. ఈ నేపథ్యంలో వారి జీవన ప్రమాణాలను పెంపొందించాల్సింది పోయి అడవుల నుంచి వెళ్లగొట్టడానికి తమ తెలివి తేటలను ఉపయోగిస్తుండటం విచారకరమని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినా, ఆదివాసి, గిరిజనుల జీవితాల్లో మార్పు రాకపోవడం బాధాకరమనీ, అధికారంలోకి వస్తే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామనీ, 3 ఎకరాల భూమి ఇస్తామని సీఎం కేసీఆర్ అనేక మార్లు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన మాటలు నమ్మి గిరిజనులు టీఆర్ఎస్ పార్టీకి వోటు వేసి గెలిపించారనీ, కానీ, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు మాత్రం నెరవేర్చలేదని విమర్శించారు. 2018 ఎన్నికల్లో పోడు భూములు సమస్యను పరిష్కరిస్తామని వారికి ఆయా భూములపై హక్కులు కల్పిస్తామని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు అన్ని ప్రచార సభలలో కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు.

## వాయుగుండంగా మారిన అల్పపీడనం ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు 9:** సోమవారం ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మంగళవారం బలపడి వాయుగుండగా మారి ఒడిస్సా తీర ప్రాంతంలో భువనేశ్వర్‌కు ఉత్తర ఆగ్నేయ దిశలో 70 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది బుధవారం నాటికి బలహీన పడి అల్పపీడనంగా మారి చత్తీస్‌గఢ్ పరిసరాల్లో కేంద్రీకృతమయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవానాల ద్రోణి ఇప్పుడు సముద్రమట్టం వద్ద నలియా అహ్మదాబాద్ ఇండోర్ రాయగడ్ మీదుగా కోస్తా ఒరిస్సా వద్ద ఉన్న వాయుగుండం వరకు వ్యాపించి ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. తూర్పు పశ్చిమ షేర్ వద్ద మంగళవారం సుమారుగా 25 డిగ్రీల ఉత్తర ఆకాంక్షం మీదుగా ఉత్తర ద్వీపకల్ప వైపు 3.1 నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి ముసురు కురుస్తోంది. ఈ నేపథ్యంలో పలు చోట్ల ట్రాఫిక్ జాం కావడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో 48 మిల్లీమీటర్లు,సిద్దిపేటలో 28,రాజన్న సిరిసిల్లలో 28,రంగారెడ్డిలో 9,హైదరాబాద్‌లో 08, మేడ్చల్ మల్కాజిగిరిలో 06 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని వాతావరణ శాఖ తెలిపింది. ఇలా ఉండగా,

### భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాద్రి కొత్తగూడెంలో గోదావరి నదికి మళ్లీ వరద పోటెత్తింది. ఈ క్రమంలో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతున్నది.దీంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. భద్రాచలం వద్ద ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 43.50 అడుగులుగా ఉంది. గోదావరిలో ప్రస్తుతం 9.55 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. గత నెలలో భద్రాచలం వద్ద గోదావరికి రికార్డు స్థాయిలో వరద పోటెత్తిన విషయం తెలిసిందే. 70 అడుగుల మేర ప్రవహించింది గోదావరి. 48 అడుగులకు వరద చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. 53 అడుగులు దాటితే అధికారులు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసి,రెడ్ అలెర్ట్ ప్రకటించనున్నారు.

## సంక్షేమ పథకాలను తాయిలాలు అనడం పేదలను అవమానించడమే

### కేంద్రం, బిజెపి తీరుపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు 9:** దేశ జనాభాలో ఎక్కువ మంది పేదలేనని,కేంద్రంగానీ, రాష్ట్రాలుగానీ ఏ ప్రభుత్వమైనా సరే వారి సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తాయని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ,సిఎం కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత అన్నారు. పేదల కోసం అమలు చేసే సంక్షేమ పథకాలను ఉచితాలు,తాయిలాలు అంటూ కేంద్రం,బిజెపి ప్రచారం చేయడం సరికాదని, పేదలను అవమానించడమేనని మండిపడ్డారు. పేదలకు ప్రయోజనం కలిగించే సంక్షేమ పథకాలను తాయిలాలు అంటున్న కేంద్ర ప్రభుత్వం... బ్యాంకులను దోచుకున్న కార్పొరేట్ల రుణాలను మాఫీ చేయడం ఏమిటని, దానిని ఏమనాలని కవిత ప్రశ్నించారు. పేదల ఆరోగ్యం,వారి పిల్లలకు విద్య కోసం,వ్యవసాయం కోసం అమలు చేస్తున్న పథకాలు తాయిలాలు కాదని స్పష్టం చేశారు. ఇలాంటి మాటలు మాట్లాడుతూ పేదలకు అవమానించడం మానుకోవాలని బిజెపి నేతలకు సూచించారు. పేదలకు ఉచిత విద్య, ఆరోగ్యం అందించే పథకాలకు వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కవిత ఆరోపించారు.

## సెప్టెంబర్ 7 నుంచి భారత్ జోడో యాత్ర

### 12 రాష్ట్రాల్లో 150 కిమీ యాత్ర

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన 80 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కన్యాకుమారినుంచి కాశ్మీర్ వరకూ భారత్‌జోడో యాత్రను ప్రారంబిస్తోంది. అక్టోబరు రెండునుంచి కాకుండా వచ్చే సెప్టెంబరు ఏడోతేదీ నుంచే ఈ యాత్రను ప్రారంభించాలని నిర్ణయించింది. 80 ఏళ్లక్రితం ఈరోజు భారత జాతీయ కాంగ్రెస్ మహాత్మా



గాంధీ నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిందని, ఐదేళ్ల తర్వాత దేశానికి స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు ఇపుడు భారత జాతీయ కాంగ్రెస్‌పార్టీ తన భారత్‌జోడో యాత్రను కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ నిర్వహిస్తుందని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ వెల్లడించారు. ఈ పాదయాత్ర 12 రాష్ట్రాల్లో 3500 కిలోమీటర్లు కవర్‌చేస్తుందని, రెండు కేంద్రపాలితప్రాంతాలమీదుగాకూడా వెళుతుందని, 150 రోజుల్లో పూర్తి అవుతుందని ఆయన చెప్పారు. రాహుల్‌గాంధీతోసహా అందరు కాంగ్రెస్ నాయకులు ఈ యాత్రలో పాల్గొంటారన్నారు. జాతీయస్థాయిలో జరిగే ఈ పాదయాత్రలో భయపీడిత రాజకీయాలను వ్యతిరేకించేవారు, నిరుద్యోగం, జీవనభృతి ధ్వంసం, అసమానతలు పెంచిన పాలకులకు వ్యతిరేకంగా పాల్గొనదలిచారో అందరూ పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్‌పై రమేష్ ఈసందర్భంగా విమర్శల దాడికి దిగారు.

మహాత్మాగాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో ఆర్ఎస్ఎస్‌పాత్రను స్పష్టంచేయాలని కోరారు. క్విట్ ఇండియా ఉద్యమంలో బిజెపి తమనేతగా చెపుతున్న శ్యామాప్రసాద్‌ముఖర్జీ పాల్గొనలేదని, గాంధీ, నెహ్రూ,పటేల్ ఆజాద్, ప్రసాద్, పంత్ అనేకమంది ఈ ఉద్యమంలో జైలుకువెళ్లారన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఈ ఉద్యమంలోనే అరుణా అసిఫాలీ జాతీయ పతాకాన్ని చేతబూనితే లక్షలాది మంది వెంటనడిచారని, వారందరిని బ్రిటిష్‌సైనికులు దారుణంగా కొట్టి జైళ్లపాలుచేసారన్నారు. ఆమెచూపించిన తెగువ ధైర్యసాహసాలే నేడు మహాత్మా నిర్వహించిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని స్మరించుకుంటున్నామని అన్నారు. భారత స్వాతంత్ర్యంకోసం త్యాగాలుచేసిన అమరుల సేవలను విస్మరించకూడదన్న లక్ష్యంతోనే ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చౌటుప్పల్‌లో ముగిసిన మహాసంగ్రామ పాదయాత్ర

**చౌటుప్పల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ నేతృత్వంలో చేపట్టిన మూడో విడత ప్రజా సగ్రామ యాత్ర మంగళశారం ఆరో రోజు పాదయాత్ర చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి ఉదయం ప్రారంభమైంది. అక్కడి నుంచి సాగిన పాదయాత్ర తాళ్లసింగారం, లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, సైదబాద, తుంబావి, గుండ్లబావి, రెడ్డిబావి గ్రామాల మీదుగా మంగళవారం రాత్రికి చిట్యాల మండలం గుంప్రాంపల్లికి చేరుకుంది. ఉదయం ఎస్.ఎం.రెడ్డి గార్డెన్స్‌లో నుంచి ప్రారంభమైన బండి సంజయ్ పాదయాత్ర జాతీయ జెండాలను చేతబట్టుకుని ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మోడీ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రకారం కల్పిస్తూ సాగింది.




జాతీయ జెండాను పట్టుకుని పాదయాత్ర చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తదితరులు

లింగోజిగూడెంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలు, యువత, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అంంరెడ్డిగూడెంకు చేరుకుంది. అక్కడ భరత మాత, గాంధీజీల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బిజెపిజాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణ పాల్గొని ప్రసంగించారు. అనంతరం భోజన విరామం చేశారు.

సాయంత్రం తిరిగి ప్రారంభమైన పాదయాత్ర గ్రామంలో పర్యటిస్తూ పంతంగికి చేరుకుంది. అక్కడ బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లాడారు. అక్కడి నుంచి సైదాబాద, గుండ్లబావి, రెడ్డిబావి గ్రామాల మీదుగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుంప్రాంపల్లికి చేరుకుంది. అక్కడ రాత్రి బస చేసి అక్కడి నుంచి బుధవారం ఉదయం తిరిగి పాదయత్ర కొనసాగనుంది. ఈ పాదయాత్రలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణరెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ నాయకులు కడగంచి రమేష్, దోనూరి వీరారెడ్డి, రామనగోని శంకర్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, బండమీది మల్లేశం, జిల్లా నాయకులు దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బాతరాజు సత్యం, మునగాల తిరుపతిరెడ్డి, రిక్కల సుధార్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, దిండు భాస్కర్, మర్రి మహేందర్‌రెడ్డి, వెంకటేశం, కాసుల వెంకటేశం, పోలోజు భస్కర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ్య, భిక్షమాచారి తదితరులున్నారు.

# షూటింగ్ కంప్లీట్




కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్రేజీ కాంబినేషన్‌లోవస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ఘోస్ట్.. మునుపెన్నడూ చూడని పాత్రలో పవర్‌ఫుల్ ఇంటర్‌పోల్ ఆఫీసర్ విక్రమ్‌గా ఈచిత్రంలో నాగార్జున కన్పించబోతున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఈచిత్రం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది.. తాజాగా ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఒక స్పెషల్ వీడియో ద్వారా ఈచిత్రానికి సంబం ధించిన షూటింగ్ పూర్తయిన్నట్టు యూనిట్ తెలిపింది. ఈ వీడియోలో నాగార్జున గన్‌ఫైరింగ్ చేస్తూ కన్పించటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. దీంతోపాటు నాగార్జున, సోనాల్‌చౌహాన్ ఒక పెద్ద జీప్ వద్ద ఇంటర్‌పోల్ అధకారులుగా కన్పిస్తున్న పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. యాక్షన్, థ్రిల్లర్ సినిమాలకు సంగీతం అందించటంలో స్పెషలిస్ట్ మార్క్ కె.రాబిన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిపోయేలా ఉంది.. భారీఅంచనాల మధ్య ఈచిత్రం దసరా కానుకంగా అక్టోబర్ 5న థియేటర్లలో విడుదల కానుంది.. నారాయణ్‌దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కూర్ రామ్మోహన్‌రావు, శరత్ మరార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..

# నా నమ్మకమే నిజమైంది: నందమూరి కళ్యాణ్‌రామ్

నందమూరి కళ్యాణ్‌రామ్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం బింబిసార.. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై వశిష్ట్ దర్శకత్వంలో హరికృష్ణ ఈచిత్రాన్ని నిర్మించారు ఆగస్టు 5న ఈచిత్రం విడుదలైన బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. ఈసందర్భంగా సోమవారం యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరో నందమూరి కల్యాణ్‌రామ్, దర్శకుడు వశిష్ట్,సినిమాటోగ్రాఫర్ చోటాకె నాయుడు, ఈస్ట్‌గోదావరి డిస్ట్రిబ్యూటర్ శివరామ్, వెస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్ ఎల్‌విఆర్, నెల్లూరు డిస్ట్రిబ్యూటర్ హరి, గుంటూరు డిస్ట్రిబ్యూటర్ ఎఎంఆర్, బేబి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా కళ్యాణ్‌రామ్ మాట్లాడారు..2020 మార్చిలో ఈసినిమాను స్టార్ట్‌చేశామని, కొన్ని రోజులకి పాండమిక్ కారణంగా లాక్‌డౌన్ చేశారన్నారు. అది ఏకంగా మూడున్నర నెలలపాటు కొనసాగిందన్నారు. దీంతో తెలియని టెన్షన్ మొదలైందని, తర్వాత మళ్లీ షూటింగ్ స్టార్ట్‌చేశామన్నారు. మళ్లీ సెకండ్ వేవ్ అన్నారు.. మళ్లీ లాక్‌డౌన్ అయ్యిందనాన్రు. తానైతే నెర్వస్‌గా ఫీలయ్యానని అన్నారు. నాకైతే కొత్త జోనర్ .. విజు వల్స్ మీద దృష్టి పెట్టి చేసి పెద్ద సినిమా చేస్తున్నాం ఏమవు తుందో అనే టెన్షన్‌లో ఉన్నామన్నారు. లక్కీగా అన్నీ ఓపెన్ అయ్యాయని, సినిమాపూర్తయిందన్నారు. ఎంతో నమ్మకంతో సినిమాను పూర్తిచేశామని, కానీ కొంత మంది మాట్లాడే మాటలు వింటే భయ మేసిందన్నారు. అయితే మంచి కంటెంట్ సినిమాను తీసి ప్రేక్షకులముందు పెడితే వాళ్ల బ్రహ్మరథం పడతారని నమ్మాను



అన్నారు.. అదే నిజమైందన్నారు. ట్రైలర్ నుంచి ప్రేక్షకులు మాకు ఇచ్చిన స్పందన చాలా బాగుందన్నారు. మా నందమూరి వీరాభిమానులకు థాంక్స్ అన్నారు. కీరవాణిగారు బ్యాగ్రౌండ్ స్కోర్‌తో సినిమాకు ప్రాణం పోశారన్నారు. సినిమాను చూసి డిస్ట్రిబ్యూట్ చేసిన మా దిల్‌రాజుగారికి, శిరీష్‌గారికి అలాగే మా డిస్ట్రిబ్యూటర్స్‌కు థాంక్స్ అన్నారు.. నేను చేసే ప్రతి సినిమాలో ఏదో ఒక కొత్తదనముంటూనే ప్రేక్షకులందరికీ నచ్చేలా ప్రయత్నిస్తానని అన్నారు. ఆదరించిన ప్రేక్షకులకు చేతులెత్తి సమస్కరిస్తున్నా అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వశిష్ట్, దిల్‌రాజు, సినిమా టోగ్రాఫర్ చోటా కె.నాయుడు తదితరులు మాట్లాడారు.

# ‘తీన్‌మార్ ఖాన్’ ట్రైలర్

ఆది సాయికుమార్ హీరోగా పాయల్ రాజ్‌పుత్ హీరోయిన్‌గా తీన్‌మార్‌ఖాన్ అనేచిత్రం రాబోతోంది.. విజన్ సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 3గా ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి ఈసినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. నాటకం వంటి విభిన్న కథాంశంతో కూడుకున్న చిత్రాన్ని తెరకెక్కించి ప్రేక్షకులను అలరించిన దర్శకుడు కళ్యాణ్ జి.గోగణ దర్శకత్వంలో



ఈమూవీ రూపొందింది. ఈచిత్రం ఆగస్టు 19న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లు మంచి స్పందనను రాబట్టాయి.. ఈ నేపథ్యంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఈట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.. ఇలాంటి అందమైన అమ్మాయిలు అంత అందంగా డాన్స్ చేస్తుంటే ఎంత ఖర్చు పెడితే వస్తాయి. చెప్పండి ఇలాంటి విజువల్స్.. ఆది సాయికుమార్ చెప్పిన డైలాగ్, హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్‌తో రొమాంటిక్ సీన్స్ ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి.. సాయికార్తీక్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు.. ఈచిత్రంలో స్టూడెంట్, రౌడీ, పోలీస్‌గా మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రల్లో ఆది సాయికుమార్ నటించటం విశేషం.. సునీల్, అనూప్ సింగ్ ఠాకూర్,, కబీర్ సింగ్, పూర్ణ తదితరులు నటిస్తున్నారు.

# ‘నచ్చింది గర్ల్ ఫ్రెండూ’ లిరికల్ సాంగ్

యువ హీరో ఉదయ్‌శకర్ నటిస్తున్న కొత్తసినిమా ‘నచ్చింది గర్ల్‌ఫ్రెండూ’ జెన్నీ హీరోయిన్‌గా నటిస్తోంది.. మధునందన్ మరో కీలకపాత్ర పోషిస్తున్నారు.. కమర్షియల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని దర్శకుడు గరు పవన్ తెరకెక్కిస్తున్నారు.. శ్రీరామ్ ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లూరి ఆర్ సౌజన్య సమర్పణలో.. అల్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు.. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఈచిత్రం నుంచి దోస్త్ అంటే నువ్వేరా.. అనే లిరికల్ సాంగ్‌ను నిజజీవితంలో మంచి మిత్రులు అయిన టాలెంటెడ్ హీరోలు నారా రోహిత్, శ్రీవిష్ణు కలిసి విడుదల శారు.. పాట చాలా బాగుం



దన్నారు. రోహిత్, శ్రీవిష్ణు యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. ఈపాటను గిప్టన్ ఎలియాస్ స్వర కల్పనలో మున్నా ఎస్డీ సాహిత్యాన్ని అందించగా, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు.. ఈపాటలో టాలీవుడ్ రియల్ ఫ్రెండ్స్ ప్రభాస్, గోపీచంద్, పవన్‌కల్యాణ్, త్రివిక్రమ్, ఎన్టీఆర్ రామ్‌చరణ్, మహేష్ బాబు వంశీపైడిపల్లి ఇలాంటి వారిని చూపిస్తూ స్నేహం గొప్పతనం తెలిపారు.. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈసినిమా త్వరలో విడుదల కాబోతోంది.. కార్యక్రమంలో రాహుల్ సిప్లిగంజ్ తదితరులు ప్రసంగించారు.

# గొప్ప ఆనందాన్ని ఇచ్చింది

స్టార్‌హీరో దుల్కర్ సల్మాన్, మృణాళ్‌ఠాకూర్, రష్మిక మందన్న నటించిన చిత్రం సీతారామం.. ఈనెల 5న విడుదలై అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి హిట్‌టాక్‌ను సొంతం చేసుకుంది.. ఈచిత్రంలో అఫ్రీన్‌గా రష్మిక మందన్న నటించింది.. ఈసందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడింది.. ఈ విశేషాలు..



**అఫ్రిన్ పాత్రకు మంచిస్పందన వస్తోంది. ఎలా ఫీలవుతున్నారు?**

సీతారామం విజయం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. టీం అంతా దాదాపు రెండేళ్లపాటు చాలా హార్డ్‌వర్క్‌చేసింది.. కష్టానికి తగ్గ ఫలితం , ప్రేక్షకులు క్లాసిక్ బ్లాక్‌బస్టర్ రూపంలో ఇచ్చారు. దర్శకుడు హను గారు అఫ్రిన్ పాత్రగురించి చెప్పినపుడు ఆ పాత్రలో గ్రేట్ ఆర్క్ ఉందని అన్నారు. నేనుకూడ దాన్ని బలంగా నమ్మాను. మా నమ్మకం నిజమైంది..

**కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నపుడు ప్రయోగాత్మక చిత్రాలు చేయటంలో రిస్క్ ఉంటుందా?**

ప్రయోగాత్మక చిత్రాలు చేయటం కూడ చాలా ముఖ్యం.. కంఫర్ట్‌జోన్‌లో ఉండటం బాగానే ఉంటుంది. అయితే ఒక నటిగా అన్ని డిఫరెంట్ పాత్రలు చేయాలని ఉంది.. ఇపుడు నా కంఫర్ట్ జోన్ దాటి కొన్ని సినిమాలు చేస్తున్నా.

**హను రాఘవపూడితోపనిచేయటం ఎలా అన్పించింది?**

హనుగారు గ్రేట్ ప్యాషన్ ఉన్న దర్శకుడు.. ఆయనకు మరిన్ని గొప్ప విజయాలు రావాలని కోరుకుంటున్నాను.. సినిమా కోసం చాలా కష్టపడతారాయన.. ఆయన పడ్డ కష్టానికి ఫలితం వచ్చింది.. చాలా ఆనందంగా ఉంది..

**డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

పీరియాడికల్ మూవీచేయాలని ఉంది.. అలాగే స్పోర్ట్స్, యాక్షన్ బయోపిక్, ఇలా డిఫరెంట్ మూవీస్ చేయాలని ఉంటుంది.. ఇపుడే మొదలుపెట్టాం కదా.. ఇంకా చాలా చేయాలి

**హిందీలో ఒక్క సినిమా విడుదల కాకముందే మూడు అవకాశాలు వచ్చాయి?**

హిందీలోనే కాదు.. తెలుగులోనూ ఇలా జరిగింది. ఛలో షూటింగ్‌లోనే ఉండగా గీతగోవిందం, దేవదాస్ చిత్రాల అవకాశాలు వచ్చాయి.. సరైన కథలు వస్తున్నపుడు అలా జరిగిపోయాయి.. అదృష్టంతోపాటు హార్డ్‌వర్క్‌ను నమ్ముతాను.

# ధ్రువ సర్జా ‘పుష్పరాజ్’ రిలీజ్ డేట్

ధ్రువ సర్జా , రచిత రామ్ హరిప్రియ జంటగా కన్నడలో రూపొందిన ‘పుష్పరాజ్ ది సోల్జర్’.. చిత్రాన్ని ఆర్ఎస్ ప్రొడక్షన్స్ ఆర్.శ్రీనివాస్ నిర్మాణ సారధ్యంలోగ్రీన్ మెట్రో మూవీస్, వాణి వెంకట్రామా సినిమాస్ పతాకంపై బొడ్డు అశోక్, కె.రవీంద్ర కళ్యాణ్‌లు సంయుక్తంగా



తెలుగులోకి అనువదిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకునన ఈచిత్రం ఆగస్టు 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసంరద్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆడియోను విడుదల చేశారు.. ప్రముఖ నిర్మాత రామ సత్యనారాయణ ప్రొడ్యూసర్ కౌనిసల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. కార్యక్రమలో మూవీ మాక్స్ అధినేత శ్రీనివాస్, దర్శకుడు సూర్యకిరణ్, ఆదిత్య, తిరుపతిరెడ్డి, పుష్పా అంకంబరావు, రేణుక , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత మాట్లాడుతూ, క్రేజీ అంకుల్స్ తర్వాత మేం తీసిన స్ట్రెయిట్ ఫిలిం గోల్డ్ మ్యానన 10 డేస్ షూటింగ్ బ్యాలెన్స్ ఉందన్నారు. మేం విడుదల చేస్తున్న ఈసినిమా విషయానికొస్తే.. ఈ క్రెడిట్ అంతా రవీంద్ర కళ్యాణ్‌కే చెందుతుందన్నారు. ఎందుకంటే తనే అన్నీదగ్గరుండి చూసుకున్నాడు అని అన్నారు. మూవీ మాక్స్ ద్వారా పుష్పరాజ్ సినిమాను విడుదల చేస్తున్నందుకు చాలా సంతోషంత ఉందన్నారు. తను రీసెంట్‌గా విడుదల చేసిన మయోన్‌సినిమా గొప్ప విజయం సాధించిందన్నారు.. తిరుపతిరెడ్డిగారి సినిమా తీన్‌మార్‌ఖాన్ కూడ బిగ్ హిట్ అవ్వాలని అన్నారు.. శ్రీహరినాకు క్లాస్‌మేట్ అని తనతో నేను ట్రావెల్ చేశానని అన్నారు. తను ఎక్కడున్నా మమ్మల్ని ఆశీర్వదిస్తాడని ఆశిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, సూర్యకిరణ్, మరో నిర్మాత రవీంద్ర కళ్యాణ్, ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ, నిర్మాత బొడ్డు ఆదిత్య తదితరులు మాట్లాడారు.

# ప్రేక్షకులకు ఫుల్‌మీల్స్

హీరో నితిన మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజకవర్గం పై భారీ అంచనాలు ఉన్నాయి. శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై సుధాకర్‌రెడ్డి , నికితా రెడ్డి ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు. .కృతిశెట్టి, కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రంలో అంజలి స్పెషల్ నంబర్ రారా రెడ్డి..లో సందడి చేస్తోంది. ఈచిత్రానికి ఎంఎస్ రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన చార్ట్‌బస్టర్ పాటలు, ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచాయి. ఆగస్టు 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగింది.. దర్శకుడు హను రాఘవపూడి , సురేంద్‌రెడ్డి , మెహర్ రమేషన, వక్కంతం వంశీ, మేర్లపాక గాంధీ అతిథులుగా పాల్గొన్నారు.. హీరో నితిన్ మాట్లాడుతూ, ఈ వేడుకకు విచ్చేసిన అతిథులకు, అభిమానులకు కృతజ్ఞతలు అని తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చి




20 ఏళ్లు అవుతుందని, ఈ ప్రయాణంలో ప్రేక్షకులు, ఫ్యాన్స్ సపోర్ట్‌లేకపోతే మీ ముందు బాలి ఉండేవాడిని కాదన్నారు. మీ ప్రేమకు కృతజ్ఞతలు అని అన్నారు.. మీ ప్రేమ ఎపుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.. ఈచిత్రం నా మనసుకు చాలా దగ్గరగా ఉన్న సినిమా అన్నారు. ఇందులో నటించిన సముద్రఖని, రాజేంద్రప్రసాద్, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్, అందరికీ కృతజ్ఞతలు అని అన్నారు. టోటల్‌గా అభిమానులు, ప్రేక్షకులకు ఫుల్‌మీల్స్ ఇంటి సినిమా అన్నారు. కేథరిన్‌తో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. కృతిశెట్టి చూడటానికి అమాయకంగా సాఫ్ట్‌గా ఉంటుందని, కానీ కృతిలో చాలా పరిణితి ఉందన్నారు. ఆమె చాలా దూరం ప్రయాణిం చాలని కోరుకుంటున్నానని అన్నారు.. దర్శకుడు శేఖర్ తనకు ఎప్పటి నుంచో ఫ్రెండ్ అని ఈసినిమా కోసం చాలా కష్టపడ్డాడని అన్నారు.. అనుభవం ఉన్న దర్శకుడిగా ఈచిత్రాన్ని తీర్చిదిద్దా రని అన్నారు.. ఈసినిమా విజయంపై చాలా నమ్మకంతో ఉన్నామని, ఆగస్టు 12న గట్టిగా కొట్టబోతున్నామని అన్నారు. ఆగస్టు 12న థియేటర్‌లో కలుద్దా అని అన్నారు.కార్యక్రమంలో కృతిశెట్టి, చిత్ర దర్శకుడు ఎంఎస్ రాజశేఖర్‌రెడ్డి, దర్శకుడు హను రాఘవపూడి, దర్శకుడు సురేం దర్‌రెడ్డి, దర్శకుడు మోహార్ రమేష్, దర్శకుడు వక్కంతం వంశీ, దర్శకుడు మేర్లపాక గాంధీ, సమద్రఖని, బ్రహ్మాజీ, కృష్ణకాంత్, కాసర్ల శ్యామ్, కృష్ణచైతన్య, సాహి సురేష్, విజయ్ మాస్టర్ పాల్గొన్నారు.

# సన్‌షైన్ ఓటిటి ప్లాట్‌ఫామ్ లోగో లాంచ్

మలేసియాలో ఎస్టాబ్లిష్‌డ్ అయిన సన్‌షైన్ ఓటిటి సంస్థను త్వరలో ఇండియాలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో టయ్యాప్ అవుతూ, ప్రారంభించబోతున్నారు. సన్ షైన్ సిఎండి బొల్లు నాగ శివప్రసాద్ చౌదరి ఈసందర్భంగా సోమవారం ఎఫ్ఎన్‌సిసిలో మీడియాతో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో టిఎఫ్‌సిసి చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడారు.. ఇప్పటికే మలేసియాలో ఎస్టాబ్లిష్ అయిన సన్‌షైన్ ఓటిటి సంస్థను ఇండియాలో మా టిఎఫ్‌సిసితో కలిసి ప్రసాద్ గారు త్వరలో ప్రారంభించబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఇండియాలో ఓటిటిల హవా నడుస్తోందన్నారు.. ఈ ఓటిటి ద్వారా తెలుగుతోపాటు అన్ని భాషల చిత్రాలు



రిలీజ్ చేయనున్నామని అన్నారు. అలాగే షార్ట్‌ఫిలింస్ , వెబ్‌సిరీస్ ప్రారంభించ బోతున్నం దుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీ అంతా స్తబ్దతతో ఉన్న విషయం తెలిసిందే..తాను గతంలో తెలుగు ఫిలిం చాంబర్‌లో ప్రొడ్యూసర్ సెక్టార్ ప్రెసిడెంట్‌గా , వైస్ ప్రెసిడెంట్‌గా , సెక్రటరీగా, తెలుగుఫిలిం ఛాంబర్ ఈసి మెంబర్‌గా అనేకసార్లు పనిచేసిన అనుభవంతో నిర్మాతల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రస్తుతం ఇపుడు జరుగుతున్న వాటితో ఏమాత్రం ఏకీభవించను అన్నారు. సినిమా నిర్మాత అనేవాడు తన సినిమాను ఎపుడు అమ్మాలో అనేది తనే నిర్ణయించకోవాలి తప్ప.. ఏ అసోసియేషనో, మరో సంస్థో చెప్పటం కరెక్ట్ కాదన్నారు. నిర్మాత డబ్బు ఎక్కడ వస్తే అక్కడే ఇచ్చుకునే అవకాశం ఉండాలన్నారు.. థియేటర్స్ ఇవ్వరు, ఓటిటిలో అమ్ముకునే అవకాశం ఇవ్వటమంటే ఎలా అన్నారు.. నిర్మాతకు తన సినిమాను తనే అమ్ముకునే స్వేచ్ఛ ఉండాలన్నారు. నిర్మాతలపై అసోసియేషన్ కండీషన్ పెట్టొద్దు అన్నారు. ఒకవేళ పెడితే రిలీజ్‌కు థియేటర్స్‌కూడ పర్సంటేజ్ విధానంలో ఇవ్వాలన్నారు. ఇదే మా టిఎఫ్‌సిసి డిమాండ్ అన్నారు. మా ఛాంబర్ ఎపుడూ నిర్మాతలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిఎఫ్‌సిసి వైస్ చైర్మన్ గురురాజ్, సన్‌షైన్ సిఎండి బొల్లు నాగశివప్రసాద్ మాట్లాడుతూ త్వరలో మా సంస్థను గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నామని అన్నారు.నిర్మాత తరుణి రెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఇతర భాషల్లోకూడ ‘మానవతా పరిమళం’ రిలీజ్‌కు సన్నాహాలు

ఈ సృష్టిలో మానవులందరూ ఒక్కటే , కులమత భేదాలకు అతీతమైన మన భారత దేశంలో ఐకమత్యం ప్రకాశిస్తున్న ఈ తరుణంలో తెలంగాణ సిఎం కెసిఆర్ ఆశలకు, ఆశయాలకు సీనియర్‌జర్నలిస్టు రాష్ట్రపతి జాతీయ అవార్డు గ్రహీత వాశిరాజుప్రకాశం స్వయంగా నిర్మించిన చిత్రం ‘మానవతా పరిమళం’ ఇటీవలనే నగరంలో విడుదలైన వెంటనే తెలుగు ప్రజలందరినీ ఆకర్షించి, ఈచిత్రాల అవసరాన్ని మళ్లీమళ్లీ తెలియజేశారు. బ్రాహ్మణులైనా, మహమ్మదీయులైనా, దళితులైనా అందరూ అన్నదమ్ముల్లా మెలగాలని, ఆత్మీయబంధాలు పెంపొందించుకోవాలని చక్కని నీతిబోధన చేసింది ఈ మానవతా పరిమళం.. ఈచిత్రం ఒక బ్రాహ్మణ, దళితకులాల ఐకమత్యానికి శ్రీకారం చుట్టింది.. ఒక బ్రాహ్మణ కుటుంబంలో చినన వయసు నుంచి పెరిగిన దళిత బాలుడు



అత్యంతప్రతిభావంతుడయి కాలక్రమేణా జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదగటం ఈచిత్రం కథాంశం.. ఆ తదనంతరం రెండు కుటుంబాల వారు ఒకే నీడన కలిసిపోవటం, అందరి హృదయాలను ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా వాశిరాజు ప్రకాశం మాట్లాడారు. ప్రేక్షకాదరణ పొందుతున్న మావవతా పరిమళం నిర్మాణంలో తనను ప్రోత్సహించి, ఆశీర్వదించిన తెలంగాణ సిఎం కేసిఆర్‌కు, మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ ఆలీ తదితరులకు కృతజ్ఞతలు అని తెలిపారు.. ఈచిత్రానికి లభిస్తున్న ఆదరణతో ఇతర భారతీయ భాషల్లోకి అనువదిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## మచ్చల్ని సహజంగా..

సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకొని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం..

- వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంతమవుతుంది.
- నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే



ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.
- దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగిస్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బుపోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.
- బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షియల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఒకవేళ ఈ చట్కాను రాత్రి పడుకునే ముందు పాటించినట్లయితే ఆ ప్రదేశాన్ని ఒక కాటన్ వస్త్రంతో చుట్టేస్తే సరిపోతుంది. ❑

# కామన్వెల్త్ గేమ్స్‌లో మన అమ్మాయిలు..

దేశం స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు చేసుకుంటోన్న వేళ ఆంగ్లేయుల గడ్డపైన త్రివర్ణ పతాకాన్ని రెపరెలాండించారు మన క్రీడామణులు. కామన్వెల్త్ గేమ్స్‌లో వీళ్లు సాధించిన ప్రతి పతకం వెనకా పట్టుదల, శ్రమతోపాటు ఓ స్ఫూర్తిగాథ దాగుంది. తమ కలల్ని నిజం చేసుకోవడంలో పేదరికం, గాయాలు, వయసు, సాంకేతిక అంశాలు.. ప్రతి అడ్డంకినీ దాటిమరీ విజయబావుటా ఎగరేశారు.



మహిళల 48 కిలోల బాక్సింగ్ అనగానే గుర్తొచ్చేది మేరీకోమే. ఈసారి ఆమె స్థానంలో అడుగుపెట్టి నీతూ ఘంఘాస్. ఎలాగైనా స్వర్ణం సంపాదించాలనుకుంది. సాధించి ఆ పతకాన్ని తండ్రికి అంకితం చేసింది. నీతూ తండ్రి హరియాణా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి. కూతుర్ని ప్రపంచ ఛాంపియన్‌గా చూడాలనేది ఆయన కోరిక. ఆమెను తీర్చిదిద్దే క్రమంలో తమ వెన్నంటే ఉండాలని ఏకంగా మూడేళ్లుగా జీతంలేని సెలవులో ఉన్నారాయన. నీతూకి ఈ విజయం ఏమంత సామాన్యంగా దక్కలేదు. నాలుగు నెలల కిందట జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం అందించి తండ్రి కలను నిజం చేయాలనుకుంది. కానీ క్వార్టర్ ఫైనల్ చేరేసరికి జ్వరం వచ్చింది. అయినా బరిలోకి దిగి గట్టిపోటీనిచ్చింది. నిజానికి నీతూ 52 కిలోల విభాగంలో పోటీపడేది. ఈ మధ్యనే 48 కిలోల విభాగంలోకి మారింది 'సెమీస్‌లో అడుగుపెట్టినప్పటికే నాకు పతకం ఖాయమని తెలుసు. అయితే, నాన్న కష్టానికి ప్రతిఫలంగా కాంస్యం, రజతం సరిపోవు. స్వర్ణమే అందుకోవాలనుకున్నా. ఈ పోటీ కోసం నోరుకట్టుకుని బరువు తగ్గా. ఆ త్యాగం, కష్టం ఫలించాయి' అని చెప్పే 21 ఏళ్ల నీతూ.. మేరీ కోమ్ పోటీల వీడియోలు ఊస్తూ పాఠాలు నేర్చుకుంటోంది.

**స్వర్ణం తేలేదు.. క్షమించమ్మా!** ఢిల్లీ పోలీసు విభాగంలో ఎస్సైగా పనిచేస్తోన్న అమృతకు ఫోన్ వచ్చింది. అవతల ఏడుస్తోన్న గొంతు 'క్షమించమ్మా స్వర్ణం తేలేకపోతున్నా' అంది. ఆ ఫోన్ చేసింది తన కుమార్తె జూడో క్రీడాకారిణి తూలిక మాన్. 'నువ్వు ఏ పతకం సాధించినా అది స్వర్ణమే' అని బదులిచ్చింది తల్లి. వీరి కథ తెలిస్తే ఎవరైనా ఆ మాటల్లో వాస్తవాన్ని గ్రహిస్తారు. భర్త వేధింపులు భరించలేక మూడేళ్ల తూలికను తీసుకుని హరియాణా నుంచి



ఢిల్లీ వచ్చేసింది అమృత. ఆపైన పోలీసు ఉద్యోగం సంపాదించింది. తన తండ్రి గురించి తూలిక ఎప్పుడు అడిగినా అతను చనిపోయాడని తప్పించి మరో మాట చెప్పేది కాదు. నిజంగానే అతను 2005లోనే చనిపోయాడు. కానీ అంతకు ముందే తూలికని స్కూల్లో చేర్చినప్పుడు రికార్డుల్లో తన తండ్రి పేరు కాకుండా ఏదో తోచిన పేరు రాయమని చెప్పింది. ఎందుకంటే వారి జీవితాల్లోంచి అతణ్ని పూర్తిగా తేసేయాలని, స్వీయ రక్షణకు ఉపయోగపడుతుందని నాలుగేళ్లప్పట్నుంచీ తూలికకు జూడో నేర్పింది. దాన్నే కెరీర్‌గా మలుచుకుందామె. 23 ఏళ్ల తూలిక బర్మింగ్ హోమ్‌లో 78 కిలోల విభాగంలో పోటీ పడింది. కానీ అదివరకు ఆమె 100 కిలోలకుపైన విభాగాల్లో పోటీ పడేది. ఒలింపిక్ కమిటీ వాటిని తీసేయడంతో ఆటలో కొనసాగడానికి ఏడాదిలోనే ఏకంగా 30 కిలోల బరువు తగ్గింది.



**రైతుబిడ్డ కాంస్యం తెచ్చింది....** పంజాబ్‌కు చెందిన ఆ రైతుకి చిన్న ఇల్లు తప్ప సెంటు భూమి కూడా లేదు. పశుపోషణే వారి జీవనాధారం. ఓ యంత్రం సాయంతో గడ్డిని ముక్కలు కోసి పశువులకు వేసే బాధ్యత అతని కూతురు హర్జీందర్ కౌర్‌ది. ఆ పని చేస్తూనే కబడ్డీ ప్రాక్టీసు చేసేదామె. ఓసారి పంజాబ్ యూనివర్సిటీలో నిర్వహించిన కబడ్డీ శిక్షణ శిబిరానికి హాజరంది. గడ్డి కోసే యంత్రాన్ని బలంగా చేత్తో కొడుతుండాలి. దానివల్ల ఈమె భుజాలు దృఢంగా తయారయ్యాయి. శిబిరంలో ఓ కోచ్ హర్జీందర్‌ని పరిశీలించి వెయిట్‌లిఫ్టింగ్ వైపు మళ్లించాడు. అదే ఆమె జీవితాన్ని మార్చేసింది. కామన్వెల్త్‌లో కాంస్యం అందుకునేలా చేసింది. పట్టుదల, ప్రోత్సాహం ఉండాలే కానీ ఆటలకు పేదరికం ఆటంకం కాదని నిరూపించిన హర్జీందర్‌కు పంజాబ్ ప్రభుత్వం రూ.40 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. రెజ్లర్ పూజా



గెహ్లోత్ కామన్వెల్త్‌కి వెళ్తోందనీ, పతకం తెస్తుందనీ చాలామందికి తెలీనే తెలీదు. కానీ తాను మాత్రం స్వర్ణం గెలిచి పోడియం దగ్గర జాతీయగీతం ఆలపించాలనుకుంది. తీరా కాంస్యం దగ్గర ఆగిపోయేసరికి కన్నీరుమున్నీరై.. 'నా దేశ ప్రజలందరినీ క్షమించమని అడుగుతున్నా' అంటూ ఆమె మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో కనిపించింది. దాని ప్రధాని మోదీ స్పందిస్తూ.. 'పూజా నీ పతకంతో సంబరాలు చేసుకోవాలి. ఏడవాల్సిన పని అస్సలే లేదు. నీ ప్రయాణమే మాకు ప్రేరణ, నీ ప్రతి విజయమూ మాకు సంతోషమే. నీకు అద్భుతమైన భవిష్యత్తు' ఉంది అంటూ ట్విటర్‌లో చెప్పారు.

ఇక ' ఈ వయసులో ఆటలా' అనుకునేవాళ్లు మన లాన్‌బౌల్స్ జట్టు గురించి తెలుసుకోవాల్సిందే. లవ్లీ. రూపారాణి, నయన్మోని, పింకీ.. నలుగురూ దాదాపు 40కి అలూఇటూగా ఉన్నవారు. అప్పటికే వేరే క్రీడల్లో రాష్ట్రానికీ, దేశానికీ ప్రాతినిధ్యం వహించారు. అయినా ఆటమీద ప్రేమను చంపుకోలేక కొత్తగా లాన్‌బౌల్స్‌వైపు అడుగులు వేసి అందులో స్వర్ణం అందించారు. వీరే కాదు, మహిళల క్రికెట్ జట్టు మొదటి క్రీడల్లోనే రజతం అందుకుంది. 2006 తర్వాత హాకీలో పతకాన్ని తెచ్చారు మహిళలు, పతకాలు అందుకున్నవాళ్లలో దాదాపు సగం మంది మహిళలే. అంచనాలు పెట్టుకున్నవాళ్లు వాటిని అందుకుంటే.. ఎలాంటి అంచనాల్లేకుండా సంచలనం రేపిన వాళ్లెందరో. వీరికి వీరే సాటి!




## పరగడుపున నెయ్యి..

పరగడుపున నెయ్యి తీసుకోవడం వల్ల చిన్న పేగులకు సంగ్రహించే శక్తి పెరుగుతుంది. పేగుల్లోని పిహెచ్‌డి లెవెల్స్ తగ్గుముఖం పడతాయి. జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. నెయ్యి జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తుంది. చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. ముఖంపై ముడతలు దూరమవుతాయి. ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఔషధం. ఎముకలు, కండరాలు బలోపేతం అవుతాయి. శరీరానికి కావలసిన శక్తి లభిస్తుంది. నెయ్యిలో ఉండే బ్యుటిరిక్ యాసిడ్, విటమిన్ ఎ,డి,ఇ,కె.. రోగనిరోధకశక్తిని పెంచుతాయి. కీళ్లలో రాపిడి తగ్గుతుంది. శరీరకణాలలో ఫ్రీ రాడికల్స్ పేరుకు పోవడం తగ్గుతుంది. రక్తనాళాలు గట్టిపడటాన్ని నిరోధిస్తుంది. ❑



### చెలి చిట్కా

సెనగపిండిలో నిమ్మరసం కలిపి.. ఆ మిశ్రమంతో వెండి వస్తువులను రుద్దితే కొత్తవాటిలా మెరిసిపోతాయి. ❑



## తేమకు పదార్థాలు బూజు పట్టకుండా..

వర్షా కాలంలో తడిదనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వంటింట్లో ఉండే కొన్ని రకాల పదార్థాలు, స్నాక్స్, వంటివి బూజు పడుతుం టాయి. ఇలా జరగకూడ దంటే వాటిని నిల్వ చేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం .

◆ బయటి నుంచి కొని తెచ్చుకున్న స్నాక్స్ చాలా వరకు ప్యాకెట్లలో నిల్వ చేస్తారు. అయితే వీటిని ఒక్కసారి తెరిచాక. వాటిని అలాగే వదిలేస్తే.. అవి మెత్తగా అయిపోతాయి. కొన్ని కొన్ని స్నాక్ ఐటమ్స్ బూజు పడతాయి కూడా! కాబట్టి స్నాక్స్ ఇంట్లో చేసినా, బయటి నుంచి తెచ్చుకున్నా గాలి చొరబడని గాజు జార్లలో నిల్వ చేయడం మంచిది. ◆ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, తడిదనం వల్ల ఆ వాతావర ణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. తద్వారా క్రిములు, ఫంగస్.. వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిల్వ చేసే పదార్థాలు, నిత్యావసర సరుకుల్ని తేమ లేని చోట భద్రపరచాలి. అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.

◆ తేమకు ఉప్పు, చక్కెర.. వంటివి గడ్డ కడతాయి. కాబట్టి ఈ రెండూ కలగలిసిన స్నాక్స్‌ని ఒకే బార్‌లో నిల్వ చేయ కుండా విడి విడిగా భద్రపరచ డం వల్ల రుచి కోల్పో కుండా, మెత్తబడకుండా జాగ్రత్త పడచ్చు.

◆ పప్పులు, ధాన్యాలు, మసాలాలు, వంటి ఫుడ్ ఐటమ్స్‌ని ఇంటికి తెచ్చాక బాగా ఆరబెట్టి లేదంటే ఎండలో పెట్టి నిల్వ చేయడం కొంతమందికి అలవాటు ! అయితే ఈ సీజన్‌లో వాతావరణంలోని తమ ఆ పదార్థాలు పైకి చేరి అవి మరింత మెత్తబడే అవకాశం ఉం టుంది. ఫలితంగా అవి త్వరలో పాడవుతాయి. కాబట్టి దీనికి ప్రత్యామ్నాయంగా వాటిని బాగా వేయించడం, ఆవెన్‌లో వేడి చేసి చల్లారాక గాలి చొంబడని గాజు జార్లలో భద్రపరచడం మంచిది. ◆ తినగా మిగిలిన చపాతీలు, వేపుళ్లను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసి నిల్వ చేయడం వల్ల వాటి రుచి కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు. 6. గోధుమ పిండి, శెనగపిండి.. వంటివి తేమ తగిలితే పాడవుతాయి. కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచి.. అందులో కొన్ని బిరియానీ ఆకుల్ని వేయాలి. తద్వారా ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసుకుంటాయి. ◆ బియ్యం, గోధుమలు, ఇతర ధాన్యాల్ని కూడా గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేయాల్సి ఉంటుంది. అలాగే వాటిలో కొన్ని వేపాకులు వేయడం వల్ల తేమ చేరకుండా ఉండడంతో పాటు పురుగులు పట్టకుండా కాపాడుకోవచ్చు.◆ డ్రైఫ్రూట్స్, నట్స్‌ని గాలి చొరబడని, పొడిగా ఉండే గాజు జార్లలో నిల్వ చేయాలి. ❑



## గర్భవతులకు నోటి పరిశుభ్రత ముఖ్యం..

గర్భవతి తన నోటి ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవడం ఎంతో అవసరం. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గర్భవతుల్లో సాధారణంగా 'ప్రెగ్నెన్సీ జింజివైటిస్' అనే చిగుర్ల వ్యాధి వస్తుంటుంది. ఇది గర్భధారణ జరిగిన రెండో నెలలో కనిపిస్తుంటుంది. ఒకవేళ ఆ మహిళకు ముందే చిగుర్ల సమస్య ఉంటే అది గర్భధారణ తర్వాత మరింత తీవ్రమవు తుంది. ఇలాంటి సమయాల్లో నోటి శుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోతే చిగుర్లలో వాపురావడం లేదా నోటిలో కణుతులు, నాన్ ఇన్‌ఫ్లమేటరీ, నాన్ క్యాన్సరస్ వంటి గడ్డలు పెరగవచ్చు. అంతేకాదు.. గర్భధారణ సమయంలోనోటి ఆరోగ్యాన్ని చక్కగా కాపాడు కోకపోతే నిర్ణీత వ్యవధి కంటే చాలా ముందుగానే ప్రసవం కావడం (నెల తక్కువ బిడ్డలు పుట్టడం), చాలా తక్కువ బరువుతో బిడ్డ పుట్టడం వంటి సమస్యలు రావచ్చు. నోటి శుభ్రత పరంగా దీనికి కారణాలూ ఉన్నాయి. నోటిలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా రక్త ప్రవాహంతో పాటు కలిసిపోయి గర్భసంచికి చేరి, ప్రోస్టాగ్లాండిన్ వంటి రసాయనాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. అదే గర్భధారణ వ్యవధికి ముందే ప్రసవానికి (ప్రీ-మెచ్యూర్ లేబర్‌కు) దారితీసే అవకాశం ఉంది. అందుకే గర్భవతులు నోటి ఆరోగ్యాన్ని, పరిశుభ్రతను (ఓరల్ హైజీన్‌ను) ఎంత బాగా పాటిస్తే.. కాబోయే తల్లికే కాదు.. పుట్టబోయే బిడ్డకూ మేలు చేస్తుంది. ఇదే విషయాన్ని ఇటీవలి కొన్ని పరిశోధన ఫలితాలూ వెల్లడిస్తున్నాయి. ❑





## భగవంతుని కరుణ

శరణాగతి అంటే భగవంతుని శరణువేడటం అని. చాలా మంది మేము భగవంతుని పూర్తిగా నమ్మాం. అయినా దేవుడు మా మొర ఆలకించలేదు అంటూ ఉంటారు. అయితే భగవంతుని ఏదైనా కోరడానికి సర్వస్వ శరణాగతి ఎంత తేడా ఉందో తెలిపే ఉదాహరణ మనకు రామాయణంలో ఒకటి కనపడుతుంది. సీతమ్మ వారిని వెదుకుతూ వచ్చిన రామలక్ష్మణులకు హనుమ సుగ్రీవులు తారసపడటం వారి మైత్రి తర్వాత వాలి వధ గురించి చర్చకు వస్తుంది. ఈ సందర్భంలో సుగ్రీవుడికి రాముని శకిత మీద నమ్మకంలేక రెండు పరీక్షలు పెడతాడు. ఒకటి వాలి వధించిన దుందుభి కళేబరాన్ని కొంతదూరం అవతల పడేలా తన్నమడనం, రాముడు ఇది చేసినా పూర్తిగా మ్మని సుగ్రీవుడు వాలి రోజు కదిల్చే 7 సాల వృక్షాలలో కనీసం ఒకదానినైన కొట్ట మనం అంటాడు. ఆరముడు ఒకే బాణంతో ఏడు సాల వృక్షాలను కూల్చితే అపుడు సుగ్రీవుడు వెళ్లి వాలిని యుద్ధానికి పిలుస్తాడు. అయితే మొదటిసారి సుగ్రీవుడు యుద్ధంలో ఓడి వచ్చి తనను రక్షించలేదని రాముడిని అడిగితే ఇద్దరిలో తేడా గుర్తించలేకపోయినందువల్ల వాలిని సంహరించలేదని చెబుతాడు రాముడు.

రెండోసారి సుగ్రీవుడు మెళ్లో దండవేసి పంపిన తర్వాత ఊడా వాలి సుగ్రీవుల మధ్య భీకరమైన యుద్ధం జరుగుతుంది. చివరకు సుగ్రీవుడు తన శక్తి కోల్పోయి ప్రాణలు పోతున్నాయనే స్థితిలో రామునికోసం వెదికిన తర్వాతే రాముడు వాలిని సంహరిస్తాడు. ఎందుకిలా అని ఆలోచిస్తే ఇక్కడో మర్మం కనబడుతుంది. నిజానికి భగవానుడు సర్వాంతర్యామి. సకల చరా చర సృష్టికర్త అయిన భగవంతుడు. వాలిని గుర్తించ లేకపోవడం అన్నది నిజం కాదు. దీనికి మొదటి కారణం రాముడు రామావతారంలో మానవుడిగానే ప్రవర్తిస్తాడు. కనుక ఒక మానవుడిగానే ప్రవర్తిస్తాడు. కనుక ఒక మానవుడు ఒకే పోలికలతో ఉన్న ఇద్దరు కొత్త వ్యక్తులను ఎలా గుర్తించలేడో అదే అక్కడ జరిగినట్లు మనం అర్థం చేసుకోవాలి. ఇక అసలు కారణం. సుగ్రీవుడు భగవంతుడిని పూర్తిగా నమ్మలేదు. దానికి రుజువు సుగ్రీవుడు రాముడికి పెట్టిన పరీక్షలు. అలాగే మొదటిసారి వాలి చేతిలో దెబ్బలు తిన్న సుగ్రీవుడు ఆరముడు తనను రక్షిస్తాడని కూడా చూడకుండా దెబ్బలు తాళలేని స్థితికి చేరగానే యుద్ధభూమిని వదిలి వచ్చేశాడు. ఇది కూడా అతడు భగవంతుడిని పూర్తిగా నమ్మలేదనటానికి నిదర్శనం. ఇక రెండవ సారి సుగ్రీవుడి మెడలో దండ ఉంది. కనుక వాలిని తేలికగా వధించవచ్చు. అయితే సుగ్రీవుడు తన సహాయం అర్థించే వరకు రాముడు వేచి చూడటం వెనుక అర్థం. భక్తుడు భగవంతుని సర్వస్వ శరణాగతి చేయాలి అని. రెండవసారి తనకు దెబ్బలు తగులుతున్నా లెక్కచేయక భగవంతుడు (రాముడు ) వచ్చి తనని రక్షిస్తాడనే నమ్మకం సుగ్రీవునికి ఉండటం వలన అతను యుద్ధభూమిలోనే రాముని ప్రార్థిస్తూ ఉండిపోయాడు. ఎప్పుడయితే తన భక్తుడు తననే నమ్ముకుని ఉన్నాడని భగవంతునికి కుదురుతుందో అప్పుడే ఆయన తన భక్తులను కాపాడటానికి వస్తాడు. అదే ఇక్కడా జరిగి వాలి వధ జరిగింది. అనేక మంది భక్తుల చరిత్రలు పరిశీలించినపుడు కూడా వారు సర్వస్వ శరణాగతి చేసినపుడు భగవంతుడు వారిని కరుణించడం మనకు అర్థమవుతున్నది. గజేంద్రమోక్షంలో ఏనుగుని రక్షించినపుడు రామదాసుని తానీషా చెర నుండి విడిపించేటపుడు భగవంతుడు వారిని కరుణించడం అనే దాని కి కారణం ఈ సర్వస్వ శరణాగతే. ❑

ఆధ్యాత్మికం


## నైట్‌షిఫ్ట్‌ల్లో పని చేస్తున్నారా?

ఇష్టమున్నా లేకపోయినా ఉద్యోగ రీత్యా కొంతమంది నైట్‌షిఫ్టుల్లో పనిచేయక తప్పదు. నిజానికి వీళ్ల దినచర్య సాధారణ షిఫ్టులున్న వాళ్ల కంటే భిన్నంగా ఉంటుంది. అయితే రాత్రి షిఫ్టులతో కొన్ని రకాల అనారోగ్యాలు తప్పవంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటి? వాటి ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పులేంటో తెలుసుకుందాం..

**దీర్ఘకాలిక సమస్యలు..** నైట్‌షిఫ్ట్‌లలో పనిచేసేవారు వివిధ రకాల అనారోగ్యాల బారిన పడుతుంటారు. ఈ క్రమంలో జీవక్రియల పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీంతో శరీరంలో ఇన్సులిన్, రక్తంలో చక్కెర స్థాయుల్లో ఊహించని మార్పు లు చోటు చేసుకుంటాయి. ఈ క్రమంలో హార్మోన్ల అసమతుల్యత వల్ల మధుమేహం, ఊబకాయం.. లాంటి దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కో వాల్సి వస్తుంది. ఇలా రాత్రివేళల్లో పనిచేయడం వల్ల ఇంకెన్నో శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కోవాల్సొస్తుంది. ఈ క్రమంలో ఆరోగ్యపరంగా ఏ మాత్రం తేడా కనిపించినా అశ్రద్ధ చేయకుండా వెంటనే సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

**ఇవి పాటించండి...** వృత్తిరీత్యా నైట్‌షిఫ్ట్‌లలో పనిచేసేవాళ్లు తమ ఆరోగ్యం విషయంలో, జీవనశైలి పరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. • ఆఫీస్ ముగిసిన తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేసి హాయిగా విశ్రాంతి తీసుకోండి. • మీ ఆఫీస్ ముగిసిన

తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేసి హాయిగా విశ్రాంతి తీసుకోండి. • మీ ఆఫీస్ వేళల్ని బట్టి మీ భోజన సమయాలను సరైన విధంగా ప్రణాళిక చేసుకోండి. ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఆ వేళల్లోనే భోజనం చేయడం అలవాటు చేసుకోండి. దీంతో మీ శరీరం నెమ్మదిగా ఈ పద్ధతికి అలవాటు పడుతుంది.
• మీరు తీసుకునే ఆహారంలో ప్రొటీన్ల శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోండి. ఇందుకోసం కూరగాయలు, పండ్లు, గుడ్లు మొదలైనవి తీసుకుంటే మంచిది. 6. భోజనం చేయకుండా ఖాళీ కడుపుతో పడుకోవడం మంచిది కాదు. ఆకలిగా అనిపించకపోతే కనీసం ఒక గ్లాసు పాలు తాగి పడుకోవడం మేలు. దీనివల్ల మీకు సులభంగా నిద్ర పడుతుంది. • రాత్రిపూట పని చేసే వాళ్లలో కొంతమంది పగలు సరిగా నిద్రపట్టక ఇబ్బందులు పడుతుంటారు. దీంతో సులభంగా నిద్ర పట్టేందుకు నిద్ర మాత్రలు లాంటివి వాడుతుంటారు. వీటివల్ల భవిష్యత్తులో తీవ్ర అనారోగ్యాలు ఎదుర్కోవాల్సి రావచ్చు. కాబట్టి నిద్ర మాత్రలకు అలవాటు పడకుండా సహజంగానే నిద్రపోవడానికి ప్రయత్నించాలి. నిద్రను ప్రేరేపించేందుకు నట్స్, పండ్లు, పాలు. వంటి తీసుకోవాలి.• పనివేళ్లలో కాఫీ, టీ, కూల్‌డ్రింక్స్ లాంటివి తాగడం తగ్గించండి. వాటికి బదులు కాఫీ బ్రేక్స్‌లో తాజా పండ్ల రసాలు తాగడం అలవాటు చేసుకోండి. 9. క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం, ధ్యానం మొదలైనవి చేయడం ద్వారా అటు శారీరకంగా, ఇటు మానసికంగా శక్తిని పొందుతారు. ❑






# టాప్‌టెన్‌లో భారత్ మహిళా క్రికెటర్లు

## ఐసిసి ర్యాంకుల్లో టీమిండియా జోరు

**న్యూఢిల్లీ:** కామన్‌వెల్త్‌గేమ్స్‌లో అంచనాలకు మించి రాణించిన భారత మహిళల క్రికెట్‌జట్టు ఫైనల్‌లో బోల్తాకొట్టింది. అయినా కూడా ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు ముందంజలో ఉన్నారు. కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్ జట్టుకు సిల్వర్ మెడల్ లభించింది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలయింది. ప్లేయర్ల ఐసిసి ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లుముందంజలో ఉన్నారు. స్మృతి మంధాన, షెఫారీవర్మ మాత్రమే డ్రాప్ అయ్యారు. టాప్‌టెన్ ర్యాంకుల్లోకి భారత ప్లేయర్లు దూసుకుపోయారు. బార్బడోస్‌తో జరిగిన గ్రూప్‌దవ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన ఫాస్ట్‌బౌలర్ రేణుకసింగ్ కేవలం పది పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు తీసింది. ఓవరాల్‌గా కామన్వెల్త్‌గేమ్స్‌లో ఆమె 11 వికెట్లు తీసింది. దాంతో ర్యాంకింగ్స్‌లోనూ ఓ పది స్థానాలు ఎగబాకి టాప్20లో తొలిసారి ఛాన్స్ సాధించింది. ఇక జెమీమా రోడ్రిగ్స్ కామన్వెల్త్‌గేమ్స్‌లో మొత్తం 146 పరుగులుచేసి టాప్‌టెన్‌లోకి వచ్చింది. 2021 అక్టోబరు తర్వాత జెమీమా టాప్‌టెన్‌లో నిలవడం ఇదే తొలిసారి.

కామన్‌వెల్త్‌లో అంచనాలు అందుకోలేకపోయిన ఓపెనర్ స్మృతి మంధాన రెండుస్థానాలు దిగజారి నాలుగోర్యాంక్‌లోనిలిచింది. షెఫాలివర్మకూడా ఆరోస్థానానికి పడిపోగా దీప్తిశర్మ మాత్రం రెండు స్థానాలు పైకి ఎగబాకి 36వ ర్యాంక్‌ని సాధించింది ఎడమచేతివాటం స్పిన్నర్ రాధాయాదవ్ 14 వస్థానానికి చేరింది.

# అంపైరింగ్ దిగ్గజం రూడీ కోర్జెన్ కన్నుమూత



**జోహాన్స్‌బర్గ్:** క్రికెట్‌లో దిగ్గజ అంపైర్ అస్తమించాడు. దక్షిణాఫ్రికాకు చెందిన మాజీఅంపైర్, ఐసిసి ఎలైట్ ప్యానల్ మాజీ అంపైర్ రూడీ కోర్జెన్(73) రోడ్డుప్రమాదంలో మరణించాడు. రివర్‌డేల్‌లోని గోల్ఫ్‌కోర్స్‌నుంచి ఆతడు ఇంటికి బయలుదేరగా విధి వక్రీకరించింది. మార్గమధ్యంలోనే ఆయన కారు ఘోరప్రమాదానికి గురయి అక్కడికక్కడే రూడీ మరణించారు. ఆయన సన్నిహితులు మరో ఇద్దరు కూడా చనిపోయారు. 1981లో రూడీ కోర్జెన్ తన అంపైరింగ్ కెరీర్‌ను ప్రారంభించారు. ఐసిసి 1992 కోర్జెన్‌ను ఫుల్‌టైమ్ అంపైర్‌గా నియమించగా అప్పటినుంచి అంతర్జాతీయ క్రికెట్‌లో అంపైరింగ్‌లో రాణించాడు. 1992లో తొలిసారి దక్షిణాఫ్రియా భారత్‌లమధ్య జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌కు అంపైర్‌గా వ్యవహరించాడు. ఆమ్యాచ్‌లోనే రనౌట్ విషయంలో తొలిసారి రీప్లే ప్రవేశపెట్టారు. సుమారు 108 టెస్టులు, 2న09 వన్డేలు, 14 టి20లకు ఆతడు అంపైరింగ్ బాధ్యతలునిర్వహించాడు. 2003, 2007 ప్రపంచకప్ టోర్నీల్లో కోర్జెన్ థర్డ్ అంపైర్‌గా వ్యవహరించాడు. ఇక రూడీ కోర్జెన్‌మృతిపట్ల ఐసిసి అధికారులతోసహా క్రికెట్ దిగ్గజాలు నివాళులర్పించారు. దక్షిణాఫ్రికా బోర్డు అధికారులు క్రికెటర్లు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు.

## లార్డ్స్ స్టేడియంలో బిజినెస్

# దిగ్గజాలతో రవిశాస్త్రి




**ముంబై:** రిలయన్స్ ఛైర్మన్ ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీఓనర్ ముకేష్ అంబాని, గూగుల్‌సిఇఒ సుందర్‌పిచాయ్‌తోకలిసి టీమిండియా మాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి లార్డ్స్ క్రికెట్‌గ్రౌండ్‌లో మ్యాచ్‌చూస్తూ కనిపించారు. దిమెన్స్ హండ్రెడ్2022లోభాగంగా ఆతిథ్య లండన్‌స్పిరిట్, మాంచెస్టర్ ఒరిజినల్స్‌మధ్య జరిగినమ్యాచ్‌ని చూడటానికి అంబాని, పిచాయ్ లార్డ్స్ క్రికెట్ స్టేడియంకు వచ్చారు. ఇక వీరితోపాటు రవిశాస్త్రి కూడా కలిసి మ్యాచ్ ఆస్వాదించారు. ఈమేరకు ఒక ఫోటోను రవిశాస్త్రి తన ట్విట్టర్‌లోపోస్టుచేసారు. ఈఫోటోకు క్యాప్షన్‌గా హోంఆఫ్‌క్రికెట్‌గా పిలిచే లార్డ్స్ స్టేడియంలో ముఖేస్ అంబాని,సుందర్‌పిచాయ్‌తోకలిసి ది హండ్రెడ్ లీగ్‌మ్యాచ్‌ను స్కైక్రికెట్‌బ్రాడ్‌కస్టర్ తరపున ఆస్వాదిస్తున్నా అని ట్యాగ్‌చేసాడు. ప్రస్తుతం రవిశాస్త్రి కామెంట్రీకోసం యుకెలో ఉన్నారు. ఆతడు స్కైస్పోర్ట్స్ బ్రాడ్‌కాస్టర్‌గా పనిచేస్తున్నారు. ముకేష్ అంబాని సుందర్‌పిచాయ్‌లు వ్యక్తిగత కారణాలో, వ్యాపారం కోసమే యుకె వచ్చినట్టున్నారు. అంబాని పొలార్డ్ 600వ మ్యాచ్‌కోసం వచ్చినట్లు టాక్. ముంబయి ఇండియన్స్ తరపున కీలక ప్లేయర్‌గా పొలార్డ్ ఉన్నాడు. ఇక గూగుల్‌సిఇఒ సుందర్‌పిచాయ్ క్రికెట్‌కు వీరాభిమాని. 2019లో జూన్30న ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్ వర్సెస్‌భారత్ మధ్య జరిగినప్రపంచకప్ లీగ్‌మ్యాచ్‌కు స్టాండ్స్‌లో మాస్టర్‌బ్లాస్టర్ సచిన్‌టెండూల్కర్‌తోకలిసి హాజరయ్యాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే లండన్‌స్పిరిట్ దిహండ్రెడ్ 2022లో రెండో విజయం నమోదుచేసింది. లండన్ జట్టు నిర్ణీత 100 బంతుల్లో ఆరువికెట్లునష్టానికి 160 పరుగులు స్కోరుచేసింది. ఓపెనర్ జాక్‌క్రాలే 34 బంతుల్లో 41పరుగులు పవర్ హిట్టర్ కీరన్ పొలార్డ్ 11 బంతుల్లో అజేయంగా 34 పరుగులు కెప్టెన్ ఇయాన్‌మోర్గాన్ 26 బంతుల్లో 37 పరుగులుచేసారు. ఇక ఛేదనకు దిగిన మాంచెస్టర్ 108 పరుగులుమాత్రమేచేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ 34 బంతుల్లో 36 పరుగులుచేసాడు. స్కిప్పర్‌జోస్‌బట్లర్‌కేవలం ఆరుపరుగులేచేసాడు. త్వారా లండన్‌స్పిరిట్‌జట్టు 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం లండన్ నాలుగపాయింట్లతో పట్టికలో ఒకటోస్థానంలో నిలిచింది.

## టి20 ఎంపిక చేయకపోవడంపై

# గబ్బర్ అసహనం



**న్యూఢిల్లీ:** భారత సెలక్టర్ల తీరుపై శిఖర్‌ధావన్ పెదవి విరిచాడు. టి20 జట్టులో తనపై వేటు ఎందుకువేసారో తెలియదని చెప్పాడు. ఏడాద ఇకాలంగా టి20 స్క్వాడ్‌లో శిఖర్‌ధావన్ కనిపించడంలేదు. కానీ వన్డేల్లో మాత్రం ఆతనికి కెప్టెన్‌గా ఛాన్స్‌వస్తోంది. అలాగని టి20 జట్టులో స్థిరమైన ఓపెనర్లు ఉన్నారా అంటే లేనేలేరు. ఇటీవల వెస్టిండీస్‌తో ముగిసిన ఐదు టి20ల సిరీస్‌లోరోహిత్‌శర్మకి జోడీగా సూర్యకుమార్ యాదవ్ ఓపెనర్‌గా వచ్చాడు.

వాస్తవానికి సూర్యకుమార్‌ప్రొఫెషనల్ ఓపెనర్‌కాదు. మిడిలార్డర్ బ్యాటర్ కానీ వేరే ఛాన్స్‌లేకనే ఆతనితో ప్రయోగంచేసారు.

ఆసియాకప్‌కోసం ఈనెల 27నుంచి సెప్టెంబరు 11వరకూ జరిగే టోర్నీలో భారత జట్టుని ఎంపికచేసిన సెలక్టర్లు ఓపెనర్లుగా రోహిత్‌వర్మ, కెఎల్‌రాహుల్‌ని ఎంపికచేసారు. రాహుల్ ఐపిఎల్ 2022 తర్వాత మ్యాచ్‌లు ఆడిందిలేదు. శిఖర్‌ధావన్ మాత్రం టి20లకు దూరం అయినా వన్డేల్లో రెగ్యులర్గఆ ఉన్నాడు. విండీస్‌పై ఇటీవల కెప్టెన్‌గా గెలిపించేప్రదర్శన కూడా చూపించాడు. ఆసియాకప్‌టీమ్ ఎంపికసమయంలో ఆతనిపేరు పరిగణనలోనికి తీసుకోలేదు. ఎంపిక కాకపోవడానికి తనకు కారణం తెలియదని, భారత్ టి20 జట్టుకి ఆడి చాలారోజులౌఐంది. రీఎంట్రీకోసం ప్రతి ఛాన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పాడు. ఐపిఎల్, దేశవాళీ క్రికెట్‌తోపాటు వన్డేల్లోకూడా మంచి ప్రదర్శన ఇచ్చానని శిఖర్‌ధావన్ చెప్పాడు. గబ్బర్‌చివరిసారిగా 2021జులై 29న అంతర్జాతీయ టి20మ్యాచ్ ఆడాడు.

# హెడ్‌కోచ్‌పదవికి లీసా కీట్లీ గుడ్‌బై

**లండన్:** ఇంగ్లండ్‌మహిళల జట్టు ప్రధానకోచ్ లీసా కీట్లీ సంచలన నిర్ణయం ప్రకటించింది. కామన్వెల్త్‌క్రీడల్లో ఇంగ్లండ్ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ తన హెడ్‌కోచ్‌పదవికి కీట్లీ రాజీనామాచేయాలని నిర్ణయించుకుంది. లీగ్‌మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ అద్భుతంగా ఆడినా సెమిఫైనల్‌లో భారత్‌చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయింది.అలాగే న్యూజిలాండ్‌తోజరిగిన కాంస్యపతకపోరులోనూ ఇంగ్లండ్ ఓటమిమూటగట్టుకుంది. దీనితో స్వదేశంలో కామన్వెల్త్‌గేమ్స్ జరిగినప్పటికీ క్రికెట్ విభాగంలో పతకం సాధించకుండానే ఇంగ్లండ్ తమ ప్రయాణాన్ని ముగించింది. కాగా కీట్లీ రెండున్నరేళ్లపాటు ఇంగ్లండ్‌జట్టుకు కోచ్‌గా పనిచేసింది. ఆమెనేతృత్వంలో ఇంగ్లండ్‌జట్టు ఎన్నో అద్భుతమైన విజయాలుసాధించింది. ముఖ్యంగా మహిళల ప్రపంచకప్ 2022లో ఇంగ్లండ్‌ఫైనల్‌కు చేరడంలో ఆమె కీలకపాత్రపోషించింది. ఇక కీట్లీకు కోచ్‌గా సెప్టెంబరులో జరగనున్న ఇంగ్లండ్‌భారత్ సిరీస్ చివరిది కానున్నది. ఈ సిరీస్‌తర్వాత ఆమె తన బాద్యతలనుంచి తప్పుకోవాలనినిర్ణయించుకుంది.

# కామన్వెల్త్ విజేతలకు కోహ్లీ ప్రశంసలు



న్యూఢిల్లీ: కామన్వెల్త్‌క్రీడల్లో పతకాలు సాధించిన భారత అథ్లెట్లపై టీమిండియామాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ప్రశంసలు కురిపించాడు. మంచి ప్రదర్శనతో దేశానికి గొప్ప పురస్కారాలు అందించారని, యావత్‌దేశం గర్విస్తున్నదని ట్వీట్‌చేసాడు. జులై 29నుంచి ఆగస్టు 8వరకూ జరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు 22 స్వర్ణపతకాలు, 16 రజతపతకాలు, 23 కాంస్యపతకాలు లభించాయి. మొత్తం 61 పతకాలతో పట్టికలో నాలుగోస్థానంలోనిలిచింది. ఈనేపథ్యంలోనే భారత క్రీడా బృందానికి సోషల్‌మీడియాలో అభినందనలు వెల్లువెత్తాయి. విరాట్‌కోహ్లీ ట్విట్టర్‌వేదికగా తన అభినందనలు తెలిపాడు. కామన్వెల్త్‌క్రీడల్లో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు. మిమ్మల్నిచూసి మేం గర్విస్తున్నాం జైహింద్ అంటూ కోహ్లీ పతకధారుల ఫోటోను షేర్‌చేసాడు. ఇదిలా ఉంటేఆసియా కప్ 2022 టోర్నీకి కోహ్లీ తిరిగి భారత జట్టులో ఎంట్రీ ఇస్తున్నాడు. ఇన్నాళ్లు విశ్రాంతిపేరిట జట్టుకు దూరంగా ఉన్న ఈ స్టార్‌బ్యాటర్ ఈనెల 27నుంచి ప్రారంభం అవుతున్న మెగా ఈవెంట్‌కు ఎంపికైన జట్టులోసభ్యుడిగా ఉన్నాడు. చాలాకాలంగా సెంచరీచేయలేకపోయిన కోహ్లీ ఈటోర్నీలో విజృంభించాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ఖాళీ పాలప్యాకెట్ ఇస్తే, పెట్రోల్‌పై డిస్కౌంట్..

**జైపూర్, ఆగస్టు 9:** మీ ఇంట్లో ఖాళీ పాల ప్యాకెట్ కవర్ ఉందా? నిజం ఏమిటంటే ఇంత గొప్ప ప్రకటన ఒక్క రాష్ట్రంలోనే అందుబాటులో ఉంది. రాజస్థాన్‌లోని భిల్వారాలో అశోకుమార్ ముంద్రా అనే వ్యక్తి పెట్రోల్ బంకును నడుపుతున్నాడు. ప్లాస్టిక్ ఉత్పత్తులపై అవగాహనా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అందుకే ఇంత ఘాటైన ప్రకటన ఇచ్చినట్లు సమాచారం. దీని కోసం డెయిరీ కంపెనీ, భిల్వారా జిల్లా పరిపాలన, కాలుష్య నియంత్రణ మండలి సహాయంతో ఈ ఆఫర్‌ను ప్రకటించారు. దీని ప్రకారం ఖాళీ పాల ప్యాకెట్లు ఇస్తే పెట్రోల్, డీజిల్ ధరపై రాయితీ ఇస్తామని వాహనదారులకు అందిస్తున్నారు. ఖాళీ పాల ప్యాకెట్ అందిస్తే రూ.1, డీజిల్‌పై రూ.50 తగ్గింపు ప్రకటించారు. ఈ ప్రకటన జులై 15న విడుదలైంది. ముంద్రాకు ఇప్పటి వరకు 700 ఖాళీ ప్యాకెట్లు అందాయి. అందులో ఖాళీ వాటర్ బాటిళ్లు కూడా ఉన్నాయి. ఇలా లభించిన ఖాళీ సీసాలు, ఖాళీ పాల ప్యాకెట్లను సరస్ డెయిరీకి ఇస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగావన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ మనుషులకే కాదు జంతువులకు కూడా హానికరం. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ప్లెక్సిబిలిటీ లేని నగరాన్ని సృష్టించాలన్నది నా కల. ప్రస్తుతం తిరిగి వచ్చిన ప్యాకెట్ల సంఖ్య తక్కువగా ఉంది. కాబట్టి నోటిఫికేషన్‌ను 6 నెలల వరకు పొడిగించాలని ప్లాన్ చేస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.



నగరంలోని బూత్‌ల వద్ద ఖాళీ పాల ప్యాకెట్లను సేకరించడం ప్రారంభించాలని సరస్ డెయిరీని కోరతామని, దాని వల్ల ఈ ఆఫర్‌ను మరో ఆరు నెలలు పొడిగించనున్నారు. ఇంధన పంపుల వద్ద రిడీమ్ చేసుకోగల కూపన్‌లను ప్రజలకు అందచేస్తామని ముంద్రా చెప్పారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అశోకుమార్ తెలిపారు.

# సాఫ్ట్ బ్యాంకుకు అనుకోని షాక్




**టోక్యో, ఆగస్టు 9:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లపై ఆందోళనల కారణంగా పెట్టుబడుల విలువ కరిగి పోవడంతో జపాన్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంకు గ్రూప్ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 23.4 బిలియన్ డాలర్ల భారీ నష్టం నమోదు చేసింది. గతేడాది ఇదే వ్యవధిలో 5.6 బిలియన్ డాలర్ల లాభాన్ని సాధించింది. సమీక్షా కాలంలో అమ్మకాలు 6శాతం పెరిగి 11.6 బిలియన్ డాలర్లకు చేరాయి. కంపెనీ ఏర్పాటైన తర్వాత నుంచి ఒక త్రైమాసికంలో ఇంత భారీ నష్టాలు ఎన్నడూ చూడలేదని సంస్థ సిఇఒ మసయోషి సోన్ తెలిపారు. గత ఆరు నెలలుగా నమోదైన నష్టాలు 37 బిలియన్ డాలర్లకు పెరిగాయని వివరించారు. చైనా ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబాలో వాటాల విలువ భారీగా పడిపోవడం, ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నష్టాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా నిలిచింది. అలాగే యెన్ విలువ పడిపోవడం కూడా మరో కారణం. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొనడం, ద్రవ్యోల్బణం వంటి అంశాల కారణంగా ఈ సవాళ్లు నెలలు లేదా సంవత్సరాల తరబడి కూడా కొనసాగవచ్చని సోన్ పేర్కొన్నారు.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 103 |
| డ్రెస్సుడ్ | (Dressed) | 125 |
| విత్ స్కిన్ | (with skin) | 181 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 206 |

# వాణిజ్యం

# ప్రయాణ దూరానికే టోల్ చెల్లింపు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** టోల్ టిక్కెట్ కొనుక్కోవడం, ఫాస్టాగ్ వినియోగించి టోల్ చెల్లింపులకు కాలం చెల్లుతోంది. ఇకపై కేవలం ప్రయాణించిన దూరానికి మాత్రమే టోల్ చెల్లించాలి. జిపిఎస్ ఆధారిత టోల్ వసూలు త్వరలో దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తోంది. ఈ విధానం ప్రకారం మీ కారు హైవేపై ఎన్ని కిలోమీటర్లు ప్రయాణిస్తే అంతకు మాత్రమే టోల్ చెల్లించవలసి ఉంటుంది. దీని వల్ల అనవసర చెల్లింపుల నుంచి వామణదారులకు ఊరట లభించనుంది. ఫాస్ట్‌ట్యాగ్ త్వరలో గతానికి సంబంధించిన అంశంగా మారనుంది. ప్రభుత్వం టోల్ కలెక్షన్ కోసం దేశవ్యాప్తంగా కొత్త సాంకేతికతను పరిచ యం చేయడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ఏకంగా జిపిఎస్ శాటిలైట్ టెక్నాలజీని వినియోగించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన దీనిని దేశంలో అమలు చేస్తున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా 1.37 లక్షల ఆటోమొబైల్స్‌పై కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. రష్యా, దక్షిణ కొరియా నిపుణులు దీనిపై నివేదికను తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సాంకేతికతను కొన్ని అభివృద్ధి చెందిన యూరోపియన్ దేశాల్లో అమల్లో ఉంది. అక్కడ ఇది విజయవంతం కావడంతో భారత్‌లోనూ దీనిని అనుసరించేందుకు చర్యలు ప్రారంభించారు. ఇదే వ్యవస్థ జర్మనీలోని 99 శాతం కార్లలో ఇదే సాంకేతికత అమర్చినందున అక్కడ కూడా ఈ సాంకేతికత అమర్చినందున అక్కడ కూడా ఈ సాంకేతికత అందుబాటులో ఉంది. ఈ నూతన విధానం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరుగుతుందని తెలుస్తోంది. టోల్ చెల్లింపుల నుంచి తప్పించుకోకుండా ఇది నివారిస్తుందని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ఇకపై వారానికి నాలుగు రోజులే పని

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన 4 కార్మిక చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది, కానీ ఇంత వరకు అమలు జరగలేదు. ఒకవేళ అమలైతే ఉద్యోగుల వేతనం, పిఎఫ్ వాటా, పని సమయం, వీక్లీ ఆఫ్‌లు వంటి అంశాల్లో మార్పులు చోటు చేసుకోను న్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాలను పార్లమెంటు ద్వారా ఆమోదించినప్పటికీ, అనేక రాష్ట్రాలు ఇంకా కొత్త కోడ్‌లను ఆమోదించలేదు. రాజ్యాంగం పరిధిలో కార్మిక అంశం ఉన్నందున అమల్లో జాప్యం జరిగింది. రాష్ట్రాలు వాటిని ఆమోదించిన తర్వాతే ఈ కొత్త కార్మిక చట్టాలు అమల్లోకి రానున్నట్లు సమాచారం. కేంద్ర కార్మిక శాఖ సమాచారం ప్రకారం, ఇప్పటి వరకు 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వేతనాల కోడ్ 2019 కింద ముసాయిదా నిబంధనల్ని ప్రచురిం చాయి. త్వరలో అమల్లోకి రానున్న కొత్త లేబర్ కోడ్ ఉద్యోగుల పని గంటలు, టేక్ హోం శాలరీ, సెలవులపై ప్రభావం చూప నుంది. ఉద్యోగి చివరి వర్కింగ్ డేస్ వరకు చెల్లించాల్సిన వేతనాలు రెండు రోజుల లోపే పూర్తి చేయాలని వేతన కోడ్ నిర్దేశిస్తుంది. అదే విధంగా సంస్థలు ఉద్యోగుల పని గంటల్ని పెంచుకోవచ్చు. అలాంటి సందర్భాలలో ఉద్యోగులకు అదనపు సెలవులు ఇవ్వాల్సి ఉంటుంది. కొత్త కార్మిక చట్టంలో సంస్థలు ఉద్యోగుల పని గంటల్ని 9 గంటల నుంచి 12 గంటలకు పెంచేందుకు అనుమతిస్తుంది. పనిగంటలు పెరిగితే కొత్త లేబర్ చట్టాల ప్రకారం, ఉద్యోగులు ప్రస్తుతం వారానికి 5 రోజులు మాత్రమే పనిచేస్తుండగా, కొత్త పనివేళలతో వారంలో నాలుగు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఉద్యోగులకు వారానికి మూడు రోజులు హాలీడేస్ కావాలి అనుకుంటే ప్రతి వారం 48 గంటల పాటు పనిచేయాల్సి ఉంటుంది. వారంలో 48 పని గంటలు దాటితే సదరు ఉద్యోగికి సంస్థలు అదనంగా ఓవర్ టైం చెల్లించాల్సి ఉంటుంది.



# ఇన్వెస్టర్లకు రాడికో ఖైతాన్ భారీ రిటర్నులు

**ముంబై, ఆగస్టు 9:** రాడికో ఖైతాన్ లిమిటెడ్ దేశంలోనే అతిపెద్ద, పురాతన ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ తయారీదారు. కంపెనీ 1943లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. స్పిరిట్స్ తయారీలో కంపెనీకి 75 యేళ్ల అనుభవం ఉంది. 8పిఎం విస్కీ, మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కా, కాంటెస్సా ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ రమ్, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీతో సహా 15 బ్రాండ్లను కలిగి ఉంది. కంపెనీ 19 యేళ్ల క్రితం ఈ స్టాక్ ధర రూ.7.60 వద్ద ట్రేడవుతూ పెన్నీ స్టాక్‌గా ఉంది. కానీ ప్రస్తుతం ఈ స్టాక్ మార్కెట్లో రూ.916.30 వద్ద ట్రేడవుతోంది. ఈ కాలంలో ఇన్వెస్టర్ల డబ్బును 20 రెట్లు పెంచేసింది. గత యేడాదిలో ఈ స్టాక్ ధర రూ.855 నుంచి రూ.919కి పెరిగింది. ఈ కాలంలో దాదాపు 8శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ కాలంలో 560 శాతం పెరిగింది. అదేవిధంగా గత 19 యేళ్లలో స్టాక్ దాదాపు రూ.7.60 నుంచి రూ.919కిపెరిగింది. దీర్ఘకాలంలోపెట్టుబడిదారులకు దాదాపు 11,990 శాతం రాబడిని అందించి మల్టీబ్యాగర్ రిటర్న్ అందించింది. ఒక ఇన్వెస్టర్ ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో యేడాది క్రితం రూ.లక్ష పెట్టుబడిగా పెట్టి నట్లయితే దాని విలువ ప్రసుత్తం దాదాపు 1.08 లక్షలకు చేరుకునేది. అదే ఐదు సంవత్సరా క్రితం లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ప్రస్తుతం రూ.6.60 లక్షల రాబడి వచ్చేది. అదే స్టాక్ విలువ రూ.7.60 వద్ద పెట్టుబడి పెట్టి వేచి ఉన్న దీర్ఘకాల పెట్టుబడిదారులు నేడు రూ.1.20 లక్షల రిటర్న్ అందుకునేవారు. ఈ స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,294వద్ద ఉండగా, కనిష్ట ధర రూ.537.10 వద్ద ఉంది. రానున్నకాలంలో మరింతగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.